సంపుటి-12, సంచిక-1
15వ శాసనసభ
సమావేశము-X

వెల : రూ.17-00
మార్చి 16, 2023
గురువారం
(శక సంవత్సరము-1944
ఫాల్గుణ-24)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం	పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు)	1
2.	వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు	1 - 20
3.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	21 - 23
4.	గౌరవ సభాపతిచే ప్రకటన (సభ్యుల సర్వీసు విభాగం నుంచి బడ్జెట్ ప్రతులు కలెక్ట్ చేసుకోవడం గురించి)	23
5.	ఆర్థిక అంశాలకు సంబంధించిన ప్రొసీజర్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేయడం గురించి	24
6.	వాయిదా తీర్మానం తిరస్కరణ (రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు మరియు రిటైర్డ్ ఉద్యోగుల పించన్ల గురించి)	24
7.	సభా కార్యక్రమం	24 - 27
8.	ప్రతిపక్షసభ్యుల సస్పెన్షన్	27 - 28
9.	సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టుట	29 - 82
10.	వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టుట	82 - 117
11.	సభ వాయిదా (మ.గం.1.13ని.లకు)	117

J.NO. 43/37

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ ఆఫీసర్స్ :

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి

అధికారులు :

కార్యదర్శి	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎం.విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె.రాజ కుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి కె.భారతి
		శ్రీమతి డి.విజయ కుమారి
		శ్రీమతి జి.భారతలక్ష్మి
		శ్రీ ఆర్.శ్రీనివాసరావు
		శ్రీమతి వై.వి.రజని
		శ్రీ వి.విశ్వనాథం
		శ్రీ ఎం.ఈశ్వరరావు
		శ్రీమతి ఎన్.ఇందిరా కుమారి
		శ్రీ డి.వి.రమణయ్య
		శ్రీ వి.బిక్షం
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్.ఎస్.శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

గురువారం, మార్చి 16, 2023

(సభ ఉ.9.00 గం.లకు ప్రారంభమైనది – గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

****

MR.SPEAKER: Now, Question Hour.

ప్రశ్న నెం.1850(11) రాష్ట్రంలో ప్రాథమిక వైద్యశాలలు

సర్వశ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, అనగాని సత్యప్రసాద్, అశోక్ బెందాళం – ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

అ) రాష్ట్రంలోని ఉన్నత శ్రేణి ఆసుపత్రుల స్థాయిని సాధారణ ప్రాథమిక ఆసుపత్రుల స్థాయికి తగ్గించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, జిల్లాల వారీగా స్థాయిని తగ్గించిన ఆసుపత్రుల సంఖ్య మరియు

ఇ) సింగరాయకొండ ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిని తగ్గించడానికి గల కారణాలేమిటి?

గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి విడదల రజిని) :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)(కొండేపి): ధన్యవాదాలు అధ్యక్షా. రాష్ట్రంలో ఉన్నత శ్రేణి ఆసుపత్రులను జీ.ఓ.నం.143 ద్వారా సాధారణ స్థాయి ఆసుపత్రులుగా మార్చిన మాట వాస్తవం. గౌరవ మంత్రిగారు "లేదండీ" అని సమాధానం చెప్పారు. వాళ్ల మహా నాయకుడు రాజశేఖరరెడ్డి గారు అని చెబుతుంటారు. 2007లో మా ప్రకాశం జిల్లాలో సంతనూతలపాడు, సింగరాయకొండ పిహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేసి ఒక డెప్యూటీ సివిల్ సర్జన్, ఐదుగురు సివిల్ అసిస్టెంట్ సర్జన్స్, ఒక డెంటల్ అసిస్టెంట్ సర్జన్, ఏడుగురు స్టాఫ్ నర్సులు, ఒక హెడ్ నర్సు ఈ విధంగా స్టాఫ్ ప్యాట్రన్ వారి తండ్రి గారి హయాంలో ఇస్తే దానిని గౌరవ ముఖ్యమంత్రి గారు జీ.ఓ.నం.143 ద్వారా 14 మంది సిబ్బందికి కుదించిన మాట వాస్తవమని తెలియచేస్తున్నాను. ఇందులో డాక్టర్లు, స్టాఫ్ నర్సులను రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా వేరే చోటుకు బదిలీ చేశారు.

సింగరాయకొండ, సంతనూతలపాడు రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు. ప్రకాశం జిల్లాలో రెండు రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లోని అప్‌గ్రేడెడ్ పిహెచ్‌సీల్లో సిబ్బందిని రేషనలైజ్ చేసి స్థాయి కుదించడం ఎంత వరకు సబబు అని అడుగుతున్నాను? సింగరాయకొండలోని పిహెచ్‌సీని ట్రామాకేర్ సెంటర్‌గా ప్రతిపాదనలు మేము గతంలో పంపించాము. అది కావలి, ఒంగోలు మధ్యలో నేషనల్ హైవే మీద ఉన్న సెంటర్. అక్కడకి నెల్లూరు జిల్లాలోని కందుకూరు నుంచి ప్రమాదాలు సంభవించినప్పుడు కూడా రోగులు వచ్చే పరిస్థితి ఉంది. అక్కడ ఇంతకు ముందు 8 మంది స్టాఫ్ నర్సులు సేవలందిస్తే ఈ రోజు ముగ్గురే ఉన్నారు. అక్కడ డెలివరీలు తగ్గిపోయాయి. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ చేయడం లేదు. ఓ.పి.తగ్గిపోయింది. మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో "ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు" అని చెప్పడం కరెక్టు కాదు. పిహెచ్‌సీల స్థాయిని తగ్గించారు. సాధారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మనం నివారణా చర్యలు తీసుకుంటాము. అందులో ఉన్న సిబ్బందిని కూడా గణనీయంగా తగ్గించారు. ఫీల్డ్ స్టాఫ్‌ని, సబ్ సెంటర్‌లో ఉన్న మేల్ హెల్త్ అసిస్టెంట్‌ని, మేల్ అండ్ ఫిమేల్ సూపర్‌వైజర్లను రేషనలైజేషన్ పేరిట తగ్గించారు. విలేజి హెల్తు క్లినిక్‌లలో మందుల సరఫరా చాలా దారుణంగా ఉంది. పేరుకి అన్ని రకాల మందులూ ఇస్తున్నామని చెబుతున్నారు గానీ ఒకటి, రెండు స్ట్రిప్స్ ఇస్తున్నారు. ఆ మందులు అయిపోయిన తరవాత రోగులకు తిరిగి మందులు పంపించే పరిస్థితులు లేవు. ఇవన్నీ వాస్తవాలేనన్న విషయాన్ని గౌరవ మంత్రి గారు గమనించాలి. నేను స్పెసిఫిక్‌గా సింగరాయకొండ గురించి అడిగినప్పటికీ "ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు" అని చెప్పడం సభను తప్పుదోవ పట్టించడమేనని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, జీ.ఓ.నం.143 పేరుతో ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సీలు ఇస్తామని గొప్పగా ఆర్భాటంగా చెప్పారు. కానీ తరవాత దానిలో సవరణలు చేసుకున్నారు. సెక్రటేరియట్ల సంఖ్యను బట్టి మండలానికి ఒకటే ఇస్తున్నారు. ప్రజలకు మండలానికి రెండు ఇస్తున్నామని చెప్పి మభ్యపెడుతూ వస్తున్నారు. ఫ్యామిలీ హెల్త్ ఫిజీషియన్ కాన్సెప్ట్ చెబుతూ దానిని ఆగస్టు నెల నుంచి వాయిదా వేసుకుంటూ వస్తున్నారు. వాస్తవంగా ఫ్యామిలీ ఫిజీషియన్ కోర్సు ఉంది. ఎం.డి. ఫ్యామిలీ ఫిజీషియన్ గానీ, డిప్లమా ఫ్యామిలీ ఫిజీషియన్ గానీ చేయకుండా, ఆ అర్హత లేని వాళ్లనే ఫ్యామిలీ ఫిజీషియన్స్‌గా పెడుతూ, ఆర్భాటంగా ప్రభుత్వం చేస్తున్నది. అంతేకాకుండా వైద్య, ఆరోగ్య శాఖ విభాగంలో చాలా కాలం నుంచి కాంట్రాక్టు విభాగంలో పనిచేస్తున్న మేల్ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎమ్‌లను రెగ్యులరైజ్ చేస్తామని పాదయాత్రలో చెప్పిన జగన్మోహన్ రెడ్డి గారు, ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలైనా వారిని పట్టించుకున్న దాఖలాలు లేవని మీద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. సింగరాయకొండ, సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఉన్నతశ్రేణి ఆసుపత్రులుగా, సింగరాయకొండను ట్రామాకేర్ సెంటర్‌గా అభివృద్ధి పరచాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (HON'BLE MINISTER HEALTH, FAMILY WELFARE & MEDICAL EDUCATION) : ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవసభ్యులు సింగరాయకొండ, సంతనూతలపాడు అప్పర్ గ్రేడ్ పిహెచ్‌సిలో స్టాఫ్‌ను తగ్గించామని మాట్లాడుతున్నారు. ప్రతి ఒక్కరికి మెరుగైన, నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో మన జగనన్న ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 1142 పిహెచ్‌సిలు ఉన్నాయి. దీంట్లో 1125 పిహెచ్‌సిలను మనం ఆధునీకరించాం. వాటి ఆధునీకరణకు మొత్తం రూ.600కోట్లు ఖర్చు చేస్తున్నాం. మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చాక ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సిలు ఉండాలనే ఒక గొప్ప లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పిహెచ్‌సిలకు అదనంగా 88 పిహెచ్‌సిలకు శాంక్షన్స్ ఇచ్చాము. అడిషనల్ శాంక్షన్ పిహెచ్‌సిల జీవో నం.297. సభ్యులు కూడా జీవోను రెఫర్ చేసుకోవచ్చు. సింగరాయకొండ అప్పర్ గ్రేడ్ పిహెచ్‌సి గురించి గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారో, రాష్ట్ర వ్యాప్తంగా అప్పర్ గ్రేడ్ పిహెచ్‌సిలు 22 ఉన్నాయి. వీటి పరిస్థితి 1960 నుంచి చూసుకుంటే ఇవన్నీ చాలా పురాతన పిహెచ్‌సిలు. ఇవన్నీ చాలా ఎక్కువ జనాభాను cater చేసేవి. అయితే ఇప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రతి పిహెచ్‌సి పరిధి 30,000 జనాభాను cater చేస్తూ దానికి 14 మంది మెడికల్ స్టాఫ్‌ను కేటాయిస్తూ, రేషనలైజేషన్ చేసి, రీస్ట్రక్చరింగ్‌లో ఒక యూనిఫార్మ్ ప్యాటర్న్‌ను తీసుకొచ్చారు. దానికి సంబంధించిన జీవో నం.32. ఆ జీవోను సభ్యులు రెఫర్ చేసుకోవచ్చు. జీవో నం.32 ద్వారా 14మంది మెడికల్ స్టాఫ్‌ని రాష్ట్ర వ్యాప్తంగా ఒక యునిక్‌గా అన్ని పిహెచ్‌సిలకు ఒక ప్యాటర్న్ అనేది మనం తీసుకొచ్చాం. ఏదైతే ఈ అప్పర్ గ్రేడ్ 22 పిహెచ్‌సిల గురించి మాట్లాడుతున్నామో వీటికి గతంలో 26 మంది ఉండేవారు. గతంలో వీళ్ల పరిధి ఎంత ఉండేదంటే మనం ఈ సింగరాయకొండ పిహెచ్‌సి గురించే మాట్లాడదాం. వీళ్లు 69,000మందికి మెడికల్ సర్వీసెస్ cater చేసేవారు. అక్కడ దగ్గరలో ఉన్న సింగరాయకొండ మండలంలో, పాకాల అనే గ్రామానికి ఇప్పుడు మనం 88లో ఒక అడిషనల్ పిహెచ్‌సిని శాంక్షన్ ఇచ్చాం. సభ్యులను జీవోను రెఫర్ చేసుకోమని తెలియజేస్తున్నాను. ఈ సింగరాయకొండ పరిధి 30,000 జనాభాకు confine అయి ఉంది. అయినప్పటికీ ఈ అప్పర్ గ్రేడ్ హెల్త్ సెంటర్స్ ఏవైతే మనం చెబుతున్నామో ఇవన్నీ 26 స్టాఫింగ్ ప్యాటర్న్ ఉంటే మనం ఇందులో ఉన్న కొంతమందిని మళ్లీ ఇంకొక పిహెచ్‌సి ఇచ్చి అక్కడ వాళ్లను రీడిప్లాయ్ చేసుకుని అందరికీ యాక్సెస్‌బుల్‌గా చాలా పెద్దయెత్తున ముఖ్యమంత్రి గారు డీసెంట్రలైజ్డ్ పద్ధతిలో పరిపాలన, వైద్య సేవలు ఎలా అందిస్తున్నారో, దాంట్లో భాగంగానే ఇవన్నీ రీడిప్లాయ్ చేసి ఇంకా మెరుగైన వైద్య సేవలు మనం అందిస్తున్నాం.

అధ్యక్షా, ఒకటే చెప్పదలుచుకున్నాను. ఒక్క సింగరాయకొండే కాదు, ప్రకాశం జిల్లాలో మారుమూల ఉన్న దోర్నాలలో కూడా 14 మందే మెడికల్ స్టాఫ్ ఉన్నారు. అలాగే మా నియోజకవర్గం చిలకలూరిపేటలో పిహెచ్‌సిలో కూడా 14 మందే మెడికల్ స్టాఫ్ ఉన్నారు. అలాగే మీ నియోజకవర్గంలో కూడా 14మందే మెడికల్ స్టాఫ్ ఉన్నారు. అలాగే ముఖ్యమంత్రి గారి పులివెందుల నియోజకవర్గంలోని

పిహెచ్‌సిలో కూడా 14మందే స్టాఫ్. ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో యూనిక్ స్టాఫ్ ప్యాటర్న్ అనేది ఒక ఇనీషియేటివ్‌గా తీసుకునివచ్చాం. ఏవైతే అప్పర్ గ్రేడ్ ప్రైమరీ హాస్పిటల్స్ ఉన్నాయో వాటిలో మాత్రం ఈ విధమైన స్ట్రక్చర్‌ను ఫాలో అవుతున్నామని సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ గురించి మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఒక చరిత్రను సృష్టిస్తూ వారి నోబుల్ థాట్ నుంచి ఈ కాన్సెప్ట్‌ను తీసుకొచ్చారు. ప్రతీ గ్రామంలో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్స్ అంటే ఆ గ్రామంలో ఉన్న దాదాపు 2000 జనాభాకు సంబంధించి అక్కడ పిహెచ్‌సిలో ఉండే ఇద్దరు డాక్టర్లలో ఒక డాక్టర్ ఈ గ్రామానికి వచ్చి ఆ విలేజ్ డోర్ స్టెప్స్‌లో అక్కడ ఉన్న జనాభాకు అందరికీ స్క్రీనింగ్స్, ఓపి కండక్ట్ చెయ్యడం, ల్యాబ్స్ కండక్ట్ చెయ్యడం, కావల్సిన మందులు ఉచితంగా ఇవ్వడం, అలాగే అక్కడ ఏదైతే ట్రీట్‌మెంట్ ఆఫర్ చేస్తున్నారో వాటిని హెల్త్ రికార్డ్స్‌లో స్టోర్ చెయ్యడం తిరిగి పేషెంట్ మళ్లీ ట్రీట్‌మెంట్‌కు వచ్చినప్పుడు ఆ పేషెంట్ హిస్టరీ ఆ డాక్టర్‌కు అర్థమయ్యే విధంగా ఇవన్నీ ఎలక్ట్రానిక్‌గా రికార్డ్ చేసుకుంటూ ఈ విధమైన సేవలను డోర్‌స్టెప్స్‌లో ఇవ్వడమే కాకుండా, ఆ గ్రామంలో ఉన్న స్కూల్ పిల్లలను, అంగన్‌వాడీ సెంటర్స్‌లోని పిల్లలను కూడా ఈ గవర్నమెంట్ డాక్టరే చూసుకుంటారు.

ఉ. 9.10

ఈ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో ఉన్న additional feature ఏమిటంటే, bedridden patients ఇంటికి గవర్నమెంట్ డాక్టర్ వెళ్లి పేషెంట్ పరిస్థితిని చూసి అవసరం మేరకు ఇన్వెస్టిగేషన్స్ చేసి, కావల్సిన ఉచిత మందులు పేషెంట్‌కు అందించడం జరుగుతుంది. పేషెంట్‌కు అవసరమైన చికిత్సను ఇంటి దగ్గరే అందిస్తున్న పరిస్థితి ఈ రోజు జగనన్న ప్రభుత్వంలో నెలకొని ఉంది. ఎంతో పారదర్శకతతో ఈ రోజున జగనన్న ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందనే విషయాన్ని మీద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పీహెచ్‌సీల్లో ఎక్కడా మందుల కొరత లేదు. పీహెచ్‌సీల్లో మొత్తం 172 రకాల ఉచిత మందులను అనారోగ్యం బారిన పడిన రోగులకు ప్రభుత్వం అందిస్తుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా మనం 63 రకాల టెస్ట్‌లను పీహెచ్‌సీల్లో నిర్వహిస్తున్నాం.

అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇన్నిన్ని మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా సభ దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలిచాను. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో వారి ఐదేళ్ల పాలనలో కేవలం ఐదు పీహెచ్‌సీలను మాత్రమే రాష్ట్రంలో ఏర్పాటుచేశారని వారు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పేద ప్రజల సంక్షేమం విషయంలో వారికి ఎంత చిత్తశుద్ధి ఉందనే విషయం అర్థమవుతుంది. కానీ జగనన్న ప్రభుత్వంలో గత మూడేళ్ల కాలంలో రాష్ట్రంలో కొత్తగా 89 పీహెచ్‌సీలను తీసుకొచ్చింది. పీహెచ్‌సీలను renovate చేసే విషయంలో జగనన్న

ప్రభుత్వం సుమారు రూ.670కోట్లు ఖర్చుచేసిన విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి లక్ష్యమైన ఆరోగ్యాంధ్రప్రదేశ్ ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తున్నాం. అందులో భాగంగా ప్రతి ఒక్క initiate కూడా రాష్ట్ర ప్రజలకు speedy accessible, adorable and free of cost out of further expenditure లేకుండా పీహెచ్‌సీలకు వచ్చే రోగులకు ఉచిత వైద్యం అందించాలనే ఏకైక లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ప్రభుత్వాసుపత్రుల్లో ఎక్కడా మందుల కొరత లేకుండా ఈ రోజున రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ పనిచేస్తుందని తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని ప్రభుత్వాసుపత్రిని ట్రామా కేర్ సెంటర్‌గా మార్చమని సంబంధిత గౌరవ సభ్యులు రెక్వెస్ట్ చేశారు. దాని మీద వివరంగా చెప్పండి.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER HEALTH, FAMILY WELFARE & MEDICAL EDUCATION): అధ్యక్షా, సింగరాయకొండలో ఉన్న పీహెచ్‌సీని ఇప్పటికే నాడు-నేడు కార్యక్రమం క్రింద రూ.50లక్షలతో renovate చేయడం జరిగింది. గతంతో పోల్చి చూస్తే వ్యత్యాసం తెలుస్తుంది. పీహెచ్‌సీ రూపురేఖలే మారిపోయాయి. గౌరవ సభ్యులు స్థానికంగా అక్కడే ఉంటారు కాబట్టి కచ్చితంగా పీహెచ్‌సీకి వెళ్లి మారిన పరిస్థితిని బేరీజు వేసుకోవచ్చు. నాడు-నేడు కార్యక్రమం క్రింద సింగరాయకొండలోని పీహెచ్‌సీని రూ.50లక్షల రూపాయలతో అభివృద్ధి చేశాం. అదే విధంగా కొత్తగా ఏర్పాటుచేసే పీహెచ్‌సీల విషయంలో రూ.2.53కోట్లతో పనులు మొదలు పెట్టబోతున్నాం. ఇప్పటికే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ వచ్చిందనే విషయాన్ని కూడా మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి) : అధ్యక్షా, మంత్రి గారు సబ్జెక్ట్ కంటే పదం ముందు జగనన్న, పదం తరవాత జగనన్న అని చెప్పారు. రెండు అంశాలను సూటిగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గౌరవ మంత్రి గారు, అధికారులు చెప్పింది చదువుతున్నారో లేక ఫీల్డ్‌లో జరుగుతుంది తెలుసుకుంటున్నారో నాకైతే అర్థం కావడం లేదు. ఏదేమైనప్పటికీ, ఏ ప్రభుత్వ శాఖలో ఉద్యోగ నియామకాలు జరగకపోయినా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో మాత్రం వైద్య సిబ్బంది నియామకాలు జరగాలి. కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తరవాత అది జరగకపోవడమే కాకుండా "రేషనలైజేషన్" అనే కొత్త పదాన్ని పెట్టింది.

అధ్యక్షా, రాష్ట్రంలోని అన్ని పీహెచ్‌సీలకు ఈక్వల్‌గా రోగులు ఎప్పుడూ రారు. ఒక పిహెచ్‌సికి బాగా ఎక్కువగా రోగులు వస్తుంటారు, మరో పీహెచ్‌సీకి చాలా తక్కువ సంఖ్యలో రోగులు వస్తుంటారు. కానీ ప్రభుత్వం చేసినదేమిటంటే, పేషెంట్లు ఎక్కువగా వచ్చే పీహెచ్‌సీల్లో పనిచేసే డాక్టర్లను రేషనలైజేషన్ చేస్తూ వేరే పీహెచ్‌సీలకు బదిలీ చేయడం వల్ల, ఆ యా పీహెచ్‌సీల్లో వైద్య సిబ్బంది కొరత వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో చాలా పీహెచ్‌సీల్లో ఈక్వల్ విధానం తీసుకురావడం వల్ల చాలా ఇబ్బందులున్నాయి. మంత్రి గారు సదరు అంశంలో మరొకసారి రెవ్యూ చేసి వాస్తవ పరిస్థితిని గమనించమని చెప్పే అంశం మొదటిది.

రెండవ అంశం. ఇందాక మంత్రి గారు నాడు- నేడు కార్యక్రమం క్రింద పీహెచ్‌సీల్లో వసతి సౌకర్యాల కల్పనకు రూ.670కోట్లు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నట్టుగా చెప్పారు. కానీ నాడు- నేడు కార్యక్రమానికి ఒక నమస్కారం. మరమ్మతుల పేరిట బాగున్న గోడలను కూడా ధ్వంసం చేస్తున్నారు. చేసిన పనుల నిమిత్తం సకాలంలో నిధులు మంజూరు కావడం లేదు. ఏదో సామెత చెప్పినట్టుగా "కొండ నాలుకకు మందేస్తే, ఉన్న నాలుక ఊడిపోయినట్టు"గా నిర్మాణంలో ఉన్న పీహెచ్‌సీ భవనాలన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయిన కారణంగా ఆసుపత్రులకు వచ్చే రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీ నియోజకవర్గ పరిధిలో కూడా పరిస్థితి అలాగే ఉంది. నా నియోజకవర్గంలో కూడా అదే పరిస్థితి ఉంది.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI) (MINISTER HEALTH, FAMILY WELFARE & MEDICAL EDUCATION): అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎలాగూ జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని గుర్తించరు. పదే పదే జగనన్న చేస్తున్న మంచి పనులపై బురదజల్లడమే పనిగా పెట్టుకుని రాష్ట్రంలో వాళ్లు ఏ విధంగా ముందుకు వెళ్తున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారు. కనీసం సభ ద్వారానైనా తెలుసుకుంటారనే ఉద్దేశంతో నేను జీ.ఓ.నంబర్‌తో సహా తెలియజేస్తున్నాను. కావాలంటే జీ.ఓ.ఎం.ఎస్.నంబర్.32 వాళ్లకు అందజేస్తాను. జీ.వో.నంబర్.32లోని సారాంశాన్ని ఇందాక చాలా క్లియర్‌గా సభకు తెలియజేశాను. ఉదాహరణకు మా చిలకలూరిపేట నియోజకవర్గమైనా, వాళ్ల సింగరాయకొండ అయినా లేకుంటే ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు నియోజకవర్గమైనా చివరకు మీ నియోజకవర్గమైనా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రాతినిధ్యం వహిస్తోన్న పులివెందుల నియోజకవర్గమైనా ఎక్కడైనా పీహెచ్‌సీలో 14మందితో Fixed Restructuring Uniform pattern ఉండే విధంగా ఒక విధానాన్ని అమలు చేస్తున్నామనే విషయాన్ని చాలా స్పష్టంగా సభకు తెలియజేశాను. కానీ వాస్తవం వాళ్లకు అర్థంకావడం లేదు.

రెండవ అంశం క్రింద సింగరాయకొండ పీహెచ్‌సీకి సంబంధించి సర్వీసెస్ తక్కువ అని గౌరవ సభ్యులు చెబుతున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 2018-19 మధ్య కాలంలో పీహెచ్‌సీల్లో నిత్యం 70-80 మంది రోగులతో ఓ.పి. ఉండేది. కానీ ఈ రోజున పీహెచ్‌సీల్లో రోజుకు 90 వరకు ఓ.పి.లు నమోదు అవుతున్నాయి. అక్కడే అదనంగా మరో పీహెచ్‌సీని ప్రభుత్వం మంజూరు

చేస్తోంది. అదే విషయాన్ని నేను చాలా స్పష్టంగా చెప్పినా కూడా వాళ్లు అంశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తారు.

ఇంకో విషయం ఏమిటంటే, for the first time in the history of Andhra Pradesh, జగనన్న అధికారంలోకి వచ్చిన తరవాత 48,693మంది మెడికల్ స్టాఫ్‌ను రిక్రూట్‌మెంట్ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి, జగనన్నకు దక్కుతుంది. ఇవేమి వాళ్లకు కనబడవు. వారి హయాంలో పీహెచ్‌సీల ఏర్పాటు, వైద్య సిబ్బంది నియామకం వంటివి జరగలేదు. జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని కనీసం తెలుసుకోమని మీద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులను రెక్వెస్ట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): క్వశ్చన్ నం.1830

ప్రశ్న నం.1830 (12) **<u>ఆపరేషన్ పరివర్తన్</u>**

సర్వశ్రీ/ శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి, కైలే అనిల్ కుమార్, కొఠారి అబ్బయ్య చౌదరి-ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఆపరేషన్ పరివర్తన్ కార్యక్రమం క్రింద రాష్ట్రంలో గంజాయి సాగును నియంత్రించేందుకు పోలీసు శాఖ ప్రయత్నిస్తున్నదా;

ఆ) అయితే, సదరు ఆపరేషన్ ఫలితాలేమిటి?

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి (శ్రీమతి తానేటి వనిత):

అ) అవునండి. ఒడిశా-ఆంధ్ర బార్డర్ ఏదైతే ఉందో అక్కడ ఆపరేషన్ పరివర్తన్ ప్రోగ్రామ్ క్రింద రాష్ట్రంలో గంజాయి సాగును నియంత్రిస్తున్నాం. ముఖ్యంగా వైజాగ్ ఆపరేషన్ పరివర్తన కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి సాగును నియంత్రించడానికి ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ తీవ్రంగా కృషి చేస్తున్నది.

ఆ) అల్లూరి సీతారామరాజు (ఎఎస్ఆర్) జిల్లాలోని ఆంధ్రా, ఒడిశా సరిహద్దు (ఏఓబి)లో గల ఏజెన్సీ ప్రాంతంలోని గంజాయి సాగును ధ్వంసం చేయాలనే లక్ష్యంతో 30.10.2021 తేదీన ఆపరేషన్ పరివర్తన్‌ను ప్రారంభించడమయింది. ఫలితంగా 2021-22, 2022-23 సంవత్సరాలలో 8,554 ఎకరాల విస్తీర్ణంలో గల గంజాయి పంటను ధ్వంసం చేయడమయింది. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా (ఏఓబి)లోని ఏజెన్సీ ప్రాంతం గంజాయి సాగు రహితంగా ఉంది.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER):ఎగ్జాక్ట్‌గా ఉదయం 10.00 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టబడుతుంది. కాబట్టి సభ్యులు కూడా క్వశ్చన్ అవర్‌లో కోఆపరేట్ చేసి సింగిల్ సప్లిమెంటరీతో పూర్తి చేయాలని, on time Budget ప్రవేశపెడతామని తెలియజేస్తున్నాను.

ఉ.9.20

శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి (SMT. JONNALAGADDA PADMAVATHY) (శింగనమల): అధ్యక్షా, ఆపరేషన్ పరివర్తన్‌లో భాగంగా ఏజెన్సీలోని గిరిజనులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు కల్పించారా? గిరిజన ప్రాంత విద్యార్థులు గంజాయి వైపు కాకుండా చదువుపై దృష్టి పెట్టే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారా? గంజాయి సాగుకు దూరమైన గిరిజనులకు తగిన రక్షణతో పునరావాసం ఏర్పాటు చేశారా? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY) (దెందులూరు): అధ్యక్షా, గంజాయి మత్తు వదిలే లోపు భవిష్యత్తు అంతా అంధకారం అయిపోతుంది. దీనితో సంబంధం ఉన్న వారందరూ చీకటి పాలవుతున్నారని పెద్దలు చెప్పారు. గంజాయి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు దిశానిర్దేశం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం "ఆపరేషన్ పరివర్తన్" పేరిట ప్రత్యేక కార్యాచరణకు పూనుకోవడం చాలా సంతోషం. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఈ ఆపరేషన్ పరివర్తన్ పేరు మీద చాలా మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా గంజాయి పంట ఒడిశా రాష్ట్ర సరిహద్దుల నుంచి మన రాష్ట్రంలోని తూర్పుగోదావరి, విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోకి ప్రవేశిస్తుంటే Special Enforcement Bureau (SEB) తో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గంజాయి రవాణాని నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. దాదాపు రూ.500కోట్ల విలువ చేసే రెండు లక్షల కిలోల గంజాయిని ఏకకాలంలో పట్టుకుని ధ్వంసం చేసినందుకు ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి, పోలీసు శాఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆపరేషన్ పరివర్తన్‌లో భాగంగా దాదాపు 8554 ఎకరాల గంజాయి సాగు పంటను ఈ ప్రభుత్వం ధ్వంసం చేసింది. గతంలో ఎన్నడూ ఈ విధంగా జరగలేదు. నేడు ప్రతిపక్షాలు ఈ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయి. నిజానికి తులసివనం లాంటి ఈ రాష్ట్రంలో ఎల్లో మీడియా గంజాయి మొక్క లాంటిది. గత ప్రభుత్వం గంజాయి విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల నేడు ఈ పరిస్థితి దాపురించింది. గంజాయి నిర్మూలన కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఎస్.ఇ.బి. సెల్‌ను ఏర్పాటు చేసినందుకు మరొక్కసారి ధన్యవాదాలు

తెలియజేస్తున్నాను. ముఖ్యంగా కళాశాలలు, ఇతర విద్యా సంస్థల వద్ద ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి విద్యార్థులందరినీ ఎడ్యుకేట్ చేసి గంజాయికి యువత బానిస కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA) (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT): అధ్యక్షా, గంజాయి పంట సాగు అనేది ఇంటీరియర్ ఏజెన్సీ ఏరియాలో జరుగుతూ ఉంటుంది. గంజాయి పంటను ఏజెన్సీ ప్రాంతంలో గత 50, 60 సంవత్సరాల నుంచి పండిస్తున్నారు. గంజాయి పంటను సమూలంగా నిర్మూలించాలని గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఆపరేషన్ పరివర్తన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ఐటిడిఎ, గిరిజన సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖ అంతా కలిసి నేడు గంజాయి సాగు ఎక్కడ జరుగుతుందో తెలుసుకుని ఆ పంటను ధ్వంసం చేయడం జరుగుతోంది. గంజాయి పంట చాలా ఇంటీరియర్ ప్రాంతంలో సాగు చేయడం వల్ల ఎవరూ లోపలకు వెళ్లడానికి సాహసించరు. ఆ ప్రాంతంలో నక్సల్స్, మావోయిస్టులు, క్రూరమృగాలు ఉంటాయనే భయంతో ఎవరూ అక్కడకు వెళ్లకపోవడం వల్ల గంజాయి పంట సాగు అక్కడ చాలాకాలం నుంచి జరుగుతోంది. అడ్వాన్స్‌డ్ డేటా ప్రాసెసింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సంస్థ సహకారంతో గంజాయి పంటను ఎక్కడ, ఎన్ని ఎకరాల్లో పండిస్తున్నారో satellite images and maps ద్వారా 10 మండలాల్లో ఉన్న గంజాయి పంటను ఐడెంటిఫై చేసి ధ్వంసం చేయడం జరిగింది. ఆపరేషన్ పరివర్తన్ ద్వారా తేది.30.10.2021 నుండి తేది.11.01.2022 వరకూ 10 ఏజెన్సీ మండలాల్లో ఉన్న 8554 ఎకరాల్లో ఉన్న గంజాయి పంటను ధ్వంసం చేయడం జరిగింది. ఆపరేషన్ పరివర్తన్ స్ఫూర్తితో 6 మండలాలకు చెందిన స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అక్కడున్న 395 ఎకరాల్లో ఉన్న గంజాయి పంటను ధ్వంసం చేయడం జరిగింది. గత ప్రభుత్వం ఇంటీరియర్ ప్రాంతంలో కాకుండా స్థానికంగా 200 ఎకరాల్లో ఉన్న గంజాయి పంటను మాత్రమే నాశనం చేసింది. ఆ విషయం మర్చిపోయి ఇంకా గంజాయి పంట మన రాష్ట్రంలో ఉందని ప్రతిపక్ష సభ్యులు నేడు మాట్లాడుతున్నారు. వారు శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా ఒకసారి పరిశీలించినట్లయితే మన రాష్ట్రం గంజాయి రహితమో, కాదో వారికి తెలుస్తుంది. మన ప్రభుత్వం 2020-21 సంవత్సరంలో లక్ష కిలోల గంజాయిని, 2021-22 సంవత్సరంలో రెండు లక్షల కిలోల గంజాయిని ధ్వంసం చేయడం జరిగింది. మన దేశంలో ఏ ఇతర రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున గంజాయి పంటను నాశనం చేసిన దాఖలాలు లేవు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రం గుండా రవాణా అయ్యే

గంజాయిని అరికట్టడం కోసం తెలంగాణ, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల డీజీపీలతో విశాఖపట్నంలో ఒక సమావేశాన్ని నిర్వహించాము.

అధ్యక్షా, గంజాయి పంటను ఎక్కడ నాశనం చేశామో అక్కడ ప్రత్యామ్నాయ పంటలను కూడా ఇస్తున్నాము. ముఖ్యంగా టైలరింగు మరియు డ్రైవింగ్‌లో శిక్షణ అందించడం, ఐ.టి. మరియు ఫార్మా కంపెనీల్లో ఉద్యోగాలిప్పించడం కోసం గిరిజన యువతీ, యువకులకు శిక్షణ అందిస్తున్నాము. "యువహో" కాన్సెప్ట్‌తో ఆ ప్రాంతంలో క్రీడలను కూడా నిర్వహిస్తున్నాము. గంజాయి పంటపై ఫిర్యాదులు ఇవ్వడం కోసం 24/7 టోల్‌ఫ్రీ, వాట్సాప్ నంబరును కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాము. రైతు భరోసా కేంద్రాల ద్వారా 90శాతం సబ్సిడీ పథకం క్రింద రాజ్‌మా, వరి, వేరుశనగ, కందిపప్పు, నిమ్మ, నారింజ, జీడిపప్పు, కాఫీ వంటి ప్రత్యామ్నాయ పంటలపై ఏజెన్సీ ప్రాంతంలోని రైతులకు అవగాహన కల్పించాము. పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన సదస్సులు, పోస్టర్లు ఏర్పాటు చేశాము.

అధ్యక్షా, ఆపరేషన్ పరివర్తన్‌లో భాగంగా ఏజెన్సీలో ఉన్న గిరిజనులందరికీ అవగాహన కల్పించడం కోసం 93 ర్యాలీలు, 1963 అవగాహనా సదస్సులు నిర్వహించాము. ఆ ప్రాంతంలో 120 చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడమే కాకుండా seven static check posts ఏర్పాటు చేసి వేరే ప్రాంతాల నుంచి తరలి వెళుతోన్న గంజాయిని పట్టుకోవడం జరుగుతోంది. వేరే రాష్ట్రాల నుంచి రవాణా అవుతున్న గంజాయిని మన రాష్ట్రంలో పట్టుకుంటే అది కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పండుతోందని ప్రతిపక్షాలు మాట్లాడడం చాలా దురదృష్టకరం. ఈ విషయంలో వారు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అధికారంలో ఉండగా వారు చేయవలసిన పని వారు సరిగా చేయలేదు. 8,554 ఎకరాల గంజాయి పంటను పట్టుకుని ధ్వంసం చేసి గంజాయి పంటను అరికడుతున్న మన పోలీసు వ్యవస్థను, గౌరవ ముఖ్యమంత్రి గారిని, మన ప్రభుత్వంపై ఎంతసేపూ ప్రతిపక్షాలు బురదచల్లే కార్యక్రమం చేస్తున్నాయి. ఇటీవల 46 లీటర్ల లిక్విడ్ గంజాయిని కూడా మన ప్రభుత్వం పట్టుకుంది. 5వేల మందిని గంజాయి కేసుల్లో అరెస్ట్ చేశాము.

ఉ.9.30

1,300 మందికి సంబంధించిన హిస్టరీ షీట్స్ ఓపెన్ చేశాము. గంజాయి సాగు, విక్రయాలను కట్టడి చేస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఒడిశా రాష్ట్ర సరిహద్దుల్లో గంజాయి సాగును అరికట్టాము.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): ప్రశ్న నం.1796 (13)

ప్రశ్న నం.1796 (13) **దిశ చట్టం**

సర్వశ్రీ/శ్రీమతి ఆదిరెడ్డి భవాని, డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, శ్రీ అనగాని సత్య ప్రసాద్- ఎం.ఎల్.ఏలు

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో దిశ చట్టం అమలులోకి రాలేదన్న విషయం వాస్తవమేనా :

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి ః

ఇ) ప్రభుత్వం పైన పేర్కొన్న చట్టం ప్రకారం జిల్లాల వారీగా నమోదైన కేసుల సంఖ్య ఎంత మరియు శిక్షల వివరాలేమిటి?

గౌరవనీయులైన హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీమతి తానేటి వనిత)

(అ) మరియు (ఆ)

అత్యాచారం మరియు సామూహిక అత్యాచారాలకు పాల్పడిన నేరస్థులకు కఠినమైన శిక్షలు విధించేందుకు అటువంటి కేసులలో 21 రోజులలో విచారణను వేగవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ తేది.13-12-2019న, మహిళలు, పిల్లలపై నిర్దిష్ట నేరాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక కోర్టుల బిల్లును ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా (సవరణ) 2019 బిల్లును ఆమోదించడమయింది. ఈ రెండు బిల్లులను తేది.16-12-2019న శాసనపరిషత్‌లో ఆమోదించడమయింది. ఆమోదించబడిన ఈ బిల్లులను ఆమోదం కోసం భారత ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ విషయం భారత ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

(ఇ) ఉత్పన్నం కాదు.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని (SMT.ADIREDDY BHAVANI) (రాజమండ్రి నగరం)ః అధ్యక్షా, మూడు సంవత్సరాల, మూడు నెలల, మూడు రోజుల క్రితం 2019 డిసెంబర్ నెలలో ఈ సభలో దిశ బిల్లు ప్రవేశపెట్టారు. అందుకు నేను సంబుర పడ్డాను. మంచి బిల్లు వస్తుంది ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న విధంగా; ఒక మంచి చట్టం వస్తే మహిళలందరికీ భద్రత వస్తుందని గట్టిగా నమ్మిన వారిలో నేనూ ఒకరిగా ఉన్నాను. కానీ నేను ఈ సభలో మాట్లాడిన మరుసటి రోజే నా మీద కూడా సోషల్ మీడియా వేదికగా దాడి చేశారు, ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకొచ్చాను. ఇప్పటికి మూడు సంవత్సరాలు అయినప్పటికీ ఆ విషయంపై నాకు ఎటువంటి సమాచారం రాలేదు. రాజమహేంద్రవరం దిశ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు కూడా చేశాను. అధ్యక్షా, మీరు గమనిస్తే గత మూడు సంవత్సరాలుగా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వం నుండి సవరణలు కోరుతూ వెనక్కు రావడం జరిగింది. ఆ వివరాలను చూస్తే తేది.04-02-2020న ఒకసారి, తేది.16-10-2020న మరోసారి కేంద్ర ప్రభుత్వం

నుండి వెనక్కు రావడం జరిగింది. తేది.27-07-2021న లోక్‌సభలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ గారు కూడా దిశ బిల్లుపై స్పందించలేదు.

రాజ్యసభలో వచ్చిన ఒక ప్రశ్నకు ఈ దిశ బిల్లుపై వివరణ వచ్చింది. మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ బిల్లు ప్రవేశపెట్టింది. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు కూడా ఆ రోజు చాలా భావోద్వేగంతో మహిళలు, అక్కచెల్లెమ్మలకు ఈ చట్టం వస్తే ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. కానీ ఇంత వరకు ఆ బిల్లుపై ఒక క్లారిటీ లేదు. గతంలో సుచరిత గారు హోం శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు ఒకానొక సందర్భంలో దిశ చట్టం ద్వారా ముగ్గురికి ఉరి శిక్ష వేయడం జరిగిందని చెప్పారు. ఆ మాట ప్రజలను మభ్యపెట్టే విధంగా ఉంది. దీనిపై ప్రభుత్వం స్పందించాలి. చట్టం రాకుండా ఉరిశిక్ష పడిందని ఎలా చెప్పగలుగుతున్నారు? కేవలం భావోద్వేగాల ఆధారంగా ముందుకు వెళ్లకుండా మేధోమథనం చేసి పూర్తి వివరాలను పరిశీలించి కేంద్ర ప్రభుత్వం ద్వారా త్వరగా ఈ బిల్లు చట్టంగా మారేందుకు కృషి చేయాలని తమ ద్వారా కోరుకుంటున్నాను.

అధ్యక్ష, గౌరవ హోంశాఖ మంత్రి గారు సి ప్రశ్నకు సమాధానంగా "ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని" చెప్పారు. ఇంతవరకు ఎంత మందిపై కేసులు నమోదు చేశారు, ఎంత మందికి శిక్ష విధించారో తెలపాలి. ఈ ప్రాంతం ఆ ప్రాంతం అని కాకుండా శ్రీకాకుళం నుండి అనంతపురం జిల్లా వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒక చోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి, నేరాలు విపరీతంగా పెరిగాయి. ఇందుకు మద్యం, డ్రగ్స్ విచ్చలవిడిగా ఎక్కడికక్కడ లభించడంతో, వాటికి బానిసలై ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారు. ఆసుపత్రులు, పోలీసు స్టేషన్స్‌కు వెళ్లి బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక మహిళగా నేను ఎంతో బాధపడుతున్నాను. ఈ సభలో బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నేను హర్షించాను. ఇప్పటి వరకు దిశ చట్టంపై ఒక క్లారిటీ లేదు. ప్రజలను మభ్యపెట్టే విధంగా రాజకీయ కార్యక్రమం ప్రభుత్వ వైపునుండి జరుగుతోంది. కాబట్టి త్వరగా ఈ బిల్లు చట్టం అయ్యే విధంగా సవరణ చర్యలు చేపట్టాలని తమ ద్వారా కోరుకుంటున్నాను.

(గౌరవ సభ్యులు శ్రీ అనగాని సత్య ప్రసాద్ అందుబాటులో లేరు)

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)(కొండేపి): అధ్యక్షా, సింగిల్ సప్లమెంటరీపై కూడా మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు చెప్పిన విధంగా గత మూడు సంవత్సరాల, మూడు నెలల, మూడు రోజుల క్రిందట ఇదే సభలో దిశ బిల్లును మనం ఆమోదించుకున్నప్పటికీ, మూడు సంవత్సరాలుగా "దిశ" అంటూ ప్రచారం చేస్తున్నారు. దిశ పోలీస్ స్టేషన్స్, దిశ కేసులు నమోదు అంటున్నారు. ఇదే సభలో గౌరవ మంత్రి గారు ఉరి శిక్షలు వేశామని చెప్పారు. మేము ఒకటే అడుగుతున్నాం.. దిశ బిల్లు చట్టంగా రూపొందించబడేంత వరకు మనవైపు నుండి ప్రయత్నాలు లేవని భావించాల్సి వస్తోంది. ఈ బిల్లులోని లోపాలను సరిదిద్ది బిల్లు ఆమోదం

పొందేందుకు కావల్సిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అంతే కాకుండా లేని చట్టాన్ని చెబుతూ ప్రజలను మభ్యపెట్టకూడదని కోరుతున్నాను. నిర్భయ చట్టం అన్నా కూడా ప్రజలు భయపడే పరిస్థితులు ఉన్నాయి కాబట్టి నిర్భయ చట్టాన్ని వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను. దిశ బిల్లు చట్టంగా మారి అమలులోకి వచ్చినప్పుడు మాత్రమే దిశ చట్టం పేరు వాడాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA) (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT): అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏదో మభ్యపెట్టే కార్యక్రమం చేస్తుందని మాట్లాడుతున్నారు మభ్యపెట్టాల్సిన అవసరం ఎవరికీ లేదు. దిశ చట్టం ఎందుకు తీసుకు వస్తున్నామన్నది ఇప్పటివరకు చెబుతూ వస్తున్నాము. ఆ విషయం గౌరవ సభ్యులు మర్చిపోయినట్లున్నారు. అయినప్పటికీ గౌరవ సభ్యులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతాను. మహిళల భద్రత కోసం గత 45నెలలుగా మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్నన్ని చర్యలు గతంలో ఏ ముఖ్యమంత్రీ తీసుకోలేదు. దిశ చట్టం తీసుకొచ్చే ప్రయత్నం చేయడానికి ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఒక సంఘటన. దిశ చట్టం అమలులోకి రాలేదు, కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందన్న విషయం అందరికీ తెలుసు. ఈ దిశ బిల్లులో పొందుపరచింది మహిళల భద్రత కోసం, మహిళలపై జరిగే నేరాలను నియంత్రించేందుకు తీసుకునే చర్యలన్నింటినీ మన ప్రభుత్వంలో అమలు జరుపుతున్నాము. ఆ విషయం వారు గమనించాలి. అందులో భాగంగానే దిశ పోలీసు స్టేషన్స్ ఏర్పాటు చేశాము. ఆ స్టేషన్స్‌లో డిఎస్పీ క్యాడర్ స్థాయి అధికారి, సిబ్బందిని నియమించాము. ఎటువంటి ఇబ్బంది, అన్యాయం జరిగినా మహిళలు నేరుగా దిశ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసుకునే వెసులుబాటు కల్పిచడం, జరిగిన అన్యాయంపై తగిన విధంగా న్యాయం చేయడం జరుగుతోంది. గత ప్రభుత్వం మహిళల భద్రత గురించి ఎటువంటి చర్యలు తీసుకుంది? దిశ బిల్లు మన ఉభయసభల్లో ఆమోదం పొందిన తరవాత ప్రతిపక్ష పార్టీ యువ నాయకుడు లోకేశ్ గారి ఆధ్వర్యంలో దిశ బిల్లు ప్రతులను తగల బెట్టారు. అటువంటి ఈ ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కు ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అసత్యాలు చెబుతున్నారు అన్నారు)

ఎక్కడ అసత్యాలు అధ్యక్షా? శాసనసభలో అసత్యాలు మాట్లాడాల్సిన అవసరం లేదు. అధ్యక్షా, ఈ దిశ బిల్లు స్ఫూర్తితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18 చోట్ల మహిళా పోలీసు స్టేషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి స్టేషన్‌లో మహిళా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశాము.

ఉ.9.40

అధ్యక్షా, ఈ రోజున దిశ పోలీసుస్టేషన్‌కు వచ్చిన కేసులు త్వరితగతిన విచారణ జరిపించడం కోసం 13ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటుచేశాము. ఈ న్యాయస్థానాల్లో రేప్‌లు, పోక్సో కేసుల విచారణ చేపడతారు. 13మంది స్పెషల్ పీపీలను కూడా ఏర్పాటుచేశాం.

అధ్యక్షా, ఈ రోజున Forensic Science Laboraotry (FSL)లను కూడా ఏర్పాటుచేశాము. ఈ ల్యాబ్స్‌లో గతంలో డీఎన్ఏ టెస్ట్ రిజల్ట్ రావాలంటే, ఎంత లేదన్నా ఆరు నెలల సమయం పట్టేది. కానీ, ఈ రోజున ఆ ల్యాబ్స్ వల్ల ఈ డీఎన్ఏ టెస్ట్ కోసం పంపించిన శాంపిల్స్ రెండు రోజుల్లోనే రిజల్ట్ ఇవ్వడం జరుగుతోంది. ఈ మార్పును గమనించాలి. ప్రతిపక్షం ఇది గమనించదు. ఏదైనా ప్రజలకు మంచి జరుగుతుందంటే అది ప్రతిపక్షానికి కనపడదు. ఎందుకంటే ఎంతసేపూ వాళ్లు ఈనాడు, ఆంధ్రజ్యోతి పేపర్లే చదువుతారు గనుక వాళ్లకు ఏదీ కనిపించదు. ఆ పేపర్లు చదవడం మానేస్తే ప్రభుత్వం ఏమి మంచి చేస్తుందో వారికి తెలుస్తుంది.

అధ్యక్షా, ఈ రోజున మహిళలకు ఏదైనా సమస్య లేదా ఆపద వస్తే వెంటనే సమీప పోలీసుస్టేషన్‌లో ఎప్పుడైనా, ఎక్కడైనా ఫిర్యాదు చేయడం కోసం జీరో ఎఫ్ఐఆర్ విధానాన్ని తీసుకొచ్చాము. నిరంతరం మహిళల భద్రత పట్ల మేము చాలా అప్రమత్తంగా ఉంటూ ఈ రోజున దిశ పెట్రోలింగ్ కొరకు 163 ఫోర్ వీలర్ వాహనాలు, 906 ద్విచక్ర వాహనాలను తీసుకొచ్చాము. వీటికి జీపీఎస్ కూడా అమర్చి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించే అవకాశం, బాధ్యత వాళ్లకు కల్పించాము.

అధ్యక్షా, నేరం జరిగిన తరవాత వేగంగా విచారణ జరిపించడం, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవడమే కాకుండా, నేరాలు జరగకుండా మహిళలను కాపాడటం కోసం దిశ మొబైల్ యాప్‌ను తీసుకొచ్చాము. ఈ రోజున స్మార్ట్ ఫోన్లు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 1.36కోట్ల మంది దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ యాప్ ఉండడం వలన తమతోపాటు ఒక అన్న ఉన్నాడు, ఒక ఆయుధం ఉందని మహిళలంతా చాలా ధైర్యంగా ఈ రోజున బయట సమాజంలో తిరగగలుగుతున్నారు. ఈ యాప్ ద్వారా సుమారు 1200మంది ఆడపిల్లలను, మహిళలను పోలీసులు రక్షించారు.

ఈ రోజు దిశ వన్ స్టాప్ సెంటర్లను కూడా ఏర్పాటుచేశాము. (బెల్స్) ఈ దిశ బిల్లు కేంద్రంలో ఇంకా పెండింగ్‌లో ఉన్నప్పటికీ, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దిశ బిల్లులో పొందివరిచిన ప్రతి ఒక్కటీ ఈ రోజున అమలుజరుపుతూ, మహిళలందరికీ భద్రత, భరోసాను కల్పిస్తూ అండగా ఉంటున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులకు మహిళలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): 10.00గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు, దయచేసి తొందరగా ముగించండి.

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA) (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT): అధ్యక్షా, గతంలో 2017లో పరిస్థితి చూసినట్లయితే, ఒక కేసు విచారణ జరిపించడానికి 156రోజులు తీసుకునేవారు. ఈ రోజున మనం అదే కేసును 28రోజుల్లో పూర్తి చేస్తున్నాము. అంటే, పూర్తిగా పరిశీలించి, విచారణ జరిపించడానికి ఎన్ని రోజుల సమయం తేడా ఉందనేది చెబుతున్నాను. (బెల్స్)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మినిస్టర్‌గారూ, సభ్యులు అడిగినదానికంటే ఎక్కువే చెప్పారు.

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA) (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT): అధ్యక్షా, ఎంతసేపూ మహిళల గురించి, మహిళల మీద అఘాయిత్యాలు జరుగుతున్నాయని ప్రతిపక్షాలు రోడ్ల మీదకు వచ్చి మాట్లాడుతున్నాయి. మహిళలకు, లేదా చిన్నపిల్లలకు అన్యాయం జరిగినప్పుడు ప్రతిపక్షం వాళ్లకు అండగా ఉండడం మానేసి, వాళ్లను రోడ్డు మీదకు తీసుకొచ్చి పడేస్తున్నారు. వాళ్లకు ఏమాత్రం భాద్యత ఉన్నా ఈ రోజున వాళ్లకు అండగా నిలబడాల్సిన సమయం ఇది. దిశ చట్టంలో పొందుపరిచిన వాటిని అమలుచేస్తున్నా కూడా వాళ్లు దానిని స్వాగతించకపోగా, ఈ రోజున కోడి గుడ్డుకు ఈకలు పీకినట్టు కావాలని బురద జల్లే కార్యక్రమం చేపడుతున్నారు. అలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని మీద్వారా వాళ్లకు తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): Question No.1893 is withdrawn at the request of the Member. ప్రశ్న నం.1812, చేనేత కార్మికుల సంక్షేమం. బుచ్చయ్య చౌదరిగారూ, ఇప్పుడు బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. మీకు at length కావాలనుకుంటే, ప్రస్తుతం పోస్ట్‌పోన్ చేసి ఈ సెషన్‌లోనే ప్రశ్నను అలౌ చేయిస్తాను. మీరు వేసిన ప్రశ్న చాలా ముఖ్యమైనది. అధికార పార్టీ సభ్యులు కూడా ఈ ప్రశ్నకు సంబంధించిన చర్చలో పాల్గొనాలి అనుకుంటున్నారు. మినిస్టరుగారి ప్రిపరేషన్‌కు కూడా వీలు ఉంటుంది. 5నిమిషాల్లో ముగించేస్తే హర్రీబర్రీగా ఉంటుంది. మీ ఇష్టం.

(ప్రతిపక్ష సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడుతూ ముందుగా మంత్రిగారిని సమాధానం చెప్పనీయండి సర్ అన్నారు)

ఓకె, ప్రశ్న నం.1812(15)

ప్రశ్న నం.1812(5) **చేనేత కార్మికుల సంక్షేమం**

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్యే.

గౌరవనీయులైన పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) సొంత మగ్గాలను కలిగి ఉన్న నేతకార్మికుల సంఖ్యతోపాటు జిల్లా వారీగా మొత్తం చేనేత కార్మికుల వివరాలు ఏమిటి?

ఆ) వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం క్రింద ఎంపిక చేయబడిన లబ్ధిదారుల సంఖ్యకు సంబంధించి జిల్లాల వారీగా, సంవత్సరం వారీగా వివరాలు ఏమిటి?

ఇ) చేనేత కార్మికులందరినీ ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ అమర్‌నాథ్ గుడివాడ):

అ) సొంత మగ్గాలు ఉన్న నేత కార్మికుల సంఖ్యతోపాటు (88,399) జిల్లా వారీగా మొత్తం చేనేత కార్మికుల సంఖ్య (1,43,370)కు సంబంధించిన వివరాలను అనుబంధం-I లో ఉంచడమయింది.

ఆ) వైఎస్ఆర్ నేతన్న నేస్తం క్రింద జిల్లాల వారీగా, సంవత్సరం వారీగా లబ్ధిదారుల వివరాలను అనుబంధం-II లో ఉంచడమయింది.

ఇ) రాష్ట్రంలోని చేనేత కార్మికులకు సహాయం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రింది పథకాలను అమలు చేస్తోంది.

రాష్ట్ర పథకాలు:

1. **వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం:**

చేతి మగ్గం కలిగి ఉన్న ప్రతి నేత కుటుంబానికి వారి పరికరాలను ఆధునీకరించడానికి, మరమగ్గాల రంగంతో పోటీ పడడానికి సంవత్సరానికి రూ.24,000లను అందించడానికి ప్రభుత్వం వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకాన్ని అమలు చేస్తున్నది. 2022-23లో 80,546మంది చేనేతకారులకు రూ.193.31కోట్లు, 2019-20 నుండి 2022-23వరకు గత నాలుగు సంవత్సరాలకు రూ.776.13కోట్ల మొత్తం విడుదల చేయడమయింది.

2. **వైఎస్ఆర్ పింఛను కానుక:**

50సంవత్సరాల వయసు పైబడిన నేత కార్మికులకు సామాజిక భద్రతా చర్యగా వైఎస్ఆర్ పింఛను కానుక పథకాన్ని అమలు చేయడమవుతున్నది. ప్రస్తుతం ప్రతి నేతకార పింఛనుదారుకు నెలకు రూ.2,750ల మొత్తం విడుదల చేయడమవుతున్నది. 2022-23లో 1,02,384మంది చేనేత కారులకు రూ.255.96కోట్లు, 2019-20నుండి 2022-23వరకు గత నాలుగు సంవత్సరాలలో రూ.1139.23కోట్లు విడుదల చేయడమయింది.

3. **నగదు పరపతి:**

జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా వస్త్ర ఉత్పత్తి, మార్కెటింగ్ కోసం ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు నగదు పరపతి పరిమితులు మంజూరు చేయడమయింది. 2022-23లో

రూ.50,775కోట్ల మేరకు నగదు పరపతి పరిమితులను ప్రాథమిక చేనేతకారుల సహకార సంఘాలకు మంజూరు చేయడమయింది / నవీకరించడమయింది.

కేంద్ర పథకాలుః

i) చేనేత కార్మికులు మరియు నేత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వారి రుణ అవసరాలను తీర్చడానికి బ్యాంకుల నుండి తగినంత మరియు సకాల సహాయాన్ని అందించడం ముద్ర పథకం లక్ష్యంగా పెట్టుకుంది. 2019-20 నుండి 2022-23 వరకు గత నాలుగేళ్లలో 16,791మంది చేనేత కార్మికులకు రూ.112.55కోట్ల రుణాలు బ్యాంకుల ద్వారా పంపిణీ చేయడమయింది.

ii) క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాలుః భారత ప్రభుత్వం 76 క్లస్టర్లను మంజూరు చేసింది మరియు ఇప్పటివరకు 39,016మంది నేతకార లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చుతూ రూ.59కోట్లు విడుదల చేయడమయింది.

iii) ముడిసరకు సరఫరా పథకం (ఆర్ఎంఎస్ఎస్)ః అర్హులైన చేనేత కార్మికులకు నాణ్యమైన నూలు మరియు వాటి మిశ్రమాలను సబ్సిడీ ధరలకు అందుబాటులో ఉంచడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం క్రింద 2019-20 నుండి 2022-23వరకు గత నాలుగేళ్లలో ఎన్‌హెచ్‌డిసి ద్వారా పి.హెచ్.డబ్ల్యు.సిలకు రూ.172.27కోట్ల విలువైన నూలు సరఫరా చేయడమయింది.

ఒక జిల్లా ఒక ఉత్పత్తిః

ఒక జిల్లా ఒక ఉత్పత్తి (ఓడిఓపి) కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం స్థానిక హస్తకళలు / నైపుణ్యాల మార్కెటింగ్, అభివృద్ధి, కళను ప్రోత్సహించడం కొరకు ప్రారంభించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం మరియు మార్కెటింగ్ కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓడిఓపి క్రింద అనేక చేనేత ఉత్పత్తులు గుర్తించబడ్డాయి.

అనుబంధం – I

సొంత మగ్గాలు కలిగి ఉన్న నేతకారుల సంఖ్యతోపాటు చేనేతకారుల మొత్తం సంఖ్య యొక్క జిల్లావారీ వివరాలు.

వరుస సంఖ్య	జిల్లా పేరు	జిల్లాలోని నేతకారుల సంఖ్య	సొంత మగ్గం కలిగి ఉన్న నేతకారుల సంఖ్య
1	శ్రీకాకుళం	2670	1394
2	పార్వతీపురం మన్యం	635	215
3	విజయనగరం	2111	828
4	విశాఖపట్నం	17	17
5	అనకాపల్లి	994	302
6	అల్లూరి సీతారామరాజు	0	0
7	కోనసీమ	8156	5570
8	కాకినాడ	4500	2676
9	తూర్పు గోదావరి	2500	883
10	పశ్చిమ గోదావరి	2881	1017
11	ఏలూరు	591	184
12	కృష్ణా	11912	4647
13	ఎన్‌టిఆర్	256	148
14	గుంటూరు	7555	1150
15	పల్నాడు	3578	560
16	బాపట్ల	8550	8904
17	ప్రకాశం	2910	775
18	ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు	5144	4109
19	తిరుపతి	5250	3821
20	చిత్తూరు	325	226
21	అన్నమయ్య	9382	7202
22	వైఎస్ఆర్ కడప	13704	10882
23	కర్నూలు	3398	3398
24	నంద్యాల	707	830
25	అనంతపురం	12384	9650
26	శ్రీ సత్యసాయి	33274	20011
	మొత్తం	143370	89,399

అనుబంధం –II కి కొనసాగింపు

అనుబంధం - II

వైఎస్ఆర్ నేతన్న నేస్తం క్రింద లబ్ధిదారుల జిల్లా వారీ మరియు సంవత్సరం వారీ వివరాలు

వరుస సంఖ్య	జిల్లా	2019-20	2020-21	2021-22	2022-23
1	శ్రీకాకుళం	1140	1394	1385	1346
2	పార్వతీపురం మన్యం	123	179	194	185
3	విజయనగరం	638	793	828	755
4	విశాఖపట్నం	6	7	3	17
5	అనకాపల్లి	351	324	279	268
6	అల్లూరి సీతారామరాజు	0	0	1	0
7	కోనసీమ	3778	3722	4328	4242
8	కాకినాడ	2509	2838	2821	2676
9	తూర్పు గోదావరి	759	914	939	883
10	పశ్చిమ గోదావరి	854	1107	893	1017
11	ఏలూరు	142	194	138	184
12	కృష్ణా	4103	4513	4647	4478
13	ఎన్‌టిఆర్	54	148	130	123
14	గుంటూరు	498	648	708	736
15	పల్నాడు	305	445	424	437
16	బాపట్ల	7780	7871	8904	8455
17	ప్రకాశం	609	644	722	775
18	ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు	4109	3974	3800	3826
19	తిరుపతి	3821	3805	3582	3590
20	చిత్తూరు	203	226	177	201
21	అన్నమయ్య	8677	7918	6691	7202
22	వైఎస్ఆర్ కడప	10138	10882	9452	9291
23	కర్నూలు	3284	3311	3545	3398
24	నంద్యాల	714	829	739	830
25	అనంతపురం	10475	9149	8391	9650
26	శ్రీ సత్యసాయి	16713	15189	16310	15981
	మొత్తం	**81783**	**81024**	**80031**	**80546**

*****

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): బుచ్చయ్య చౌదరి గారూ, నాది ఒక రిక్వెస్ట్. ఇది ఏదైనా SNQలోనో, 344నోటీసులోనో వస్తే సభ్యులందరూ చర్చలో పాల్గొంటారు కదా!

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (రాజమండ్రి గ్రామీణం): గత అనుభవాల దృష్ట్యా మళ్లీ వస్తుందో రాదోనన్న భయం ఒక్కటే సర్. చాలా సీరియస్ అంశం, మీరు కూడా గమనించారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు పంపించండి, అడ్మిట్ చేస్తాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): ఎందుకంటే, తమరికి కూడా తెలుసు. శ్రీకాకుళం జిల్లా పొందూరులో, అన్ని జిల్లాల్లో కూడా. ఇక్కడ చాలామంది మిత్రులు ఉన్నారు. ఆదోని.....

MR. SPEAKER: Hear me. All Members would like to participate in this at wider level. కాబట్టి, ప్రభుత్వం చేసింది కూడా చెప్పాలనుకుంటుంది, మీరు కూడా అందులో ఉన్న పరిస్థితులను వివరించాలనుకొంటున్నారు. కాబట్టి దీనిని ముఖ్యమైన ప్రశ్నగా భావిస్తున్నాను.

ఉ.9.50

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): తమరు వాస్తవ పరిస్థితులను గమనించారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే దౌర్భాగ్య స్థితికి వెళ్లిపోతున్నారు. చాలా ఇబ్బందికర పరిస్థితి ఉంది. అసలు పని జరగడం లేదు. ఇంకొక పని చెయ్యలేని దౌర్భాగ్య స్థితిలో వారంతా ఉన్నారు. మన మిత్రులు ఇక్కడ చాలామంది ఉన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఇదే సమస్య ఉంది. చాలా తీవ్రమైన సమస్య. గోరుచుట్టు మీద రోకలి పోటు లాగా చేనేత వస్త్రాలపై కేంద్రం జిఎస్టీ వేసింది. దాని ఎఫెక్ట్‌తో అసలు పని పోయింది. ఇది చాలా సీరియస్ మేటర్.

MR.SPEAKER: It is a serious issue. Just you would like to bring it to the notice of the Government through this House. మేము కూడా నోట్ చేశాం ఇది. Come in a shape of Short Notice Question or Rule No.344 which ever you like please send it. House is also accepting your request.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): నేను అప్పీల్ చేస్తున్నాను సార్. మా మిత్రులంతా ఉన్నారు. తరతరాలుగా ఆధారపడ్డ వృత్తి దెబ్బతింటున్న సందర్భంలో ....

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దీనిని కచ్చితంగా అడ్మిట్ చేస్తాను అంటున్నాను కదా! Remaining Questions are postponed. All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1. "A copy of the Andhra Pradesh Public Services Delivery Guarantee (Amendment) Ordinance, 2022 (A.P. Ordinance No.12 of 2022), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India."

2. "A copy in each of the following ordinances, as required under Clause 2(a) of Article 213 of the Constitution of India:"

   a. The Andhra Pradesh Education (Amendment) Ordinance, 2022 (A.P. Ordinance No.13 of 2022).
   b. The Andhra Pradesh Public Libraries (Amendment) Ordinance, 2022 (A.P. Ordinance No.14 of 2022).

3. "A copy of the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Ordinance, 2022 (A.P. Ordinance No.15 of 2022), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India."
4. "A copy of the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Ordinance, 2023 (A.P. Ordinance No.1 of 2023), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India."
5. "A copy in each of the following ordinances, as required under Clause 2(a) of Article 213 of the Constitution of India:"

   a) The Andhra Pradesh Dotted Lands (UpdatioN IN Re-settlement Register) (Amendment) Ordinance, 2022 (A.P. Ordinance No.16 of 2022).
   b) The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Ordinance, 2023 (A.P. Ordinance No.2 of 2023).

6. "A copy of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2023 (A.P. Ordinance No.3 of 2023), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India."
7. "A copy in each of the following:"

   a) Annual Report of the Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2021-22, as required under section 395 of the Companies Act, 2013.
   b) Annual Report of the Andhra Pradesh Power Development Company Limited for the year 2021-22, as required under section 395 of the Companies Act, 2013..
   c) 3rd Annual Report of the Andhra Pradesh Central Power Distribution Corporation Limited for the year 2021-22, as required under section 395 of the Companies Act, 2013.

d) 7th Annual Report of the Andhra Pradesh Electricity Regulatory Commission for the year 2020-21, as required under sections 104 and 105 of the Electricity Act, 2003.

e) 22nd Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2021-22, as required under section 395 of the Companies Act, 2013.

f) 22nd Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2021-22, as required under section 395 of the Companies Act, 2013.

g) Annual Statement of Accounts of the Transmission Corporation of Andhra Pradesh Limited for the year 2020-21, as required under section 395 of the Companies Act, 2013.

8. "A copy in each of the following Regulations of the Andhra Pradesh Electricity Regulatory Commission, as required under Section 182 of the Electricity Act, 2003:"

S.No.	Regulation No.	Regulation
1.	1 of 2019	First Amendment to the APERC terms and conditions for determination of tariff for transmission of Electricity (Regulation No.5 of 2005).
2.	2 of 2019	Second Amendment to APERC Security Deposit (Regulation 6 of 2004).
3.	3 of 2019	Third Amendment to APERC Electricity Supply Code (Regulation 5 of 2004).
4.	4 of 2019	Fourth Amendment to (Interim Balancing and Settlement Code for open Access Transactions) (Regulation No.2 of 2006).
5.	-	APERC (conduct of business) fourth amendment Regulation, 2019.
6.	6 of 2019	Amendment to the APERC (conduct of business) Regulations, 1999 (Regulation 2 of 1999).
7.	1 of 2020	First Amendment to the APERC (constitution of State Advisory Committee and its functioning) Regulation, 2004 (Regulation 2 of 2004)
8.	2 of 2020	APERC (Terms and conditions of appointment and payment of remuneration to empanelled advocate) Regulations, 2020.
9.	1 of 2021	Consumer Grievances Redressal Forum, Vidyut Ombudsman and Consumer Assistance first amendment regulation.
10.	2 of 2021	APERC (Terms and conditions of appointment and payment of remuneration to empanelled advocate) 1st Amendment Regulation, 2021.
11.	3 of 2021	Third Amendment to APERC (Licensees' standards of performance) Regulation, 2004.
12.	4 of 2021	Second Amendment to the APERC (Terms and conditions for determination of tariff for wheeling and retail sale of Electricity Regulation, 2005.
13.	5 of 2021	Sixth Amendment to the APERC (conduct of business)

		Regulations, 1999.
14.	6 of 2021	Second Amendment to the APERC (Licensee's Duty for supply of Electricity on Request) Regulation, 2013.
15.	1 of 2022	APERC (Terms and Conditions for Procurement / Sale of Power on short terms basis by the Distribution Licensees) Regulation, 2022.
16.	2 of 2022	Third Amendment to the Andhra Pradesh Electricity Regulatory Commission (Terms and Conditions for determination of tariff for wheeling and retail sale of electricity) Regulation, 2005 (Regulation No.4 of 2005)
17.	3 of 2022	Consumer Grievances Redressal Forum, Vidyt Ombudsman and Consumer Assistance Second Amendment Regulation.
18.	4 of 2022	Seventh Amendment to the Andhra Pradesh Electricity Regulatory Commission (Conduct of Business) Regulations, 1999.
19.	5 of 2022	APERC Renewable Power Purchase Obligation (Complaince by Purchase of Renewable Energy / Renewable Energy Certificates) Regulations, 2022.
20.	6 of 2022	APERC (Recruitment, Control and Service Conditions of Staff) Regulations, 2022.
21.	7 of 2022	Consumer Grievances Redressal Forum, Vidyut Ombudsman and Consumer Assistance Third Amendment Regulation.
22.	1 of 2023	Consumer Grievances Redressal Forum, Vidyut Ombudsman and Consumer Assistance Fourth Amendment Regulation.

9. "A copy of the Notification issued in G.O.Rt.No.126, Energy (OP.A3), dated: 07.10.2022, as required under section 2(2) of Andhra Pradesh Essential Services Maintenance Act, 1971."
10. "A copy of the 52nd Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year 2020-21, as required under section 394 of the Companies Act, 2013."

MR.SPEAKER: I would like to make an announcement.

ANNOUNCEMENT

"Hon'ble Members are informed that copies of the Budget Speeches in English and Telugu will be circulated in the House while the Budget for 2023-2024 is presented to the House on 16th March, 2023 by the Minister for Finance and Legislative Affairs and the Minister for Agriculture. Rest of the Budget publications will be made available at the Members Service counter soon after the Budget is presented. Hon'ble Members are requested to collect the same from the members Service counter."

MR.SPEAKER: Now, I request the Minister for Finance and Legislative Affairs to move the motion.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, LEGISLATIVE AFFAIRS, COMMERCIAL TAXES, SKILL DEVELOPMENT, EMPLOYMENT AND TRAINING, TECHNICAL EDUCATION): Sir, I beg to move:

"That Under Rule 358, the rules pertaining to the procedure regarding financial matters (Budget) may be suspended for time being."

MR.SPEAKER: Motion moved. Now, the question is.

"That Under Rule 358, the rules pertaining to the procedure regarding financial matters (Budget) may be suspended for time being."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it 'Ayes' have it

The motion is adopted.

వాయిదా తీర్మానం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు మరియు రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్ల గురించి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

Now, the House is adjourned for Tea break.

(The House then adjourned at 9.53 am)

ఉ.10.00

(విరామానంతరం సభ తిరిగి ఉ.10.00 గం.లకు ప్రారంభమైంది
గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Now, presentation of Annual Financial Statement (Budget) for 2023-2024. Minister for Finance...

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) (MINISTER FOR FINANCE & PLANNING; COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING) : గౌరవనీయ అధ్యక్షా, 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను మన రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను మీ అనుమతితో గౌరవ సభ ముందు ప్రతిపాదిస్తున్నాను.

Deviating from the customary practice and convention కొన్ని మాటలు గౌరవ సభకు సభ ద్వారా రాష్ట్రానికి కూడా తెలియచేయాలని అనుకుంటున్నాను.

2019లో మన ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేశాక ఎన్నో ఛాలెంజెస్, చాలా ప్రతికూలమైన పరిస్థితులు ఎదర్కొన్నాం. Legacy ద్వారా గానీ, అప్పటి రెండు సంవత్సరాల కొవిడ్ ద్వారా

ప్రతికూలమైన పరిస్థితులు ఎదుర్కొని నాలుగు సంవత్సరాలు వరుసగా బడ్జెట్ ప్రజెంట్ చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో, మీ ఆశీస్సులతో ముఖ్యంగా ఈ 4 సంవత్సరాలు I have to pay some acknowledgements to various people who have contributed to this. మా ఫైనాన్స్ డిపార్ట్‌మెంటుకి సంబంధించిన సెక్రటరీస్ అందరికీ, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్‌కు, ఫైనాన్స్ డిపార్ట్‌మెంటులో పనిచేసిన స్టాఫ్ అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే రెండు సంవత్సరాలు కొవిడ్ ఉన్నప్పుడు, దాదాపు ఎన్నో రోజులు, కొవిడ్ వచ్చిన తరవాత కూడా మా సెక్రటరీస్, స్టాఫ్ రాత్రి రెండు గంటల వరకూ పని చేసిన రోజులున్నాయి. ఆసుపత్రిలో అడ్మిట్ అయిన తరవాత తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవలసిన సమయంలో కూడా వారు వర్క్ చేశారు. గత నాలుగు సంవత్సరాలు we have worked in our Department almost like a family. ఒక మంత్రి, ఒక సెక్రటరీ, ఒక హెచ్‌ఒడి, ఒక ఎంప్లాయి అనే వ్యత్యాసం లేకుండా ఒక కుటుంబం మాదిరిగా పనిచేశాము. I wish to pay my acknowledgments to all the people who have contributed.

బమ్మెర పోతన గారు "పలికెడిది భాగవతమట, పలికించెడి వాడు రామభద్రుడట" అని చెప్పారు. వాస్తవానికి ఈ బడ్జెట్ ప్రవేశ పెడుతున్నానంటే రాష్ట్రం పట్ల, రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాల పట్ల, పేదవాళ్ల పట్ల మన ప్రభుత్వానికి, ముఖ్యంగా మన గౌరవ ముఖ్యమంత్రి గారికి ఏదైతే బాధ్యత, ప్రేమ ఉందో అవి ప్రతిబింబించే విధంగా ఈ రోజు వరుసగా ఐదవసారి ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరుగుతోంది.

(బడ్జెట్ ప్రసంగం మొదలు కాగానే తెలుగుదేశం పార్టీ సభ్యులు
శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిచే సభకు అంతరాయం)

(అధికార పక్ష సభ్యులు కూర్చోండి, కూర్చోండి అన్నారు)
(తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ తమ స్థానం ముందు నిలబడి ఇదేమి బడ్జెట్ అంటూ సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): : దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

మీరు బడ్జెట్‌పై మాట్లాడేటప్పుడు చెప్పండి. While presenting the budget it's not good.

(ఏ రంగానికి డబ్బులు ఖర్చు పెట్టారో చెప్పాలని టీడీపీ సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు)

(అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఇది కరెక్టు కాదు. బడ్జెట్ ప్రవేశ పెడుతున్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా చూస్తున్నారు. ఈ బడ్జెట్ వలన జరిగే మంచి ఏమిటి అని రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నప్పుడు కావాలనే ఇది వినపడకూడదు అని అదే పనిగా

లేచి, బడ్జెట్ ప్రసంగం మొదలు కాకముందే నినాదాలు చేస్తూ, వినపడకూడదనే కుతంత్రాలు చేస్తున్నప్పుడు I would request you clear these people out.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

తద్వారా బడ్జెట్ మెసేజ్ ప్రజలకు స్పష్టంగా వినపడుతుంది, అర్థమవుతుంది. వాళ్లకు వినాలని లేనప్పుడు, వాళ్లకు కష్టంగా ఉన్నప్పుడు దయచేసి వాళ్లను బయటకు పంపించే కార్యక్రమం చేసి ఆ తరవాత బడ్జెట్ ప్రసంగాన్ని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): (మైకు లేకుండా) బడ్జెట్ ప్రసంగంలో అసత్యాలు చెబుతున్నారు.

MR.SPEAKER: Buchaiah Chowdary garu, hear me. బడ్జెట్ ప్రజెంట్ చేస్తున్నారు.

(అంతరాయం)

Allow me to speak please. మీ అభిప్రాయాలు, మీ ఆక్షేపణలు ఏమున్నా బడ్జెట్ ప్రజెంటేషన్ చేసిన తరవాత చెప్పండి. తరవాత బడ్జెట్‌పై చర్చలో పాల్గొంటారు కదా! అప్పుడు మాట్లాడండి ఎవరొద్దన్నారు? It is not correct.

(రాష్ట్రం అప్పులమయం సార్ అని శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు)

ఇది కరెక్టు కాదు. It is not fair practice, it never happened in the past. మీరు కొత్త ప్రిసిడెంట్ తేకండి. బడ్జెట్ ప్రజెంటేషన్ జరిగేటప్పుడు ఇలా అడ్డుకోవడం కరెక్టు కాదు. రామకృష్ణబాబు గారూ ఆగండి. ఏమి మాట్లాడుతున్నారు? ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పుడు మీరు ఈ విధంగా అడ్డుకోవడం కరెక్టు కాదు. బడ్జెట్ మీద మీకు విశ్వాసం లేకపోతే మీరు బయటకు వెళ్లండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి సభకు అంతరాయం కొనసాగించారు)

బడ్జెట్ ప్రసంగాన్ని ఆపడమంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తాలూకు అభిప్రాయాలను, ఆశలను మీరు దెబ్బకొట్టినట్టే లెక్క. మీకు బడ్జెట్ వినాలని లేకపోతే దయచేసి వాకౌట్ చేయండి. ఇది 5 కోట్ల ఆంధ్ర ప్రజల ఆశ, ఆకాంక్షలను ప్రతిబింబించే బడ్జెట్. దీనిని అడ్డుకోవడం సరికాదు. మీరు వినలేకపోతే వెళ్లిపోండి.

(సార్, నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండని శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): బడ్జెట్ ప్రజెంటేషన్ జరగకుండానే మీరేమి మాట్లాడతారు? I am not allowing you. మీరు వినాలనుకుంటే కూర్చోండి. మీ అభిప్రాయాలను చెప్పాలని అనుకుంటే బయట ప్రెస్ ముందు చెప్పుకోండి. అంతే తప్ప బడ్జెట్ ప్రజెంట్ కాకుండానే ఆపు చేయాలని అనుకోవడం కరెక్టు కాదు. దయచేసి కూర్చోండి. బడ్జెట్‌లో ఉన్న అంశాలేమిటి, ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ఏ విధంగా బెనిఫిట్స్ అందిస్తుందో చెప్పుకునే ఒక గొప్ప అవకాశం. వద్దనుకుంటే మీరు సభనుంచి వెళ్లిపోవచ్చు. Otherwise, you move a motion for suspension.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) (MINISTER FOR FINANCE & PLANNING; COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING) : అధ్యక్షా, సహజంగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత బడ్జెట్ మీద చర్చ ఉంటుంది. ఆ చర్చలో ప్రతిపక్షానికి గానీ, పాలకపక్షానికి గానీ ఏవైనా సలహాలు, సూచనలు, ఇన్‌పుట్స్ ఇవ్వాలంటే ఇవ్వచ్చు. కానీ బడ్జెట్ ప్రసంగం ఇంకా మొదలు పెట్టక ముందే, అది కూడా రవీంద్రనాథ్ ఠాగూర్ గారు అన్న మాటలు పలికేటప్పుడే వాళ్లు మొదలు పెట్టారంటే వాళ్లు ఉద్దేశపూర్వకంగా ఏ ఆలోచనతో వచ్చారో మనకు తెలుస్తున్నది. Sir, it is very sad day. ఎందుకంటే మామూలుగా లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్‌లో చాలా ముఖ్యమైన అంశము బడ్జెట్. రాష్ట్ర ప్రజలందరికీ సంబంధించిన విషయం బడ్జెట్. ఆ బడ్జెట్‌ను వినేందుకు కూడా కనీసం వాళ్లకు ఓపిక లేకపోగా, ఒక ప్లాన్ ప్రకారం వచ్చి సభను డిస్టర్బ్ చేస్తున్నారంటే చాలా శోచనీయం. With a heavy heart తప్పడం లేదు కాబట్టి Sir, with your permission, I beg to move:

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 16th March, 2023 ".

1) Sri Kinjarapu Atchannaidu
2) Sri Nimmakayala China Rajappa
3) Smt. Adireddy Bhavani
4) Sri Bendalam Ashok
5) Sri Gorantla Butchaiah Chowdary
6) Sri Gadde Ramamohan Rao
7) Sri Mantena Ramaraju
8) Sri Velagapudi Ramakrishna Babu
9) Sri Gottipati Ravi Kumar (Bujji)
10) Sri Yeluri Sambasiva Rao
11) Sri Nandamuri Balakrishna
12) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy

(తెలుగుదేశం పార్టీ సభ్యులు బడ్జెట్ పుస్తకాలను చించి వెల్‌లో విసిరేశారు)

MR.SPEAKER: Motion moved. Now, the question is.

"That Under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 16th March 2023".

1) Sri Kinjarapu Atchannaidu
2) Sri Nimmakayala China Rajappa
3) Smt. Adireddy Bhavani
4) Sri Bendalam Ashok
5) Sri Gorantla Butchaiah Chowdary
6) Sri Gadde Ramamohan Rao
7) Sri Mantena Ramaraju
8) Sri Velagapudi Ramakrishna Babu
9) Sri Gottipati Ravi Kumar (Bujji)
10) Sri Yeluri Sambasiva Rao
11) Sri Nandamuri Balakrishna
12) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Members named are suspended from the service of the House for today i.e. 16th March, 2023.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు బడ్జెట్ పుస్తకాలను చించి వెల్‌లో విసిరేశారు)

(సార్, రాష్ట్రం దివాల అని శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు, ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః దయచేసి, సస్పెండ్ కాబడిన సభ్యులందరూ సభ నుంచి బయటకు వెళ్లాలి. రామకృష్ణబాబూ మీకు జీతం అందుతోంది కదా! మీరు బయటకు వెళ్లండి. ఇది కరెక్టు కాదు. మీ అభిప్రాయం చెప్పుకోవచ్చు. కానీ బడ్జెట్ ప్రజెంటేషన్ సమయంలో ఈ విధంగా ఎప్పుడూ జరగలేదు. I am very sorry. Please leave the House.

(మార్షల్స్ సభలోకి ప్రవేశించి తెలుగుదేశం సభ్యులను బయటకు పంపించేందుకు ప్రయత్నించారు)

మీ అభిప్రాయం చెప్పుకునే హక్కు మీకు ఉంది. కానీ బడ్జెట్ ప్రజెంటేషన్ చేస్తున్నప్పుడు కాదు. బడ్జెట్ ప్రజెంటేషన్‌ని అడ్డుకోవడం ఏమిటి? It is not fair practice and never happened in the past. మీరు బడ్జెట్ ప్రజెంటేషన్ చేయనివ్వాలి కదా! what is this? It is most irregular and unpardonable thing.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి బయటకు వెళ్లారు)

ఉ. 10.10

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) (MINISTER FOR FINANCE & PLANNING; COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING) ః అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER)ః ఒక నిమిషం సార్. జనరల్‌గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు ప్రజలంతా చాలా ఉద్విగ్నంగా పరిశీలిస్తుంటారు. మా కోసం ఈ ప్రభుత్వాలు ఏయే సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలనుకుంటుందనే ఆలోచనతో చాలా ఉత్కంఠతో ప్రజలంతా టీవీల ముందు కూర్చుంటారు, రేడియోల్లో వార్తలు వింటుంటారు, సెల్‌ఫోన్స్‌లో చూస్తుంటారు. కానీ ఇవాళ దురదృష్టకరం. కనీసం బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనీయకుండా ప్రతిపక్ష సభ్యులు అడ్డుకునే వింత స్థితిని నా రాజకీయ అనుభవంలో నేనెప్పుడూ చూడలేదు. It is the most unfortunate thing. బడ్జెట్‌పైన అభిప్రాయం చెప్పుకునే హక్కు వాళ్లకు ఉంది. బడ్జెట్ ప్రజంటేషన్ తరవాత మాట్లాడండి. ఎవరు వద్దన్నారు? బయట ఎవరైనా చెప్పుకుంటారు కదా! అసలు బడ్జెట్ పాఠమే వినకుండా వాళ్లు ఏమి మాట్లాడతారు, ఏమి చెప్పుకుంటారు? ఇది చాలా దురదృష్టకరమైన పరిణామం. కాబట్టి ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను కచ్చితంగా గర్హిస్తూనే, ఖండిస్తూనే సభ్యులను బయటకు పంపించడం జరిగింది. బడ్జెట్ ప్రసంగాన్ని అడ్డుకోవడమనేదేమీ చిన్న విషయం కాదు కదా! It's not correct. కాబట్టి ఇందులో కఠినంగానే వ్యవహరించడం జరుగుతుంది, జరిగింది.

మినిస్టర్ గారూ చెప్పండి, సార్.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) (MINISTER FOR FINANCE & PLANNING; COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING) ః అధ్యక్షా, విచారకరమైన విషయం ఏమిటంటే, ఇంకా బడ్జెట్ ప్రసంగం మొదలు పెట్టకముందే ప్రతిపక్ష సభ్యులు అల్లరిచేయడం మొదలుపెట్టారు. అల్లరితో పాటు వాళ్ల ప్రవర్తనను అందరూ గమనించి ఉంటారు. ప్రతిపక్ష సభ్యులు వారి స్థానాలను వదిలి పోడియం వద్దకు నవ్వుకుంటూ, వెకిలిస్తూ ఎప్పుడూ మనం వినని పదాలను ఉచ్చరిస్తూ రావడం మనం చూశాం. వారు వాడే పదాలు ఇంగ్లీషు భాషనో తెలియదు, తెలుగు భాషనో తెలియదు, సంస్కృత భాషనో తెలియదు, వాళ్లకు తెలిసిన పచ్చ భాషనే అని నేను భావిస్తున్నాను. వారు వాడే భాష ఎవ్వరికీ అర్థం కాలేదు. వారు వాడిన భాషను విన్నట్లైతే అందరికీ ఆశ్చర్యం కలుగుతుంది.

***

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు బయటకు వెళ్లిన అనంతరం ఉదయం గం.10.16 ని.లకు గౌరవ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్ ప్రసంగ పాఠాన్ని ప్రారంభించారు)

***

BUDGET SPEECH – 2023-24.

''శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్

గౌరవనీయ ఆర్థిక శాఖామాత్యుల వారి ప్రసంగం

మార్చి 16, 2023

గౌరవనీయ అధ్యక్షా!

2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను మన రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను మీ అనుమతితో గౌరవ సభ ముందు ప్రతిపాదిస్తున్నాను.

దాదాపు ఒక శతాబ్దం క్రితం, శ్రీ గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ గారు ఇలా వ్రాశారు.

'నిరంతరం కార్యదీక్షత మరియు విశాల దృక్పథంతో
మదిని మార్గదర్శనం చేసేలా
ఆ స్వేచ్ఛా స్వర్గంలోకి చేరేలా
నా దేశాన్ని జాగృతం చేయండి తండ్రీ'

2. ఈ సందేశం ఒక కార్యాచరణ కోసం పిలిచే శక్తివంతమయిన పిలుపు. ఈ సందేశాన్ని మనం అనుసరించగలిగితే మార్పు తీసుకురాగలం అనే నమ్మకం దృఢపడుతుంది. నాటి భావోద్వేగాలు నేటికీ మన హృదయాలలో ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. ఎందుకంటే మెరుగైన ప్రపంచం కోసం తపించడం అనేది మానవుని సహజ స్వభావం. **'నా దేశాన్ని జాగృతం చేయండి'** అనే చివరి మాటలను **'ప్రపంచాన్ని జాగృతం చేయండి'** అనే మాటలతో భర్తీ చేస్తే సార్వజనీయత గోచరిస్తుంది. ఈ భావన స్ఫూర్తినిచ్చే ఒక అమూల్యమైన సందేశం. ఈ ప్రేరణ అన్ని అసమానతలను అధిగమించగల స్ఫూర్తిని, అపూర్వమైన సవాళ్లపై విజయం సాధించగలమనే సంకల్పాన్ని మెరుగుపరుస్తుంది.

3. ప్రపంచ వ్యాప్తంగా క్లిష్టమయిన సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొని, సమిష్టి కృషితో మరింత బలంగా ఉద్భవించిన ప్రభుత్వాల గురించి చరిత్ర మనకు చెబుతుంది. మన రాష్ట్రం ఇందుకు ఒక మహోజ్వల ఉదాహరణగా నిలిచింది. రాష్ట్ర విభజన తరవాత మనము అన్ని రంగాలను 2014 నుండి పునఃప్రారంభించవలసిన పరిస్థితి ఏర్పడింది. విభజన సవాళ్లతో సతమతమవుతూ కొవిడ్–19 మహమ్మారితో సాహసోపేతమైన పోరాటం చేయవలసి వచ్చింది. అయితే ఒక ప్రక్క ప్రపంచ స్థాయి ఆరోగ్య సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ మన రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి, జీవనానికి రక్షణ వలయాన్ని నిర్మించుకుంటూ, మరొక ప్రక్క రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానాన్ని కొనసాగించాము. ఈ సంక్షోభ సమయంలో కూడా ఆరోగ్య సంరక్షణ నుండి సుస్థిరాభివృద్ధి వరకు అన్ని రంగాలలోని ప్రతికూలతలను అధిగమించాం. తద్వారా ఈ సంక్షోభాన్ని కూడా ప్రజల జీవితాలలో సానుకూల మార్పులు తీసుకొచ్చి యథాస్థితికి చేరుకునే ఒక అవకాశంగా మా ప్రభుత్వం మార్చుకుంది.

4. కొవిడ్ మహమ్మారి తదనంతరం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్రాముఖ్యత పొందిన అంశాలు రెండు. అవి **సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు** మరియు **సుపరిపాలన.** ఇవి రెండూ పరస్పర సంబంధం మరియు సార్వత్రిక ఆకాంక్షలు.

5. 'సుస్థిరత' జీవితానికి మార్గదర్శక సూత్రంగా, 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (S.D.G.లు) సాధనకు బలమైన రాజకీయ నాయకత్వం, మంచి విధానాలు, సమర్థవంతమైన సంస్థలు మరియు ఫలితాల ఆధారిత పాలనపై ఆధారపడి ఉంటుందని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము. 'సుస్థిర అభివృద్ధి" జవాబుదారీతనం, ప్రతిస్పందన, పారదర్శకత మరియు సమాన అవకాశాలతో కూడిన సుపరిపాలనకు దారితీస్తుంది. అదే విధంగా స్థిరమైన అభివృద్ధి సాధించడానికి సుపరిపాలన అవసరం. ఈ లక్ష్యాల నిజమైన అమలుకు బలమైన సంస్థలే పునాది రాళ్ళు. మా ప్రభుత్వం ఈ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు నిరంతరం కృషి చేస్తోంది.

6. దూరదృష్టి గల నాయకత్వం, సమర్థ పరిపాలన మరియు ఖచ్చితమైన నిర్వహణతో కూడిన గౌరనీయులైన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో ఈ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు కీలకమైనవి. ఈ సందర్భంలో ఆంగ్ల రచయిత మరియు కవి **రుడ్యార్డ్ కిప్లింగ్** రాసిన ప్రసిద్ధ కవిత **'If-'** నుండి రెండు పంక్తులను గుర్తు చేస్తున్నాను.

(అధ్యక్షా, రుడ్యార్డ్ కిప్లింగ్ గారు ఒక నావలిస్ట్. షార్ట్ స్టోరీ రైటర్, పొయెట్ మరియు జర్నలిస్ట్. 1865లో బొంబాయ్‌లో జన్మించారు. తనకు బొంబాయ్ మీద తాను జన్మించిన స్థలం మీద ఎంత ప్రేమ అంటే తరవాత, అంటే జీవితంలో గొప్ప వ్యక్తిగా అయిన తరవాత ఆయన బొంబాయ్ గురించి వ్రాస్తారు. Mother of Cities to me, But I was born in her gate, Between the palms and the sea, Where the world-end steamers wait, అని వ్రాశారు. ఆయన వ్రాసిన జంగిల్ బుక్ పుస్తకాన్ని చూసి ఉంటాం. మనమే కాదు రాష్ట్రంలోని చాలా మంది ఆ బుక్‌ను చూసి ఉంటారు. యోగ్లీ, బగీరా, బల్లు అంటే ఒక సామాన్య మానవునికి జీవితమంటే ఏమిటి, ఏ విధంగా ఉంటుందనేది చాలా సూక్ష్మ పరిస్థితుల్లో అర్థమయ్యేట్లుగా బుక్‌లో చెప్పారు. అంటే మానవుడనేవాడు ఎలా ఉండాలి, ఆ మానవుని చూసుకునే వ్యక్తులు ఎలా ఉండాలి, పరిస్థితులు ఎలా ఉండవచ్చు అని Jungle Book, I think world wide, Disney made that film, one of the greatest hits that this world has seen. ఆ పుస్తకాన్ని రుడ్యార్డ్ కిప్లింగ్ గారు వ్రాశారు. అదే విధంగా తాను "If" అనే ఒక ముఖ్యమైన కలెక్షన్ వ్రాసి 41 సంవత్సరానికి ఆయన నోబుల్ గ్రహీత అయినారు. And youngest recipient in world till today to get the Nobel Prize for English literature. ఆయన వ్రాస్తారు.)

"మీరు 'విజయం' మరియు 'విపత్తు'లు కలిగిన సందర్భాలను ఒకేలా చూడగలిగితే
జన సమూహం మధ్య మాట్లాడుతున్నప్పుడు కూడా మీ ఔన్నత్యం చెక్కుచెదరదు.
మీరు రాజుల మధ్య నడిచేటప్పుడు కూడా సామాన్యుడి చేతిని విడువరు
మీరు ప్రతి ఒక్కరి హృదయాలలో ఎప్పటికి నిలిచి ఉంటారు" – రుడ్యార్డ్ కిప్లింగ్

7. ఈ వాక్యాలు గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి నిజమైన వ్యక్తిత్వాన్ని సూచిస్తున్నాయి. (సభ్యులు బల్లలు చరిచారు) ఆయన పాలనలో **'కష్టాలు రాకుండా ఎల్లవేళలా నిరోధించలేనప్పటికీ, ఆ కష్టాలను మంచి మార్గాల ద్వారా ఎదుర్కోవచ్చనే భరోసాను'** మనము చూస్తున్నాము. మరో మాటలో చెప్పాలంటే విజయాన్ని పొందినపుడు ఉదారంగా ఉండడం, కష్టాలను ఎదుర్కొనే ప్రతికూల సమయాలలో దృఢంగా ఉండటం ఆయన లక్షణాలు.

8. విధానపరమైన ఆవిష్కరణలు మరియు వినూత్న పాలనా విధానాలు మా ప్రభుత్వం యొక్క విశిష్ట లక్షణాలు. 2030 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం నవరత్నాలు మరియు మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలు ఆధారంగా రూపొందించిన అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఒక సమ్మిళిత విధానాన్ని మా ప్రభుత్వం అవలంబించింది.

9. మా మ్యానిఫెస్టో యొక్క ముఖ్య లక్షణాలు **సుస్థిర అభివృద్ధి మరియు సుపరిపాలన** అనే సూత్రాల సమ్మేళనం. మా ప్రభుత్వం, పాలనలో మొదటి సంవత్సరమే ఈ సూత్రాలన్నింటినీ దాదాపుగా అమలు చేసింది. కొవిడ్–19 మహమ్మారి కారణంగా ఈ సూత్రాలు అమలులో ఎన్నో అవాంతరాలు ఏర్పడినప్పటికీ, వెనుకంజ వేయకుండా వీటన్నింటినీ సంపూర్ణంగా అమలు చేస్తున్నాము. నిజానికి, మా మేనిఫెస్టోలోని వాగ్దానాలకు మించి మా ప్రభుత్వం పనిచేస్తోంది.

10. వినూత్నమైన పాలనా విధానాల ఫలితంగా నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలో 15,004 గ్రామ మరియు వార్డు సచివాలయాల ఏర్పాటు; 1.34 లక్షల ఉద్యోగుల నియామకం; 2.65 లక్షల మంది వాలంటీర్ల నియామకం; 51,488 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.) ఉద్యోగులను ప్రభుత్వ పరిధిలోనికి తీసుకురావడం; 15,715 పాఠశాలలోని మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, 3,707 వై.ఎస్.అర్. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు మరియు 461 వై.ఎస్.ఆర్. పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణాన్ని పూర్తి చేయడం; 30.65 లక్షల ఇంటి స్థలాల పట్టాల పంపిణీ; 4.4 లక్షల ఇళ్ల నిర్మాణం; జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా 44.49 లక్షల తల్లులకు ఆర్థిక సహాయాన్ని అందించడం; 5.2 లక్షల ఇ–లెర్నింగ్ పరికరాల (ట్యాబ్‌ల) పంపిణీ; సి.బి.ఎస్.ఇ. అనుబంధంతో ఇంగ్లీషు మీడియం విద్య, జగనన్న విద్యా దీవెన పథకం క్రింద 9,249 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్సుమెంట్; వై.ఎస్.ఆర్. ఆసరా పథకం క్రింద స్వయం సహాయక సంఘాలకు రుణాల రీయింబర్సుమెంట్ నిమిత్తం 19,133 కోట్ల రూపాయలు జమ చేయడం; వై.ఎస్.ఆర్. చేయూత పథకం క్రింద 14,129 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం; జగనన్న తోడు పథకం క్రింద 2,470 కోట్ల రూపాయల రుణాల మంజూరు; వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ పథకం క్రింద 1.41 కోట్ల కుటుంబాలకు వర్తింపు; వై.ఎస్.అర్. ఆరోగ్య ఆసరా పథకం క్రింద 971 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని కల్పించడం; 56 సామాజిక సంక్షేమ కార్పోరేషన్ల ఏర్పాటు; 10,778 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు; 104–అంబులెన్స్‌ల సంఖ్యను పెంచడం; సంక్షేమ పింఛన్‌లను నెలకు 2,750 రూపాయలు ఇవ్వడం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టగలిగాము.

11. ఇవే కాకుండా సంక్షేమ కార్యక్రమాల యొక్క అమలు యంత్రాంగంలో సమూల మార్పులను గమనించవచ్చు. సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా, ప్రభుత్వం నేరుగా 21 రకాల వివిధ పథకాల క్రింద రాష్ట్రంలోని అర్హులైన లబ్దిదారులందరి బ్యాంకు ఖాతాలలోకి నగదును జమ చేస్తుంది. ప్రత్యక్ష నగదు బదిలీ పథకంను అమలుచేసేందుకు మా ప్రభుత్వం 1.97 లక్షల కోట్ల రూపాయలను ఇంత వరకు విడుదల చేసింది. మా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ ప్రత్యక్ష నగదు బదిలీ విధానము సంక్షేమ కార్యక్రమాల యొక్క అమలులో ఒక అద్భుతమైన నమూనాగా నిలిచింది. ఈ విధానం సంక్షేమ పథకాల అమలులో ఉన్న లోపాలను పూర్తిగా నివారించి అర్హులైన వారందరికీ ఎటువంటి అవాంతరాలు లేకుండా, పారదర్శకంగా మరియు ప్రభావవంతమైన పద్ధతిలో సంక్షేమ చర్యలు అందేలా పని చేస్తుంది. (సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి

12. 2018-19 ఆర్థిక సంవత్సరంలో, రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధికి సంబంధించి స్థిరమైన ధరలలో మన రాష్ట్రం దేశంలో 22వ స్థానంలో ఉంది. మా ప్రభుత్వం యొక్క అభివృద్ధి విధానాల కారణంగా, పెట్టుబడి మరియు వినియోగం రెండింటినీ అనుసంధానిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఎంతో పురోభివృద్ధిని పొందింది. ఫలితంగా, మన రాష్ట్రం 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను స్థిరమైన ధరలతో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (GSDP) వృద్ధి పరంగా దేశంలో 1వ స్థానంలో ఉంటూ గుర్తించదగిన వృద్ధి రేటు 11.43 శాతంగా నమోదు చేసింది. కొవిడ్-19 మహమ్మారి సమయంలో మన ప్రభుత్వం అందించిన మద్దతు రాష్ట్ర ఆర్థిక సుస్థిరాభివృద్ధి సాధించడంలో ప్రభావవంతంగా పనిచేసిందని, గత ఐదేళ్ళలో అత్యధిక వృద్ధిరేటును నమోదు చేయడానికి వీలుకల్పించిందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. అత్యంత క్లిష్ట పరిస్థితులలో సైతం మా ప్రభుత్వం తన లక్ష్యాలను నెరవేర్చడమే కాకుండా, ఆర్థిక స్థిరత్వం మరియు వృద్ధి అవకాశాలకు కూడా ప్రాధాన్యతనిచ్చి పరిరక్షించిందని ఈ గణాంకాలు చూపుతున్నాయి.

(సభ్యులు బల్లలు చరిచారు.)

(Deviating again from the Budget speech, Sir)

(అధ్యక్షా, ఆర్థిక పరిస్థితి గురించి మాట్లాడి, అవహేళన చేసి ప్రతిపక్ష సభ్యులు బయటకు పోవడం జరిగింది. బయటకు పోయినప్పటికీ వాళ్లు ఇది చదువుకోవాలి. మన రాష్ట్రం 1వ స్థానంలో ఉంటూ గుర్తించదగిన వృద్ధి రేటు 11.43 శాతంగా నమోదు చేసింది.)

13. 2022-23 ఆర్థిక సంవత్సరములో సవరించిన అంచనాల ప్రకారము రాష్ట్ర స్థూల ఉత్పత్తి 13,17,728 కోట్ల రూపాయలు. 2023-24 ఆర్థిక సంవత్సరములో రాష్ట్ర స్థూల ఉత్పత్తి 14,49,501 కోట్ల రూపాయలతో 10 శాతము వృద్ధిగా అంచనా వేయబడినది.

14. నవరత్నాలు మరియు మ్యానిఫెస్టోలో చెప్పిన అన్ని పథకాలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో ఏకీభవిస్తున్నాయి. ఇవి (ఎ) జీవనోపాధి, (బి) సామర్థ్య అభివృద్ధి మరియు సాధికారత, (సి) సామాజిక

భద్రత మరియు (డి) మౌలిక సదుపాయాలు మరియు పారిశ్రామిక అభివృద్ధి అనే నాలుగు అంశాల ద్వారా వివరించబడ్డాయి.

15. నేను ఈ నాలుగు అంశాల ద్వారా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుసంధానం చేస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరానికు బడ్జెట్ కేటాయింపులను ప్రతిపాదిస్తున్నాను.

ఎ. జీవనోపాధి

16. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో సుమారు 62 శాతం మంది ప్రజలు ఆధారపడి ఉన్నందున ఈ రంగాన్ని మన ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైనదిగా చెప్పుకోవచ్చు. అందువలననే, **వై.ఎస్.ఆర్. రైతు భరోసా-పి.ఎమ్.-కిసాన్, డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా-ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, డాక్టర్ వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ పంట రుణాలు, డాక్టర్ వై.ఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వై.ఎస్.ఆర్. వ్యవసాయ ఉత్పత్తుల పరీక్షా కేంద్రాలు, డాక్టర్ వై.ఎస్.ఆర్. పొలం బడి వ్యవసాయ ఉత్పాదనకు ఉపయోగపడే వస్తువుల మరియు పరికరాలపై రాయితీలు మరియు వ్యవసాయ యాంత్రీకరణ** వంటి కార్యక్రమాల ద్వారా ఈ రంగంలో ఉత్పాదకత మరియు ఆదాయాలను పెంపొందించడంపై మా ప్రభుత్వం తిరుగులేని దృష్టి పెట్టింది.

డా. వై.ఎస్.ఆర్. రైతు భరోసా-పి.ఎమ్.కిసాన్

'భూమిని సాగు చేసేవారు అత్యంత ముఖ్యమైన పౌరులు.
వీరు అత్యంత శక్తి మంతులు, అత్యంత స్వతంత్రులు మరియు అత్యంత ధర్మబద్ధులు'
- థామస్ జెఫెర్సన్

అన్నదాతకు మట్టికి ఉన్న అనుబంధానికి శిరస్సు వంచి అభివాదం తెలిపే ప్రభుత్వం ఇది.
నేలను నమ్ముకున్న రైతుల వృత్తి ధర్మాన్ని శ్రమ వేదంగా భావించే ప్రభుత్వం ఇది.
రైతు లేనిదే రాజ్యం లేదని గుండెల నిండా విశ్వసించే ప్రభుత్వం ఇది.

(ఈ మాటలు అన్నదెవరంటే థామస్ జెఫెర్సన్ గారు. Thomas Jefferson is the third President of the United States of America. తాను ఒక డిప్లొమేట్, ఒక న్యాయవాది, ఒక ఆర్కిటెక్ట్, ఒక ఫిలాసఫర్, one of the founding fathers. United States of America ఏర్పడటానికి ఒక తండ్రిలాంటి వారు. తాను 1801 నుంచి 1809 వరకు రెండు పర్యాయాలు United States of America కు ప్రెసిడెంట్‌గా పనిచేశారు. Declaration of independence from great Britain అనే డాక్యుమెంట్ ఏదైతే ఉందో, ఆ డాక్యుమెంట్ రచించిన ముఖ్యమైన వాళ్లల్లో థామస్ జెఫెర్సన్ గారు ఒకరు. తాను ముఖ్యంగా ఆలోచనపరంగా గానీ, మతపరంగా గానీ మాట్లాడే హక్కు కోసం, స్వేచ్ఛకోసం తాను ఎంతో పాటుపడ్డారు. తాను చిన్న వయస్సులోనే 33 సంవత్సరాలకే American Revolutionary War లో American Independence లో పాలుపంచుకుని ఆయన మూడవ రాష్ట్రపతిగా అమెరికా దేశానికి పనిచేశారు. One of the biggest achievements తన గురించి మనమంతా

తెలుసుకోవాల్సింది ఉంది. United States of America అనేది ఒక ప్రాంతం. అయితే తాను ఫ్రాన్స్ దేశంతో దౌత్యం చేసి, దౌత్యం ద్వారా 21 లక్షల చదరపు కిలోమీటర్లు అంటే అప్పట్లో 15 మిలియన్ డాలర్లకు తాను కొని తద్వారా United States of America ను ప్రపంచంలోనే one of the biggest Countriesగా ఏర్పరిచిన గొప్ప వ్యక్తి. అప్పట్లో ఫ్రాన్స్ దేశంతో కొట్లాడలేదు. డబ్బులిచ్చి నెపోలియన్ దగ్గర కొన్నారు. ఆయన one of the greatest sentences that he has uttered. ఈరోజుకు కూడా ప్రపంచవ్యాప్తంగా it is considered to be one of the biggest statesmanly sentences. "All men are created equal."

ఎందుకంటే ఈరోజు మన ప్రభుత్వం గానీ, మన ముఖ్యమంత్రి గారు గానీ కచ్చితంగా all men are created equal అనే ఒక సిద్ధాంతం పైన ఈ ప్రభుత్వం నడుస్తుందని తెలియజేస్తూ, తాను ఎంత గొప్ప వ్యక్తి అంటే, 76 సంవత్సరాలకు రిటైరైన తరవాత కూడా అమెరికా సంయుక్త రాష్ట్రాలకు రాష్ట్రపతిగా పనిచేసి రిటైర్ అయిన తరవాత కూడా తాను వర్జీనియా యూనివర్సిటీని ఎస్టాబ్లిష్ చేశారు. Very beautiful Univerisity. ఎవరైనా అమెరికా దేశానికి పోతే చూడవలసిన యూనివర్సిటీ వర్జీనియా యూనివర్సిటీ. అంత సాధించిన తరవాత కూడా వారు చనిపోయేనాటికి అప్పుల్లో కూరుకుపోయి కనీసం తన పిల్లలకు ఆస్థిగా కూడా ఏమి ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నటువంటి గొప్ప వ్యక్తి థామస్ జెఫెర్సన్ గారు).

(సభ్యులు బల్లలు చరిచారు)

17. మే నెలలో వ్యవసాయ ఉత్పాదనకు ఉపయోగపడే వస్తువులు మరియు పరికరాలు కొనుగోలు చేయడానికి, అక్టోబర్ నెలలో వారి పంటలను పండించుకోవడానికి మరియు జనవరి నెలలో ఇతర వ్యవసాయ కార్యకలాపాలను చేపట్టడానికి **వై.ఎస్.ఆర్. రైతు భరోసా-పి.ఎమ్.కిసాన్ పథకం** నిధులతో కలిపి మూడు విడతలలో 13,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని రైతులకు సకాలంలో మా ప్రభుత్వం అందజేస్తోంది. వాస్తవ సాగుదారులకు ప్రయోజనం చేకూర్చేందుకుగాను, కౌలుదారులకు మరియు అటవీ హక్కుల క్రింద గుర్తించబడిన భూమిని సేద్యం చేస్తున్న (ఆర్.ఓ.ఎఫ్.ఆర్.) గిరిజన రైతు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి ఆర్థిక సహాయంగా 13,500 రూపాయలు రాష్ట్ర బడ్జెట్ నుండే పూర్తిగా అందించబడుతున్నాయి. ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు ప్రత్యక్ష నగదు బదలీ విధానం ద్వారా 27,063 కోట్ల రూపాయలను అర్హులైన రైతు కుటుంబాల ఖాతాలలో జమ చేయడం జరిగింది. ఈ పథకం క్రింద 52.38 లక్షల మంది రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చడానికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి 4,020 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(ఒక గొప్ప విషయం. మనమందరం కూడా రైతుల గురించి ఒకసారి ఈ విధంగా ఆలోచన చేసినట్లైతే ఎంత కష్టజీవులనేది అర్థమవుతుంది.)

'ప్రతి వస్తువును రిటైల్‌గా కొనుగోలు చేసి తాను పండించిన దాన్ని హోల్‌సేల్‌గా అమ్మేవాడే రైతు ' అంటాడు జాన్.ఎఫ్.కెన్నడీ. ఇప్పటికీ ఇది చేదు వాస్తవం.

(జాన్.ఎఫ్.కెన్నడీ గారు ఎంత చక్కగా చెప్పారో చూడండి. ప్రతీ వస్తువును రిటైల్‌గా కొనుగోలు చేసి తాను పండించిన దాన్ని హోల్‌సేల్‌గా అమ్మేవాడే రైతు అంటాడు. అంటే ప్రతి ఒక్కటి చాలా ధరతో కొని తాను మాత్రం తక్కువ ధరకు అమ్ముతాడు. మనకు నచ్చనీ, నచ్చకపోనీ ఇది చేదు వాస్తవం. జాన్.ఎఫ్.కెన్నడీ గారు దీనిని గుర్తించారు. John Fitzgerald Kennedy, 35th President of the United States. He is one of the youngest Presidents that United States have seen. ఇంతవరకు ప్రపంచంలో ఉన్న గొప్ప గొప్ప స్టేట్స్‌మెన్స్‌లో one of the most charming person గా పేరుగాంచిన వ్యక్తి. ఆయన most comprehensive Legislator. అంటే రైతుల కోసం ఆయన 1938లో సమగ్రమైన చట్టాన్ని చేశారనే విషయంలో ఒక గొప్ప accomplishment అని చెప్పుకోవచ్చు.)

18. రైతులకు ముందుగా పరీక్షించిన వ్యవసాయ ఉత్పాదనకు ఉపయోగపడే నాణ్యమైన వస్తువులు మరియు పరికరాల సరఫరా మొదలుకొని గ్రామస్థాయిలో వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ వరకు **డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రాలు** సేవలందిస్తున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సుమారు 12 లక్షల మంది రైతులకు 187 కోట్ల రూపాయల విలువైన సుమారు 7 లక్షల క్వింటాళ్ల నాణ్యత ధృవీకరించబడిన మరియు సబ్సిడీతో కూడిన పంట విత్తనాలు మా ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయబడ్డాయి. ఐక్యరాజ్యసమితికి అనుబంధ సంస్థ అయిన ఆహార మరియు వ్యవసాయ సంస్థ (F.A.O.), నీతి ఆయోగ్ మరియు భారత రిజర్వు బ్యాంకు - ఈ మూడు సంస్థలు మన రైతు భరోసా కేంద్రాల పనితనాన్ని ఎంతో ప్రశంసించి వాటి అవసరాన్ని గుర్తించాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను మిగిలిన 7,578 రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి 40.46 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు.)

19. వ్యవసాయ ఉత్పాదనకు ఉపయోగపడే వస్తువుల మరియు పరికరాల నాణ్యతా పరీక్షల కోసం 72 **వై.ఎస్.ఆర్. వ్యవసాయ ఉత్పత్తుల పరీక్షా కేంద్రాలను** మా ప్రభుత్వం జూలై 8, 2021న ప్రారంభించింది. ఈ పరీక్షా కేంద్రాలు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను, పురుగు మందులను మరియు భూసార పరీక్ష ఫలితాలను రైతులకు సకాలంలో అందజేస్తూ ఉండడం వలన వారు తమతమ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొని వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం వలన మన రాష్ట్రం దేశంలోనే మొదటి రాష్ట్రంగా ఉంది. నియోజకవర్గ స్థాయిలో మిగిలిన 75 వ్యవసాయ ఉత్పత్తుల పరీక్షా కేంద్రాలు మరియు జిల్లా స్థాయిలో మరో 11 పరీక్షా కేంద్రాలు 2023 ఖరీఫ్ కాలం నుండి పనిచేస్తాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను డాక్టర్ వై.ఎస్.ఆర్. వ్యవసాయ ఉత్పత్తుల పరీక్షా కేంద్రాల కోసం 36.39 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

20. వ్యవసాయ పద్ధతులను ఆధునీకరించడం మా ప్రభుత్వం చేపట్టే పథకాలలో ముఖ్యమైన లక్ష్యం. **డాక్టర్ వై.ఎస్.ఆర్. పొలం బడి కార్యక్రమం** ద్వారా పర్యావరణ అనుకూల సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, సాగు ఖర్చు తగ్గిస్తూ, పంట దిగుబడులను పెంచడం కోసం మా ప్రభుత్వం సమగ్ర పంట నిర్వహణ పద్ధతులతో రైతులకు సాధికారత కల్పిస్తోంది. దీని కోసం 2021-22 ఆర్థిక సంIIలో 16,123 పొలం బడి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వివిధ పంటల విషయంలో సాగు ఖర్చు 21 శాతం తగ్గి మరియు దిగుబడి 23 శాతానికి పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 17,000 పొలం బడి కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

(ఈ పొలం బడి కార్యక్రమాల వలన ఒక గొప్ప విజయం సాధించాం.)

(సభ్యులు బల్లలు చరిచారు.)

21. ఇ-క్రాప్ మరియు ఇ-కె.వై.సి. తర్వాత గుర్తించబడిన ప్రాంతాలలో, గుర్తించబడిన పంటలు పండించే రైతులందరికీ స్వయంచాలకంగా అమలు అయ్యేలా **2019 ఖరీఫ్ కాలం** నుండి మా ప్రభుత్వం **డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా పథకాన్ని** ప్రవేశపెట్టింది. పారదర్శకంగా, విశిష్టంగా మరియు సమర్థవంతంగా అందరికీ వర్తింపు హామీనిస్తూ ఉచిత పంటల బీమాను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో మన రాష్ట్రం మాత్రమే కావడం గర్వించదగ్గ విషయం. ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి బీమా పరిహారముగా మొత్తం 6,872 కోట్ల రూపాయలను ప్రత్యక్ష నగదు బదలీ విధానం ద్వారా 44.55 లక్షల మంది రైతులకు వారి వారి ఖాతాలకు జమచేయడమైనది. వీటిలో గత ప్రభుత్వ బకాయిలు కూడా ఉన్నాయి. 55 లక్షల హెక్టార్ల పై చిలుకు భూమికి సంబంధించి ప్రకటించిన విస్తీర్ణంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను **డాII వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా పథకానికి** 1,600 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

(వీటిలో గత ప్రభుత్వం బకాయిలు కూడా ఉన్నాయి.)

(సభ్యులు బల్లలు చరిచారు.)

22. **'వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ పంట రుణాలు'** పథకం క్రింద నిర్ధిష్ట సమయంలోపు రుణాలు చెల్లించే రైతులకు లక్ష రూపాయల వరకు వడ్డీ లేని పంట రుణాలను మా ప్రభుత్వం అందజేస్తోంది. 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి, వడ్డీ రాయితీ పరిహారం మొత్తాన్ని బ్యాంకులకు విడుదల చేయకుండా నేరుగా అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నాము. ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి, గత ప్రభుత్వ బకాయిలతో సహా 1,834 కోట్ల రూపాయలు 73.88 లక్షల మంది రైతుల ఖాతాలలో ప్రత్యక్ష నగదు బదలీ (డి.బి.టి.) విధానం ద్వారా జమ చేయడం జరిగింది. 33 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చేందుకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ పంట రుణాల కోసం 500 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు.)

23. **వ్యవసాయ మార్కెటింగ్ మరియు ధరల స్థిరీకరణ నిధి:** దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న వ్యాపారులతో మన రాష్ట్ర రైతులను అనుసంధానం చేసేందుకు మా ప్రభుత్వం డిజిటల్ మార్కెటింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన ఇ-ఫార్మార్కెట్‌ను ఏర్పాటు చేసింది. ఈ ఇ-ప్లాట్‌ఫారమ్‌ను విజయవంతంగా ఉపయోగిస్తున్న రైతులు మరియు వ్యాపారుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ ఉండడం అనేది డిజిటల్ మార్కెటింగ్ అయిన ఈ ఇ-ప్లాట్‌ఫారమ్ యొక్క ఆవశ్యకతను తెలియజేస్తుంది. ఈ అప్లికేషన్ ద్వారా ఇప్పటివరకు 4,000 మందికి పైగా రైతులు మరియు 2,000 మందికి పైగా వ్యాపారులు ప్రయోజనాన్ని పొందారు. అదేవిధంగా మా ప్రభుత్వం 3,000 కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతులు తమ పంటలను కనీస మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించకుండా కాపాడుతోంది.

24. **వ్యవసాయ యాంత్రీకరణ:** పెట్టుబడి మరియు నిర్వహణల ఆర్థిక భారం రైతులపై పడకుండా, చిన్న మరియు సన్నకారు రైతులకు అద్దెకు ఇచ్చు పద్ధతి (హైరింగ్ మోడ్) లో, వ్యవసాయ యంత్రాలను అందుబాటులోకి తీసుకురావడానికి మా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రం గల ప్రతీ గ్రామంలోను 10,750 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ (సి.హెచ్.సి) లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటోంది. హార్వెస్టర్ మరియు స్ట్రా బేలర్‌లు కలిగి ఉన్న సుమారు 6,525 గ్రామ స్థాయి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ (సి.హెచ్.సి.) లు మరియు 391 క్లస్టర్ స్థాయి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ (సి.హెచ్.సి.) లు వరి పండించే ప్రధాన ప్రాంతాలలో ఏర్పాటు చేయబడ్డాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను వ్యవసాయ యాంత్రీకరణ కోసం 1,212 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

పశుసంవర్ధక, పాడి మరియు మత్స్య పరిశ్రమ అభివృద్ధి

'పాడి లేని ఇల్లు పేడలేని చేను ఉండదు' అని నానుడి.
గొడ్డు వచ్చిన వేళ, బిడ్డ వచ్చిన వేళ అని మన రైతులు
సంతానంతో సమాన స్థాయిని పశువులకు ఇస్తూ వుంటారు.

25. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో పశువుల పెంపకం ఒక ముఖ్యమైన రంగం. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరంలో జోడించిన స్థూల విలువలో 11.45 శాతం వాటాను కలిగి ఉంది. 2021-22 ఆర్థిక సం॥లో మన రాష్ట్రం, దేశంలో గుడ్ల ఉత్పత్తిలో 1వ స్థానంలోనూ, మాంసం ఉత్పత్తిలో 2వ స్థానంలోనూ మరియు పాల ఉత్పత్తిలో 5వ స్థానంలోను ఉంది. స్థాపించబడిన 10,778 రైతు భరోసా కేంద్రాలలో, 9,844 పశుసంవర్ధక సహాయకుల మంజూరుతో పాటు అవసరమైన మందులు, పరికరాలు, పశువుల ఆరోగ్య సంరక్షణ, పోషకాహార సంబంధిత మరియు సాధారణ సేవలు కూడా ఈ కేంద్రాల వద్ద అందించబడుతున్నాయి.

26. రైతులకు పశువుల బీమాను అందించడానికి అభివృద్ధి చెందిన మరియు స్వదేశీ పశువులే కాకుండా ఈ కోవకు చెందని పశువులు కూడా ఈ పథకం క్రిందకు వచ్చేటట్లుగా మా ప్రభుత్వం **వై.ఎస్.ఆర్. పశు బీమా పథకాన్ని** ప్రారంభించింది.

27. **డా॥ వై.ఎస్.ఆర్. సంచార పశు ఆరోగ్య సేవ:** పశువుల సంరక్షణ కోసం రైతుల ఇంటి వద్దకే పశు సంబంధిత సేవలను అందించడానికి మా ప్రభుత్వం 340 అత్యవసర సంచార పశు వైద్యశాలలను ప్రారంభించింది. జంతు వ్యాధుల కచ్చితమైన నిర్ధారణకు మరియు జబ్బు పడిన జంతువుల సత్వర చికిత్స కోసం వినియోగించే రైతుల వనరులను ఆదా చేయడానికి డాక్టర్ వై.ఎస్.ఆర్. వ్యవసాయ ఉత్పత్తుల పరీక్షా కేంద్రాలతో అనుసంధానం అయ్యేటట్లుగా 154 నియోజకవర్గ స్థాయి జంత వ్యాధుల నిర్ధారణా కేంద్రాలు మంజూరు చేయబడ్డాయి.

28. **వై.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా పథకం** క్రింద, చేపల వేట నిషేధ కాలంలో ఇచ్చే ఆర్థిక సహాయాన్ని మా ప్రభుత్వం 4,000 రూపాయల నుండి 10,000 రూపాయల వరకు పెంచింది. చమురుపై సబ్సిడీని లీటరుకు సుమారు 6 రూపాయల నుండి 9 రూపాయలకు పెంచింది. అంతేగాక చనిపోయిన ప్రతీ మత్స్యకార కుటుంబానికి ఇచ్చే సత్వర సహాయాన్ని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచింది. 61,682 రొయ్యలు మరియు చేపల సాగు రైతులకు విద్యుత్ పన్నును యూనిట్ రేటుకు రూ.6.89 పైసల నుండి రూ.1.50 పైసలకు తగ్గించడం జరిగింది.

29. అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరించి 9 చేపలు పట్టే ఓడ రేవుల నిర్మాణాన్ని మా ప్రభుత్వం చేపట్టింది. మొదటి దశ క్రింద ఉప్పాడ, నిజాంపట్నం, మచిలీపట్నం మరియు జువ్వలదిన్నె ఓడ రేవులు నిర్మాణంలో ఉన్నాయి. బుడగట్లపాలెం, పూడిమడక, బియ్యపుతిప్ప, వోడరేవు మరియు కొత్తపట్నంలలో మిగిలిన 5 చేపలు పట్టే ఓడ రేవులు రెండవ దశలో చేపట్టనున్నాము. అలాగే, మంచినీలపేట, చింతపల్లి, భీమిలి మరియు రాజయ్యపేటలలో బెర్త్ మరియు పోస్ట్ హార్వెస్ట్ సౌకర్యాలతో కూడిన 4 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణం చేపట్టబడింది.

ప్రజా పంపిణీ వ్యవస్థ

30. మన రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థలో 4,24,07,705 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఫిబ్రవరి 2021 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పంపిణీ సంచార వాహనాల ద్వారా ఇంటి వద్దకే సరకుల చేరవేతను ప్రవేశపెట్టినప్పటి నుండి లబ్ధిదారుల సంఖ్య 84 శాతం నుండి 94 శాతంకి పెరిగింది.

31. దరఖాస్తుచేసిన 21 రోజులలో కొత్త కార్డులను గ్రామ మరియు వార్డు సచివాలయాల ద్వారా జారీ చేయడంలో దేశంలోనే మన రాష్ట్రం తొలి రాష్ట్రంగా నిలిచింది. ఇప్పటి వరకు 48,75,906 దరఖాస్తులు ఈ విధానం ద్వారా పరిష్కరింపబడ్డాయి.

32. మా ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ క్రింద సార్టెక్స్ విధానం ద్వారా సేకరించబడిన నాణ్యమైన బియ్యాన్ని జనవరి 2021 నుండి పంపిణీ చేయడం ప్రారంభించింది. రక్తహీనత, సూక్ష్మ పోషక లోపాల సమస్యలను పరిష్కరించడానికి మరియు పోషకాహార లోపాల్ని తగ్గించడానికి ఇనుము, విటమిన్ బి-12 మరియు ఫోలిక్ యాసిడ్‌లతో సమృద్ధిగా ఉన్న బలవర్ధక బియ్యం పంపిణీని మొదటి సారిగా ఏప్రిల్, 2020 నుండి విజయనగరం జిల్లాలో మా ప్రభుత్వం ప్రారంభించింది. తరవాత ఈ పథకాన్ని జూన్

2021 నుండి సమగ్ర శిశు అభివృద్ధి పథకం మరియు మధ్యాహ్నం భోజన పథకాలకు కూడా విస్తరింప చేసింది. 2022 ఏప్రిల్ నుండి ఎక్కువ ఆవశ్యకత కలిగిన ఏడు జిల్లాలలకు పూర్తిగా ఈ పంపిణీని విస్తరించడం జరిగింది. 2023 ఏప్రిల్ నుండి అన్ని జిల్లాలకు విస్తరింపచేసే విధంగా ప్రణాళిక చేయబడింది.

33. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆహార మరియు పౌర సరఫరాల శాఖకు 3,725 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

బి. మానవ సామర్థ్య పెంపు మరియు సాధికారత

శిశు సంక్షేమం మరియు మహిళా సాధికారత

లూయిస్ పాశ్చర్, ఒక ఫ్రెంచ్ రసాయన శాస్త్రవేత్త మరియు సూక్ష్మ జీవ శాస్త్రవేత్త కూడా. ఇతని పరిశోధనలు టీకాల ఆవిష్కరణకు పునాదులుగా ఉపయోగపడ్డాయి. వీరు ఒకసారి ఇలా అన్నారు.

'నేను ఒక పిల్లవాడిని కదిలించినప్పుడు,
అతను నాలో రెండు భావాలను ప్రేరేపించాడు -
అతను ఎలా ఉన్నాడో దాని పట్ల సున్నితత్వం మరియు
అతను ఎలా మారవచ్చో దాని పట్ల గౌరవం'.

(లూయిస్ పాశ్చర్. ఈరోజు మనం పాశ్చరైజ్డ్ మిల్క్ వంటి వాటిని చూస్తుంటాం. World renowned, Chemist and Micro Biologist and Vaccination. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సినేషన్ అనే సిస్టమ్‌కు పునాది వేసిన వ్యక్తి లూయిస్ పాశ్చర్. రేబిస్, ఆంత్రాక్స్ మరియు కలరా వంటివెన్నో ప్రపంచంలో మినియన్స్ ఆఫ్ పీపుల్ చనిపోవడానికి కారణమైన వ్యాధులకు, జబ్బులకు ఆయన వ్యాక్సిన్ కనిపెట్టారు. He is regarded as one of the greatest Scientist of all time. ఆయన ఏమంటాడంటే, 'నేను ఒక పిల్లవాడిని చూసినప్పుడు, కదిలించినప్పుడు రెండు భావాలను ప్రేరేపించాడు - అతను ఎలా ఉన్నాడో దాని పట్ల సున్నితత్వం మరియు అతను ఎలా మారవచ్చో దానిపట్ల గౌరవం'. ఈరోజు మన స్కీమ్స్ అన్ని కూడా ముఖ్యంగా పిల్లలకు సంబంధించిన వివిధ స్కీమ్స్ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యక్షంగా almost ప్రతి స్కీమ్‌ను చాలా డీటైల్డ్‌గా రివ్యూ చేస్తుంటారు. దానికి మూలం ఇది.)

34. మన రాష్ట్రంలో పిల్లలు, మహిళల శ్రేయస్సు మరియు వారి పోషకాహార అవసరాలు తీర్చడం కోసం 257 సమగ్ర శిశు అభివృద్ధి పథకాలకు సంబంధించిన (ఐ.సి.డి.ఎస్.) ప్రాజెక్టులు, 55,607 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 7,15,000 మంది గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మరియు 6 నెలల నుండి 72 నెలల మధ్య వయస్సు గల 25,76,000 మంది పిల్లలలో రక్తహీనత మరియు పోషకాహార లోపం సమస్యను పరిష్కరించడానికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అనుబంధ పోషకాహారం కోసం **వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ ప్లస్ మరియు వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ పథకాలను** ప్రవేశపెట్టడం

జరిగింది. ఈ పథకం క్రింద రోజూ ఒక పూట సంపూర్ణ భోజనంతో పాటు పోషకాహార కిట్, పాలు, గుడ్డు అందజేస్తున్నాము.

(అధ్యక్షా, వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణప్లస్ మరియు వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్టుగా, సూచించినట్టుగా అంతకంటే ఎక్కువసార్లు మన రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసి తల్లులకు, పిల్లలకు ఆరోగ్యం బాగుండాలనే ఉద్దేశంతో సంక్షేమానికి పాటుపడుతుంది.)

35. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు సమీపంలో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు వై.ఎస్.ఆర్. ప్రారంభ ప్రాథమిక పాఠశాలలుగా పనిచేస్తాయి. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక పాఠశాలలో ప్రిపరేటరీ తరగతి, 1వ తరగతి మరియు 2వ తరగతి ఉంటాయి. ఇవి విద్యకు పునాదివేసే పాఠశాలలుగా పిలువబడుతున్నాయి.

ఆరోగ్య సంరక్షణ మరియు పోషకాహారం

36. కొవిడ్ అనంతర ప్రపంచంలో, ఆరోగ్య సంరక్షణను ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా మార్చాల్సిన అవసరం ఉంది. ఇది రాబోయే సంవత్సరాలలో ఆర్థిక వృద్ధిని వేగవంతం చేస్తుంది. ఈ విషయంలో, నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఆరోగ్య సంరక్షణ సంస్థలను ప్రాథమిక స్థాయి నుండి అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ స్థాయికి మార్చడంతోపాటు సౌకర్యాల భౌతిక స్థాయిని పెంచడం మాత్రమే కాకుండా, అవసరమైన పరికరాలు మరియు శిక్షణ పొందిన మానవ వనరులను సమకూర్చడంలో కూడా ఎంతో ఉపయోగపడుతుంది.

37. జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద 108-సేవలను, 104-సేవలను మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల వంటి ప్రాధాన్యతా కార్యక్రమాలను బలోపేతం చేయడంతో పాటు, ముఖ్యమైన పథకాల క్రింద తగిన కేటాయింపులు చేయబడ్డాయి. మా ప్రభుత్వం వ్యాధులు రాకుండా తీసుకునే ముందస్తు చర్యలలో భాగంగా మరియు ఆరోగ్య సంరక్షణ సేవలను పౌరుల ఇంటి వద్దకు **కుటుంబ వైద్యుల కార్యక్రమం** ద్వారా తీసుకు వెళుతోంది. అనారోగ్య సమయాలలో రోగులు ప్రయాణించాల్సిన అవసరం లేదని మరియు తదుపరి సంరక్షణపై మెరుగైన పర్యవేక్షణ ఉందని ఈ కార్యక్రమం నిర్ధారిస్తుంది. సాధారణ OP, అంటు వ్యాధులు కాని వ్యాధుల నిర్వహణ, ప్రసవానికి ముందు మరియు తరవాత సంరక్షణకై మరియు మంచాన ఉన్న రోగులకు ఇంటి వద్దకు వైద్యులు సేవలు అందిస్తారు. ఈ వైద్యులు 104-MMU వాహనాల ద్వారా 15 రోజులకు ఒకసారి డాక్టర్ వై.ఎస్.ఆర్. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను (విలేజ్ హెల్త్ క్లినిక్‌లను) సందర్శిస్తారు. ఈ ఆరోగ్య కేంద్రాలలో రోగులకు 14 రకాల లేబొరేటరీ పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉంచారు. ఇప్పటి వరకు, ఈ కార్యక్రమం కింద 54 లక్షల మందికి పైగా ప్రజలు తమ ఇంటి వద్ద వైద్య సేవలను పొందారు.

(కుటుంబ వైద్యుల కార్యక్రమం. ఇది Family Doctor Concept. All over the World this is an acknowledged and appreciated concept.

ప్రతి ఒక్కరికి ఇంచుమించుగా ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తారు. దీన్ని ఆంధ్ర రాష్ట్రమే కాదు, భారతదేశంలో కూడా ఎవ్వరూ ఊహించి ఉండరని మనం గర్వంగా చెప్పుకోవచ్చు.)

38. దాదాపు 1.41 కోట్ల కుటుంబాలను డాక్టర్ వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి తీసుకొచ్చింది. వ్యాధి గుర్తింపు, చికిత్స మరియు నివారణ విధానాలను 2,446 నుండి 3,255కి మా ప్రభుత్వం పెంచింది. మన రాష్ట్రంలోనే కాకుండా హైదరాబాద్, చెన్నై మరియు బెంగళూరు నగరాలలో కూడా 716 సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు పొందే విధంగా ఈ పథకాన్ని విస్తరించడం జరిగింది. **డాక్టర్ వై.ఎస్.ఆర్. ఆరోగ్య ఆసరా** క్రింద శస్త్రచికిత్స తర్వాత జీవనోపాధి నిమిత్తం నెలకు 5,000 రూపాయలు అందించబడుతుంది.

జగనన్న గోరుముద్ద

'ఆహార దోషము విజ్ఞాన నాశనమునకు మూలము' అని పెద్దలు చెప్పారు.

39. పిల్లలకు రుచికరమైన, బలవర్ధకమైన మరియు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించే విధంగా, మా ప్రభుత్వం రోజువారీ వంటకాల జాబితా మెరుగుపరచటం ద్వారా జనవరి 2020 నుండి మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పునరుద్ధరించింది. సిఫార్సు చేయబడిన రోజువారీ భత్యం (ఆర్.డి.ఎ.) కంటే కూడా ఎక్కువ పోషక విలువలతో కూడిన ఐదు గుడ్లు, మూడు వేరుశెనగ బెల్లం అచ్చులు మరియు 15 ఇతర రుచికరమైన ఆహార పదార్థాలు ప్రతీ వారం అందించబడుతున్నాయి. ఇవి సిఫార్సు చేయబడిన రోజువారీ భత్యం కంటే ఎక్కువ పోషక విలువలను కలిగి ఉంటాయి. మా ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన భోజనం అందించడానికి సంవత్సరానికి 1,000 కోట్ల రూపాయలను అదనంగా ఖర్చు చేస్తోంది.

(I am deviating from the speech. Once, we have to compare with the last Government, ఎందుకంటే వాళ్లు ఇంత వరకు మాట్లాడి సభ నుంచి బయటకు వెళ్లారు కాబట్టి తప్పదు. కనీసం వంట చేసే వాళ్లకు కూడా జీతాలు ఇవ్వకుండా వెళ్లిపోయారు. జీతాల బిల్లులు పెండింగ్, కోడి గుడ్డు కొనుగోలు బిల్లులు పెండింగ్, 2019నాటికి బిల్లులన్నీ పెండింగ్‌లో పెట్టి పోయారు. ఈరోజు ఏ విధంగా ఆహారం ఉందంటే, చాలా మంది గ్రామాల్లో అనుకుంటున్నారు. మన ఇండ్లల్లో కూడా ఉండనటువంటి నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు మధ్యాహ్న భోజన కార్యక్రమం క్రింద జగనన్న గోరుముద్ద పథకం ద్వారా అందిస్తున్నారు. అందుకు సంబంధించిన పర్యవేక్షణ, రెగ్యులర్ రివ్యూ గానీ not only nutritional value, even taste కూడా రెగ్యులర్‌గా గౌరవ ముఖ్యమంత్రి గారు మానిటర్ చేస్తున్నారు. ఇది సూక్ష్మమైన ఆలోచన. ఎందుకంటే ఉదాహరణకు చిక్కీల్లో శెనగపప్పు ఏ మోతాదులో ఉండాలనే వంటివన్నీ కూడా చాలా సూక్ష్మమైన ఆలోచన చేస్తే తప్ప వీలుపడదు. గత ప్రభుత్వ హయాంలో ఏమీ పట్టించుకోకపోగా బిల్లులు పెండింగ్‌లో పెట్టడమే కాకుండా పిల్లలకు ముక్కిపోయిన బియ్యంతో అన్నం వండి పెట్టిన దాఖలాలున్నాయి. మళ్లీ ఈరోజు వాళ్లే బడ్జెట్ బాగాలేదని కనీసం బడ్జెట్ ప్రసంగ పాఠం వినకుండానే చెబుతున్నారు. ఎంత ఆశ్చర్యమో చూడండి?

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): వారిది pre-occupied mind.

40. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆరోగ్యం, వైద్యం మరియు కుటుంబ సంక్షేమం కోసం 15,882 కోట్ల రూపాయలు కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

మహిళా సాధికారత

మహిళలు స్ఫూర్తి ప్రదాతలు;
అనుభవాలను జీవిత పాఠాలుగా మలిచే మణిపూసలు;
ప్రకృతికి మరో రూపాలు;
మహిళలు మహిలో నడయాడే ఆది పరాశక్తులు.

మా ప్రభుత్వ విధానంలో మహిళా సాధికారత ఒక ప్రధాన లక్షణం.

జగనన్న పాల వెలువ

41. మా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనంగా, మహిళా పాడి రైతులను ఏకీకృతం చేయడానికి అదేవిధంగా వై.ఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రాలతో సమానంగా మహిళా పాల సహకార సంఘాలను (ఎం.డి.ఎస్.ఎస్.) ప్రోత్సహించడానికి జగనన్న పాల వెల్లువ ప్రాజెక్టును అమలులోనికి తీసుకువచ్చింది. 17 జిల్లాలలో సుమారు 2.5 లక్షల మంది మహిళా పాడి రైతుల కోసం **జగనన్న పాల వెల్లువ ప్రాజెక్టును** అమలు చేయడం జరిగింది. దళారులను తొలగించి పాడి రైతుల నుండి నేరుగా సుమారు 561 లక్షల లీటర్ల పాలను కొనుగోలు చేసి 250 కోట్ల రూపాయలను నేరుగా వారి వారి బ్యాంకు ఖాతాలకు చెల్లించడం జరిగింది. ఈ విధానం వలన పాడి రైతులకు పాల నాణ్యతను బట్టి గతంలో లభించే ధర కంటే లీటరుకు 5 రూపాయల నుంచి 20 రూపాయల వరకు మెరుగైన ధర ఇప్పుడు లభిస్తోంది.

వై.ఎస్.ఆర్. ఆసరా

42. స్వయం సహాయక సంఘాలలోని గ్రామీణ మరియు పట్టణ పేద మహిళలకు ఏప్రిల్ 4, 2019 నాటికి బకాయి ఉన్న బ్యాంకు రుణాల మాఫీ కోసం మా ప్రభుత్వం **వై.ఎస్.ఆర్. ఆసరా పథకం** క్రింద 4 విడతలుగా చెల్లిస్తామని ప్రకటించడం జరిగింది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని 78.74 లక్షల స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు 3 విడతలుగా 19,137 కోట్ల రూపాయలను తిరిగి చెల్లించడం జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి **వై.ఎస్.ఆర్. ఆసరా పథకం** యొక్క 4వ విడత కోసం 6,700 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధ్యక్షా, ఇక్కడ కూడా 2014-2019 కాలంతో ఒకసారి పోల్చాలి. ఎందుకు పోల్చాలంటే వాళ్లు ఇంత వరకు చేసిన అల్లరి కోసం పోల్చక తప్పదు. గతంలో వాళ్ల మహిళలకు, అక్కచెల్లెమ్మలకు రుణమాఫీ చేస్తామన్నారు. చేశారా, అధ్యక్ష? ఎంత అన్యాయం చేశారు? ఏమి చేయకపోగా ఎన్నికలు సమీపిస్తుండంతో ఎన్నికలకు నెల ముందు పసుపు కుంకుమ పేరుతో మహిళలను వాళ్లు మోసం చేశారు. మన ప్రభుత్వం ఇప్పటికే మూడు విడతలుగా రూ.19,137 కోట్లు వై.ఎస్.ఆర్. ఆసరా పథకం

ద్వారా మహిళలకు చెల్లించడమే కాకుండా నాల్గవ విడత కోసం రూ.6,700కోట్లు కేటాయించడం జరిగింది. ఎంత వ్యత్యాసమో చూడండి. మార్చి 25వ తేదీ నుంచి ఏప్రిల్ 05వ తేదీ వరకు మూడవ విడత సొమ్మును వై.ఎస్.ఆర్. ఆసరా పథకం క్రింద రాష్ట్రంలోని మహిళలకు అందించడం జరుగుతుంది.)

వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ

43. సకాలంలో రుణాలను తిరిగి చెల్లించే సంస్కృతిని ప్రోత్సహించడానికి 3 లక్షల రూపాయల వరకు బ్యాంకు రుణాలను కలిగి ఉన్న అన్ని స్వయం సహాయక సంఘాలపై వడ్డీ భారాన్ని తగ్గించడానికి మా ప్రభుత్వం **వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ పథకాన్ని** అమలు చేస్తోంది. దీనికి గాను 2019 సంవత్సరం నుండి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలను కలుపుకొని స్వయం సహాయక సంఘాలకు చెందిన 1.02 కోట్ల మహిళలకు 3,615 కోట్ల రూపాయలు చెల్లించబడ్డాయి. ఈ చర్య మహిళా సాధికారత ప్రయత్నాలను బలోపేతం చేసి స్వయం సహాయక సంఘాలకు చెందిన పేద మహిళల ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను **వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ పథకం** కోసం 1,000 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

వై.ఎస్.ఆర్. చేయూత

44. ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, వెనుకబడిన తరగతుల మరియు అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల 25 లక్షల మంది మహిళలకు సంవత్సరానికి 18,750 రూపాయల చొప్పున గత నాలుగేళ్లలో 75,000 వేల రూపాయలను ఇవ్వడం జరిగింది. ఈ మొత్తాన్ని లబ్ధిదారులు తమ ఎంపిక ప్రకారం ప్రస్తుత జీవనోపాధి కార్యకలాపాలలోను లేదా కొత్త సంస్థల స్థాపనకు పెట్టుబడిగా పెట్టుకోవడంలోను ఉపయోగిస్తున్నారు. ఇప్పటి వరకు 26.7 లక్షల మంది మహిళా సభ్యులకు 3 విడతలుగా 14,129 కోట్ల రూపాయలను అందజేయడం జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను **వై.ఎస్.ఆర్. చేయూత పథకం** కోసం 5,000 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

45. మహిళలకు సహాయం అందించడం కోసం **'ఉజ్జావల'** మరియు **'స్వధార్ గృహ పథకం'** క్రింద నడిచే గృహాలు, వన్ స్టాప్ సెంటర్‌లు, మహిళా ఉద్యోగినిల వసతి గృహాలు, సేవా గృహములు, ఉచితంగా పనిచేసే మహిళా హెల్ప్‌లైన్ నెంబర్లు పనిచేస్తున్నాయి. సమీకృత మహిళా సాధికారత కార్యక్రమం అమలును పర్యవేక్షించేందుకు **మిషన్ శక్తి పథకం** క్రింద రాష్ట్ర కమిటీని మా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది.

46. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను **మహిళా అభివృద్ధి మరియు పిల్లల సంక్షేమం** కోసం 3,951 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(ఈ మాటలు అన్నది మన మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె.అబ్దుల్ కలాం గారు.

'వెలుగుతున్న దీపమే మరిన్ని దీపాలను వెలిగించగలదు;

నేర్చుకున్నవారే దాన్ని ఇతరులకు నేర్పించగలరు' అన్న వాస్తవాన్ని గుర్తించిన ప్రభుత్వం,
మా ప్రభుత్వం.

అయితే, ఇక్కడ అసలు కొన్ని మనం నేర్చుకోవాల్సినవి ఉన్నాయి. విద్య విద్యకు సంబంధించిన ఇంపార్టెన్స్. చాలా మంది అమెరికా దేశానికి వెళ్లి ఉండొచ్చు. In fact study tours కు పోవాలి. అమెరికా దేశంలో beautiful Universities ఉన్నాయి. ఉదాహరణకు హార్వార్డ్, స్టాన్‌ఫోర్డ్, డ్యూక్, మాసాచుసెట్స్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ వంటి పేరుగాంచిన విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. గత రెండు వందల సంవత్సరాలుగా అమెరికా దేశం ఉన్నత చదువుల మీద ఎంత పెట్టుబడి పెట్టిందనే విషయం తెలుస్తుంది. ఆయా విశ్వవిద్యాలయాల్లో గొప్ప గొప్ప చదువులు చదువుతున్న వాళ్లున్నారు. ప్రపంచంలో ఎక్కడైనా చూసుకోండి టాప్ టెన్ యూనివర్సిటీలలో జనరల్‌గా అవే ఉంటాయి. Very few other places like Europe తప్పితే జనరల్‌గా అమెరికా దేశంలోని విశ్వవిద్యాలయాలే మొదటి పది స్థానాల్లో పేరు గాంచి ఉంటాయి. దానివల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న bright students అందరూ అమెరికా దేశానికి ఉన్నత చదువుల నిమిత్తం వెళ్లిపోతారు. వెళ్లిపోయిన తరవాత సగభాగం అక్కడ ఉండిపోయినా కూడా రేపొద్దున పైచదువులు చదివిన వాళ్లే సైంటిస్ట్‌లు, పెద్ద ఇంజనీర్లు, ఆపై చదువులు చదివిన వాళ్లే గొప్ప గొప్ప మేనేజ్‌మెంట్ ఎక్స్‌పర్ట్స్ అయిపోయి పెద్ద పెద్ద కంపెనీలకు వాళ్లే మేనేజ్‌మెంట్ హెడ్స్ అవుతున్నారు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా కూడా టాలెంట్ అనేది, శక్తి అనేది అమెరికా దేశంలో చేరిపోతుంది. ఎందుకు 200 సంవత్సరాలకు పైగా that is the amount of money and effort that they have invested into education. ఉదాహరణకు థామస్ జెఫెర్సన్ గారు 77 సంవత్సరాలకు తాను రిటైర్ అయిన తరవాత అంటే రాష్ట్రపతిగా రిటైర్ అయిన తరవాత వారు ఒక యూనివర్సిటీని స్థాపించారు. అదే వర్జీనియా యూనివర్సిటీ. అంటే దీన్ని మనం ఒక ఉదాహరణగా తీసుకుని ఆ భావాన్ని మన రాష్ట్రం ఈరోజు అమలు పరుస్తుందని మీకందరికి తెలియజేస్తున్నాను.)

(సభ్యులు బల్లలు చరిచారు)

విద్య

'అభ్యాసం సృజనాత్మకతను ఇస్తుంది,
సృజనాత్మకత ఆలోచనకు దారి తీస్తుంది,
ఆలోచన జ్ఞానాన్ని అందిస్తుంది,
జ్ఞానం నిన్ను గొప్పవానిగా చేస్తుంది'

\- ఏ.పి.జె. అబ్దుల్ కలాం

'వెలుగుతున్న దీపమే మరిన్ని దీపాలను వెలిగించగలదు;
నేర్చుకున్నవారే దాన్ని ఇతరులకు నేర్పించగలరు' అన్న వాస్తవాన్ని గుర్తించిన ప్రభుత్వం,
మా ప్రభుత్వం.

47. మన ప్రభుత్వం **మన బడి నాడు–నేడు, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న అమ్మ ఒడి,** పాఠ్యాంశ సంస్కరణలు, మరుగుదొడ్ల నిర్వహణ నిధి (టి.ఎమ్.ఎఫ్), పాఠశాల నిర్వహణ నిధి (ఎస్.ఎమ్.ఎఫ్) మరియు సమీకృత పాఠ్యాంశ, పరిపాలన సంస్కరణల వంటి కార్యక్రమాలను మరియు విధి–విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా పాఠశాల విద్యలో పరివర్తన యుగానికి నాంది పలికింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యను మెరుగుపరచి మన విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీపడేలా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం.

48. ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా నిర్దిష్టమైన తరగతి అభ్యాస ఫలితాలను నిర్ధారించడానికి గాను డిజిటల్ కంటెంట్‌ను ఉపయోగించి మిశ్రమ అభ్యాసాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించడం జరిగింది. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక దృశ్య మాధ్యమ తరగతులు మరియు విద్యా పునాదిని వేసే ప్రాథమిక పాఠశాలలో **స్మార్ట్ టీవీ గదులు** నిర్మించేందుకు ప్రభుత్వం తన ఆమోదం తెలిపింది. మా ప్రభుత్వం ఉపాధ్యాయులకు 60,000 ట్యాబ్‌లను, కేంద్ర మాధ్యమిక విద్యా బోర్డు (సి.బి.ఎస్.ఇ.) సూచించిన విధానంలో 2024–25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే ప్రస్తుత 8వ తరగతి విద్యార్థులకు 4.6 లక్షల ట్యాబ్‌లను పంపిణీ చేసింది.

(విదేశీ విద్య గురించి మనం ఒకసారి చెప్పుకోవాలి. గతంలో విదేశీ విద్య క్రింద ఎక్కడెక్కడో ఇతర దేశాలకు పంపే పరిస్థితి ఉండేది. యూనివర్సిటీల పేర్లు కూడా కనీసం విని ఉండం. కేవలం సిఫార్సుల ద్వారా విదేశీ విద్య స్కీమ్ ఉండేది. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టి సారించి ఆ స్కీమ్‌ను సవరించి Top Universities in the World క్రిందకు మార్చడం జరిగింది. విద్యార్థి ఎక్కడైనా చదువుకో, ఫలానా మొత్తాన్ని తీసుకునేట్టుగా స్కీమ్‌ను గత ప్రభుత్వ హయాంలో మార్చారు. కానీ ఇప్పుడు టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత చదువులు చదువుకునే అవకాశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు కల్పించారు. అంటే ఆలోచన విధానంలో మార్పును గమనించాలి.)

(సభ్యులు బల్లలు చరిచారు).

జగనన్న అమ్మ ఒడి

49. వినూత్నమైన, విశిష్టమైన **జగనన్న అమ్మ ఒడి** కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా పేదరికం విద్యకు అడ్డంకిగా మారకుండా హాజరు శాతం తగ్గకుండా మా ప్రభుత్వం చూస్తున్నది. ఈ పథకం క్రింద, 2019–20 ఆర్థిక సంవత్సరం నుండి 44 లక్షల 50 వేల మంది తల్లులకు మరియు 84 లక్షల మంది పిల్లలకు ప్రయోజనం చేకూర్చేందుకు ఏటా సుమారు 19,618 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతూ ఉంది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను **జగనన్న అమ్మ ఒడి పథకం** కోసం 6,500 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

50. అదేవిధంగా, **మన బడి నాడు–నేడు** కార్యక్రమం క్రింద, 15,715 పాఠశాలలలో అదనపు తరగతి గదులు, సురక్షిత త్రాగునీరు, పెద్ద మరియు చిన్న చిన్న మరమ్మతు పనులు, మరుగుదొడ్ల

నిర్వహణ, విద్యుద్దీకరణ, పెయింటింగ్, ఫర్నిచర్, గ్రీన్ బోర్డులు, ఇంగ్లీషు ల్యాబ్‌లు మరియు వంట శాలలు అనే 10 మౌలిక సదుపాయాలు ఆధునీకరించబడ్డాయి. ఈ కార్యక్రమము క్రింద మొదటి మరియు రెండవ దశలలో మొత్తము 22,344 పాఠశాలలలో పనులు చేపట్టబడ్డాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను **మన బడి నాడు-నేడు కార్యక్రమం** కోసం 3,500 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

జగనన్న విద్యా కానుక

51. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగుపరచడానికి మరియు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, యూనిఫామ్‌లు, బూట్లు, సాక్స్‌లు, పాఠ్య పుస్తకములు, వర్క్ బుక్‌లు, స్కూల్ బెల్ట్ మరియు మాస్కుల సెట్‌లతో కూడిన **'టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్'** ను విద్యార్థి కిట్‌ల రూపంలో ప్రభుత్వం అందిస్తూ ఉంది. ఈ పథకం క్రింద 47.4లక్షల మంది పిల్లలకు లబ్ధి చేకూర్చేందుకుగాను మా ప్రభుత్వం ఇప్పటివరకు 2,368 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను **జగనన్న విద్యా కానుక పథకం** కోసం 560 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధ్యక్షా, స్వామి వివేకానంద గారి గురించి ఎవరికి కూడా ఇంట్రడక్షన్ అవసరం లేదు. గొప్ప అరిస్టోక్రాటిక్ బెంగాలీ కుటుంబంలో జన్మించిన తరవాత తాను మొట్టమొదటిసారిగా మన Parliament of religions 1893లో షికాగోలో జరిగిన సందర్భంగా తాను అడ్రస్ చేసిన విధానం గొప్పగా ఉండేది. సిస్టర్స్ అండ్ బ్రదర్స్ ఆఫ్ అమెరికా అని అడ్రస్ చేసి హిందూయిజం అనే ఒక రెలిజియన్‌ను ప్రపంచానికి గొప్ప స్థాయిలో ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. అప్పటికి ఇంకా భారతదేశం అంటే snake charmers అనుకునే టైమ్‌లో ఇది కాదు మన కల్చర్‌ని ప్రపంచానికంతా చాటి చెప్పిన మనిషి.స్వామి వివేకానంద. ఆయన ఎక్కువ శాతం యువతకు సంబంధించి వ్రాసిన రైటింగ్స్ గానీ, తాను ఇచ్చిన స్పీచెస్ గానీ యువతకు బాగా ఉపయోగపడుతున్నాయి. అందుకే వారు ఉపన్యాసాలను నేషనల్ యూత్ డేగా మనం సెలబ్రెట్ చేసుకుంటున్నాం. వారి వ్రాసిన రైటింగ్స్‌లో కొన్ని బాగా ప్రాముఖ్యత సంతరించుకున్నాయి.ఉదాహరణకు ""Arise and awake don't stop till you reach the goal." ఇంకొకటి "In a day, when you don't come across any problems – you can be sure that you are traveling the wrong path" ఇబ్బందులు కల్గినాయని మనం ఎన్నోసార్లు అనుకుంటాం.

స్వామి వివేకానంద గారు ఎక్కడా మనకు ఇబ్బంది కల్గలేదంటే, మనం తప్పు దారిలో పోతున్నాం, కరెక్టు దారిలో పోయినప్పుడు ఇబ్బందులు ఉండనే ఉంటాయి, దాన్ని సాధించేదే మన కర్తవ్యం అని చెప్పారు. వారి మాటలకు తగ్గట్టుగానే మన ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు అదే విధానాన్ని అవలంబిస్తున్నారు. మనం అనుసరిస్తుండేది అదే విధానం.)

(సభ్యులు బల్లలు చరిచారు)

జగనన్న విద్యా దీవెన మరియు జగనన్న వసతి దీవెన

విద్య మాత్రమే మానవాళికి జీవనాడి. విద్య వలన ఆత్మ విశ్వాసం మెరుగుపడుతుంది.
ఇది మన సొంతమైతే మహోన్నత విజయాలకు దారితీస్తుంది అన్నారు.
– స్వామి వివేకానంద

52. పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., ఇంజినీరింగ్, మెడికల్, డిగ్రీ మరియు ఉన్నత కోర్సులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించే **జగనన్న విద్యా దీవెన పథకా**న్ని మా ప్రభుత్వం అమలు చేస్తోంది. **జగనన్న వసతి దీవెన పథకం** క్రింద ఉన్నత విద్యలో స్థూల హాజరు నమోదు నిష్పత్తిని మెరుగుపరిచే లక్ష్యంతో విద్యార్థుల ఆహారం మరియు వసతి గృహాల ఖర్చులను భరిస్తుంది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, అల్పసంఖ్యాక వర్గాలు, కాపు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, దివ్యాంగుల వర్గాల విద్యార్థులందరికీ ఈ పథకాలను అమలు చేస్తున్నాము. 2019 సంవత్సరం నుండి మా ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన పథకం క్రింద 9,249 కోట్ల రూపాయలను రీయింబర్స్‌మెంట్ చేయడం జరిగింది. జగనన్న వసతి దీవెన పథకం క్రింద 3,366 కోట్ల రూపాయలను పంపిణీ చేయడం జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి **జగనన్న విద్యా దీవెన పథకం**నకు 2,841 కోట్ల రూపాయలను మరియు **జగనన్న వసతి దీవెన పథకం**నకు 2,200 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

53. 2023-24 ఆర్థిక సంవత్సరానికి **పాఠశాల విద్య** కోసం 29,690 కోట్ల రూపాయల మరియు **ఉన్నత విద్య** కోసం 2,064 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(విద్యా శాఖ మంత్రి గారూ, మీరు నవ్వడం లేదండి)

(సభలో నవ్వులు)

గ్రామీణాభివృద్ధి

'భారత దేశ ఆత్మ గ్రామాలలో నివసిస్తుంది'.

- మహాత్మా గాంధీ

(మహాత్మా గాంధీ గారి గురించి no introduction is required.)

54. మా ప్రభుత్వం సుస్థిరమైన జీవనోపాధిని కల్పించడానికి మరియు గ్రామీణ ప్రాంతాలలో శాశ్వతమైన ఆస్తులను సృష్టించడానికి 16 ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ **మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కల్పనా హామీ పథకం** (M.G.N.R.E.G.S.) ను అమలు చేస్తోంది. ఈ ఆస్తులలో 10,917 గ్రామ సచివాలయ భవనాలు, 10,243 వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసే నిర్మాణాలు, 8,320 భారత్ నిర్మాణ సేవా కేంద్రాలు, ఎక్కువ మోతాదులో పాల శీతలీకరణ చేసే 3,734 పాల శీతలీకరణ యూనిట్లు మరియు నీటి సంరక్షణా కట్టడాలు ఉన్నాయి. డిసెంబర్ 2022 నాటికి ఈ

రంగంలో సుమారుగా 18.39 కోట్ల పని దినాలు కల్పించబడ్డాయి. అంతేగాక 98 శాతం చెల్లింపులు 15 రోజులలోపు చేయబడ్డాయి.

55. ఉచితంగా బోరు బావులు త్రవ్వి పంపుసెట్లను ఏర్పాటు చేస్తూ, తద్వారా సాగుయోగ్యమైన భూములకు నీటిపారుదల సౌకర్యాన్ని పెంచేవిధంగా గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు సన్న, చిన్నకారు రైతుల కోసం **వై.ఎస్.ఆర్. జలకళ** కార్యక్రమాన్ని సెప్టెంబర్ 28, 2020 న ప్రారంభించారు. ఇప్పటి వరకు 17,047 బోరు బావులు త్రవ్వడం జరిగింది.

56. మా ప్రభుత్వం కుళాయి కనెక్షన్ల ద్వారా సుమారు 65 లక్షల ఇళ్లకు సురక్షిత మంచినీటిని అందించింది. జగనన్న కొత్త హౌసింగ్ కాలనీలతో సహా 2024 సంవత్సరం నాటికి రాష్ట్రంలోని అన్ని కుటుంబాలు నీటి క్రిందకు తీసుకురాబడతాయి.

57. మా ప్రభుత్వం 250 మరియు అంతకంటే ఎక్కువ జనాభా ఉండి రహదారుల అనుసంధానం లేని అన్ని నివాసాలకు అనుసంధానించడానికి **'ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారి ప్రాజెక్టు'** ను అమలు చేస్తోంది. ఇప్పటి వరకు 1,737 కి.మీ. రహదారుల పొడవుతో సుమారు 1,198 ఆవాసాలు ఈ ప్రాజెక్టు క్రింద అనుసంధానం చేయబడ్డాయి. 2023-24 ఆర్థిక సంIIలో 3,692 కి.మీ. రహదారి పొడవుతో అదనంగా 2,461 ఆవాసాలను కలుపుటకు ఈ ప్రాజెక్టు క్రింద ప్రణాళిక చేయబడింది. ప్రయోజనకరమై ఈ రహదారుల అనుసంధానం వలన మార్కెట్ మెరుగుపడి రోజువారీ వేతనాల పెరుగుదలకు దారితీసింది.

58. 2023-24 ఆర్థిక సంవత్సరానికి **పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధికి** 15,873 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

పట్టణ అభివృద్ధి

59. 11వ-సుస్థిర అభివృద్ధి లక్ష్యం యొక్క ముఖ్య ఉద్దేశ్యం సుస్థిర నగరాలు మరియు సమాజాల అభివృద్ధి. చక్కగా నిర్వహించబడుతున్న పట్టణ అభివృద్ధి మరియు పౌర కేంద్రీకృత సేవలను అందించడం యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తూ, **వార్డు సచివాలయం మరియు వార్డు వాలంటీర్ వ్యవస్థల** ద్వారా 123 పట్టణ స్థానిక సంస్థలన్నింటిలోను పట్టణ స్థాయి సేవలు అన్నీ జవాబుదారీగా, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా అందించడానికి మా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది.

60. మంగళగిరి, తాడేపల్లి పురపాలక ప్రాంతాలలో మౌలిక వసతులు, సేవలను మెరుగుపరిచి నమూనా పట్టణాలుగా ఉండేటట్లుగా మా ప్రభుత్వం అభివృద్ధి చేస్తూ ఉన్నది. అదే సమయంలో, ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలలో పురపాలక పాఠశాలల పరివర్తన పథకాన్ని అమలు చేస్తోంది. పురపాలక ప్రాంతాలలో ఉన్న ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం మరియు వ్యర్థాలను పారవేయడం, పరిసరాల గాలి నాణ్యత మరియు త్రాగు నీటిని మెరుగుపరచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తగిన శ్రద్ధ తీసుకుంటోంది.

61. ఇటీవల జరిగిన ప్రపంచ పెట్టుబడుదారుల సదస్సు తర్వాత, విశాఖపట్నంలో మార్చి 28 మరియు 29 తేదీలలో ఫైనాన్స్ ట్రాక్ క్రింద జి-20 మౌలిక వసతులను ఏర్పాటు చేసే వర్కింగ్ గ్రూప్ సమావేశాన్ని నిర్వహించేందుకు మా ప్రభుత్వం సిద్ధమవుతోంది. రోడ్లు వేయడం, ఫుట్‌పాత్‌ల పునరుద్ధరణ, కొత్త బీచ్ స్ట్రెచ్‌ల అభివృద్ధి మరియు బీచ్‌లను పరిశుభ్రం చేయడం ద్వారా విశాఖపట్నంలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచబడ్డాయి. మౌలిక వసతులను ఒక ఆస్తి విలువగా అభివృద్ధి చేయడం, నాణ్యమైన మౌలిక సదుపాయాల మదుపును ప్రోత్సహించడం, ఇన్‌ఫ్రా-టెక్, మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం మదుపు కొరకు ఆర్థిక వనరులను సమీకరించే వినూత్న సాధనాలను గుర్తించడం వంటి వివిధ అంశాలలో నిమగ్నమవ్వడానికి జి-20 సమావేశం మాకు మరో అవకాశాన్ని అందిస్తుంది.

62. 2023-24 ఆర్థిక సంవత్సరానికి **పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధికి** 9,381 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ

మనం పనిచేస్తున్న విధానానికి;
అదే పనిని చేయగల సామర్థ్యానికి గల తేడాను అధిగమించగలిగితే,
ప్రపంచంలో ఉన్న ఎన్నో సమస్యలను పరిష్కరించగలము.
- మహాత్మా గాంధీ

(మహాత్మా గాంధీ గారు చెప్పిన మాటలు. జనరల్‌గా నైపుణ్యం అంటే ఏదైన మనం ఒక విధానం ప్రకారం పనిచేస్తుంటాం. కానీ ఆ పనినే నైపుణ్యం ద్వారా చేయగలిగితే ఎంతో efficiency పెరుగుతుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడింది. భారతదేశంలో గుర్తించబడింది. అయితే మన భారత దేశంలో కూడా చాలా భాగం నైపుణ్యం అభివృద్ధి చేసేందుకు ఎక్కువ శ్రద్ధ పెట్టిన రాష్ట్రాల్లో మన రాష్ట్రం కూడా ఒకటి అని చెప్పుకోవచ్చు.)

63. నేటి పోటీ ప్రపంచంలో యువత అభివృద్ధి చెందాలంటే సరైన నైపుణ్యాలు మరియు సామర్థ్యాలు ఎంతో అవసరం. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా రాష్ట్రానికి **క్యాస్కేడింగ్ స్కిల్ ఎకోసిస్టమ్ మోడల్‌**ను రూపొందించారు. ఈ వ్యవస్థలో రాష్ట్ర స్థాయిలో నైపుణ్య విశ్వవిద్యాలయం, జిల్లా స్థాయిలో నైపుణ్య కళాశాలలు మరియు నియోజకవర్గ స్థాయిలో నైపుణ్య కేంద్రాలు ఉంటాయి. ఇవి అభ్యర్థులకు ఆచరణాత్మక నైపుణ్యాలు మరియు ప్రత్యేకతలను అందించడంలో భాగస్వాములుగా ఉంటూ, పాఠ్యాంశాలను రూపొందించడం, నిర్వహించడం మరియు ఉద్యోగ అవకాశాలను అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు 21 జిల్లాలలో 21 నైపుణ్య కళాశాలలు, 175 అసెంబ్లీ నియోజక వర్గాలలో

192 నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఆరోగ్య సంరక్షణ, ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, ఔషధ తదితర రంగాలలో 50,000 కంటే ఎక్కువ మంది అభ్యర్థులకు నైపుణ్యాన్ని కల్పించడం కోసం ఏటా ప్రణాళికలు రూపొందించడం జరిగింది.

(క్యాస్కేడింగ్ స్కిల్ ఎకోసిస్టమ్ అంటే అసెంబ్లీ స్థాయిలో ఒక స్కిల్ హబ్, జిల్లా స్థాయిలో స్కిల్ కాలేజీ అండ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, రాష్ట్ర స్థాయిలో స్కిల్ యూనివర్సిటీలు. ఇవి క్యాస్కేడింగ్ స్కిల్ ఎకోసిస్టమ్ క్రిందకు వస్తాయి. ఈ డిజైన్ గౌరవ ముఖ్యమంత్రి గారిది.)

64. పారిశ్రామిక విలువల పెంపుదల కోసం నైపుణ్యాలను బలోపేతం చేసే కార్యక్రమం (STRIVE) క్రింద పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐ.టి.ఐ.) లలో నైపుణ్యాభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలను కూడా మా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. అల్ప సంఖ్యాక వర్గాల వారి కోసం రెండు కొత్త పారిశ్రామిక శిక్షణా సంస్థలను ఆదోని మరియు రాయచోటిలలో స్థాపించబోతున్నాము. 18 రకాల నైపుణ్యాలలో ద్వంద్వ శిక్షణా విధానాన్ని నిర్వహించుకోవడానికి 81 పారిశ్రామిక శిక్షణా సంస్థలు మరియు 154 మంది విభిన్న రంగాలకు చెందిన పారిశ్రామిక భాగస్వాముల మధ్య అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. ఈ ఒప్పందాల వలన విద్యార్థులు తమ శిక్షణా కాలవ్యవధిలో సగం కాలాన్ని పరిశ్రమలలో ఉద్యోగ శిక్షణ పొందేందుకు వెచ్చించడం వలన విద్యార్థులు తమ ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోగలుగుతారు.

65. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను **నైపుణ్యాభివృద్ధికి** 1,166 కోట్లరూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

యువజన అభివృద్ధి, పర్యాటకం మరియు సంస్కృతి

'ఒక దేశం యొక్క యువత తమ భావితరాలకు నిర్ణేతలు'.

– బెంజమిన్ డిస్రేలీ

(ఈ మాటలు అన్నది బెంజమిన్ డిస్రేలీ గారు. ఆయన బ్రిటీష్ పొలిటీషియన్ and also Writer. He served as Prime Minister of United Kingdom. 19వ శతాబ్దంలో వారు యునైటెడ్ కింగ్‌డమ్‌కు Prime Ministerగా పనిచేశారు. ఆయన కన్జర్వేటివ్ పార్టీకి చెందిన వారు. అయితే he was Champion of Social Reform, Public Health and Education. మనం ఎందుకు వారిని ప్రత్యేకంగా తీసుకున్నామంటే బెంజమిన్ డిస్రేలీ గారు Public Health, Education and Social Reform వంటి మూడు అంశాలను తీసుకున్నట్లైతే he was one of the most renowned politician in the world have seen. ఈరోజుకు కూడా United Kingdom లో గానీ ప్రపంచంలో గానీ బెంజమిన్ డిస్రేలీ గారిని గొప్ప స్టేట్స్‌మన్‌గా గుర్తిస్తారు. ఆయన కూడా Social Reform, Public Health and Educationలో నిష్ణాతులు. మన రాష్ట్ర ప్రభుత్వం ఏ విషయాల మీద ఫోకస్ చేస్తున్నదో ఆ విషయాల్లో ఆయన బాగా ప్రసిద్ధిగాంచారు. ఆయన ఎన్నో పుస్తకాలు వ్రాశారు. ఈరోజుకు కూడా వారు వ్రాసిన పుస్తకాలను అందరూ రెఫర్ చేస్తుంటారు.)

66. మా ప్రభుత్వం చక్కని క్రీడా సౌకర్యాలను కల్పించడం ద్వారా మన రాష్ట్ర యువతను దేశంలోనే అత్యంత ఆరోగ్యకరంగా, సంతోషకరంగా మరియు పరిపూర్ణంగా అభివృద్ధి చెందిన వ్యక్తులుగా రూపొందించాలని భావిస్తోంది. ప్రభుత్వం 39 క్రీడా వికాస కేంద్రాలకు సంబంధించిన పనులను పూర్తి చేయగా 67 కేంద్రాలకు సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయని గౌరవ సభకు తెలియజేసుకుంటున్నాను.

67. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు క్రీడల కోటా క్రింద, రాష్ట్ర ప్రభుత్వ వైద్య విద్య, దంత వైద్య విద్య, ఇంజనీరింగ్ మొదలైన వృత్తిపరమైన కోర్సుల ప్రవేశాలలోను, ఇంకా రాష్ట్ర ప్రభుత్వ మరియు ప్రభుత్వ రంగ సంస్థలలోని నియామకాలలోను మా ప్రభుత్వం రిజర్వేషన్‌ను అమలు చేస్తోంది.

68. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలకమైన అభివృద్ధి చోదక శక్తి అయిన పర్యాటక రంగాన్ని మా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో మౌలిక సదుపాయాలైన థీమ్ పార్కులు, వినోద ఉద్యానవనాలు, పర్యాటక సౌకర్యాలు, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో వసతి సదుపాయాలు, హోటళ్లు మొదలైన వాటిని అభివృద్ధి చేయడం ద్వారా మన రాష్ట్రాన్ని ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా మార్చడం ఆంధ్రప్రదేశ్ టూరిజం పాలసీ 2020–2025 యొక్క లక్ష్యం. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి మా ప్రభుత్వం చేసే ప్రయత్నాలకు ఇటీవల మన రాష్ట్రంలో జరిగిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సుకు లభించిన విశేష స్పందనే నిదర్శనం. మన రాష్ట్ర పర్యాటక రంగంలో సుమారు 22,000 కోట్ల రూపాయల పెట్టుబడితో 181 అవగాహన ఒప్పందాలు కుదిరాయి.

69. విజయవాడలోని స్వరాజ్ మైదానంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్మృతి చిహ్నంగా స్మృతి వనాన్ని నిర్మిస్తోంది. ఇందులో ప్రతిష్ఠాత్మకంగా 125 అడుగుల అంబేద్కర్ గారి కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టింది. ఈ స్మృతి వనంలో 2 వేల మంది కూర్చోగల ఒక ఆడిటోరియం, 500 మంది కూర్చోగల ఒక ఓపెన్ థియేటర్ మరియు ఒక ధ్యాన మందిరం కూడా ఉంటాయి.

(ఇది ముఖ్యమైన అంశం, అధ్యక్ష.)

70. మన రాష్ట్రం యొక్క గొప్ప వారసత్వం మరియు సంస్కృతిపై అవగాహన కల్పించడం మరియు ప్రచారం చేయడం మా ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రయత్నంలో, రాష్ట్రంలోని మ్యూజియం సందర్శకులకు సుసంపన్నమైన అనుభవాన్ని అందించడానికి అధునాతన డిజిటల్ ఇంటరాక్టివ్ డిస్‌ప్లే టెక్నాలజీలు, వర్చువల్ రియాలిటీ, ప్రేక్షకులను ప్రత్యక్షంగా లీనంచేసే ప్రదర్శనల వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. విజయవాడలోని బాపు మ్యూజియంలోను మరియు కొండపల్లి కోటలోను అమలు చేయడం జరిగింది. ఈ అధునాతన డిజిటల్ టెక్నాలజీలను ఏలూరు మరియు అనంతపురం మ్యూజియంలలో కూడా ఇప్పుడు అమలు చేయనున్నాము.

71. 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను **యువజన అభివృద్ధి, పర్యాటకం మరియు సంస్కృతి** శాఖ కోసం 291 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

సి. సామాజిక భద్రత

'న్యాయమైన సమాజం అంటే, దానిపట్ల గౌరవం పెరగటం మరియు దిక్కార భావం తగ్గటం. ఇది కరుణ గల సమాజ నిర్మాణంలో మాత్రమే సాధ్యం'.

- డాక్టర్‌బి.ఆర్. అంబేద్కర్

(ఇది కరుణ గల సమాజ నిర్మాణంలో మాత్రమే సాధ్యం అని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు చెప్పిన మాటలు, అధ్యక్ష. No one needs any introduction about Dr. B.R.Ambedkar garu.)

72. సాంఘిక సంక్షేమంలో ప్రభుత్వ చొరవ అనేది జీవనోపాధిని రక్షిస్తూ మరియు సామాజిక-ఆర్థిక అభ్యున్నతికి సహాయాన్ని అందిస్తూ ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుంది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో సామాజిక భద్రత మరియు సంక్షేమంపై పెట్టిన ప్రభుత్వం యొక్క మొత్తం వ్యయం శాతం 4.7 మాత్రమే. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరం నాటికి గణనీయంగా పెరిగి 13 శాతంగా ఉందని గౌరవ సభకు తెలియజేసుకుంటున్నాను. మా ప్రభుత్వం సామాజిక భద్రతా విధానాల ప్రయోజనకరమైన ప్రభావాన్ని పరిశీలిస్తే, మా ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో కూడా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు మరియు అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన లబ్ధిదారులకు అందజేసే అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని గౌరవ సభకు తెలియజేసుకుంటున్నాను. ఈ సంక్షేమ పథకాలన్నింటినీ ఆయా సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా అమలు చేస్తున్నాము.

73. రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, వెనుకబడిన తరగతుల, అల్ప సంఖ్యాక వర్గాల, కాపు మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారి పరిపూర్ణ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి మా ప్రభుత్వం వెనుకబడిన తరగతి వర్గాలకు 56 కార్పొరేషన్లు, షెడ్యూల్డ్ కులాలలకు చెందిన వారికి 3 కార్పొరేషన్లు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారికి 1 కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది.

74. **అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం**

అల్పసంఖ్యాక వర్గాల అవసరాలను తీర్చడానికి తగిన కేటాయింపులు జరిగేలా మా ప్రభుత్వం మైనార్టీ కాంపోనెంట్‌ను అమలు చేస్తుంది. మా ప్రభుత్వం నెలకు **మౌజన్‌లకు** 5,000 రూపాయలు, **ఇమామ్‌లకు** 10,000 రూపాయలు, **పాస్టర్లకు** 5,000 రూపాయలను గౌరవ వేతనంగా చెల్లిస్తుంది. ఈ వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు వివాహ ఖర్చుల కోసం ప్రభుత్వం **వై.ఎస్.ఆర్. షాదీ తోఫాను** అమలు చేస్తోంది. హజ్ యాత్రికులు మరియు జెరూసలేం యాత్రికుల ప్రయాణ ఖర్చులకు మా ప్రభుత్వం ఆర్థిక సహాయం కూడా అందిస్తోంది.

వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక

75. ప్రమాణ స్వీకారం చేసిన నాడే గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు చేసిన మొదటి నిర్ణయం ద్వారా అంతకుముందు సమారు 5 సంవత్సరాలపాటు 1,000 రూపాయలుగా ఉన్న పింఛను మొత్తాన్ని 2,250 రూపాయలకు పెంచడం ద్వారా పింఛనుదారులు గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేటట్లు చేయడం, మేనిఫెస్టోలో చెప్పిన హామీకి అనుగుణంగా, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేటగిరీలలోని 64.45 లక్షల మంది పింఛనుదారులకు జనవరి 1, 2023 నుండి ప్రభుత్వం వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుకను నెలకు 2,750 రూపాయలకు పెంచింది. మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా మున్ముందు ఈ పింఛన్‌ను 3,000 రూపాయలకు పెంచడానికి మేము కట్టుబడి ఉన్నాము. 2023-24 ఆర్థిక సంవత్సరానికి **వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక** కోసం 21,434 కోట్ల రూపాయలు కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు. అంతేనా applause... మళ్లీ సభ్యులు గట్టిగా బల్లలు చరిచారు.)

వై.ఎస్.ఆర్. కాపు నేస్తం

76. మా ప్రభుత్వం ఇప్పటి వరకు కాపు, బలిజ, తెలగ మరియు ఒంటరి వర్గాలకు చెందిన 45 నుండి 60 సంllల మధ్య వయస్సు గల మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం **వై.ఎస్.ఆర్. కాపు నేస్తం పథకం** క్రింద ఇప్పటి వరకు 1,997 కోట్ల రూపాయల సహాయం అందించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కూడా అర్హులైన మహిళా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 15,000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో **వై.ఎస్.ఆర్. కాపు నేస్తం** కోసం 550 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

వై.ఎస్.ఆర్. బీమా

77. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలలో కుటుంబాన్ని పోషించే వ్యక్తికి సహజ లేదా ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు బీమా రక్షణను అందించడానికి గౌరవనీయ ముఖ్యమంత్రి గారు జూలై 1, 2021 న **వై.ఎస్.ఆర్. బీమా పథకాన్ని** ప్రారంభించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన 1.21 కోట్ల మంది ఈ పథకం క్రింద నమోదు చేసుకున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో **వై.ఎస్.ఆర్.బీమా** కోసం 372 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

వై.ఎస్.ఆర్. ఈ.బి.సి. నేస్తం

78. ఆర్థికంగా వెనుకబడిన కులాలకు చెందిన మహిళలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి వారి స్వయం ఉపాధికి మార్గాలు కల్పించడం కోసం, మా ప్రభుత్వం 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు సంవత్సరానికి 15,000 రూపాయలు అందచేస్తున్నాము. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను **వై.ఎస్.ఆర్. ఈ.బి.సి. నేస్తం** కోసం 610 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం

(అధ్యక్షా, దీనికి సంబంధించి ఉదయం ప్రశ్న కూడా సభ ముందుకు వచ్చింది. ఆ ప్రశ్నకు ఒక రకంగా ఇది సమాధానం.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, గౌరవ సభ్యులు ఈ ప్రశ్న రైజ్ చేశారు. ఆయన సభలో ఉండి ఉంటే బాగుండేది. అంటే, చేనేత వ్యవస్థకు ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతనిస్తుందనేది వారు కూడా విని ఉండేవారు. Unfortunately సభలో వారు లేరు.)

79. **చేనేత వృత్తి** ప్రపంచంలోని పురాతనమైన వృత్తులలో ఒకటి. మన రాష్ట్రంలోని నేత సంఘాలు శతాబ్దాలుగా తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ప్రతికూల పరిస్థితులలో కూడా కొనసాగుతున్నాయి. ఇక్కడి పొందూరు ఖద్దరు, ఉప్పాడ, ధర్మవరం పట్టు, మంగళగిరి కాటన్ మరియు శ్రీకాళహస్తి కలంకారీ నమూనాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందాయి. దీనిని గుర్తిస్తూ మా ప్రభుత్వం ప్రతీ నేత కుటుంబానికి సంవత్సరానికి 24,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తూ తద్వారా వారి జీవనోపాధికి భరోసాను కల్పిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి **వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం** కోసం 200 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

జగనన్న తోడు

80. ఈ పథకం క్రింద చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు, సాంప్రదాయ హస్తకళాకారులు తమ వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి బ్యాంకుల ద్వారా సున్నా వడ్డీకి సంవత్సరానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించటం జరుగుతుంది. ఈ పథకం క్రింద 15.31 లక్షల లబ్ధిదారులకు ప్రయోజనాన్ని చేకూర్చడం గర్వించదగ్గ విషయం. ఈ పథకం క్రింద పంపిణీ చేసిన రుణం మొత్తం సుమారు 2,470 కోట్ల రూపాయలు. **జగనన్న తోడు పథకం** క్రింద 2023-24 ఆర్థిక సంవత్సరానికి 35 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

జగనన్న చేదోడు

81. రజకులు, నాయి బ్రాహ్మణులు మరియు దర్జీలు సమాజానికి అపారమైన మరియు తిరుగులేని సేవలను అందిస్తున్నారు. అవ్యవస్థీకరమైన అధిక వడ్డీ రుణాలపై వారు ఆధారపడటాన్ని తగ్గించడం మరియు స్వయం ఉపాధి కొనసాగించడం కోసం ఏడాదికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మా ప్రభుత్వం అందజేస్తోంది. **జగనన్న చేదోడు పథకం** క్రింద 2023-24 ఆర్థిక సంవత్సరానికి 350 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

వై.ఎస్.ఆర్. వాహనమిత్ర

82. సొంత వాహనాన్ని కలిగి ఉన్న టాక్సీ, క్యాబ్ మరియు ఆటో డ్రైవర్ల సేవలను అభినందిస్తూ వారి వృత్తిలోని సవాళ్ళను ఎదుర్కొనేందుకు సంవత్సరానికి 10 వేల రూపాయల సహాయంను అందజేస్తుంది. ఈ సహాయం వారి వాహన బీమా, మరమ్మతులు మరియు ఇతర నిర్వహణ ఛార్జీల కోసం

ఉపయోగపడుతుందని భావించడమైనది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి **వై.ఎస్.ఆర్. వాహనమిత్ర పథకం** క్రింద 275 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

వై.ఎస్.ఆర్. లా నేస్తం

83. క్రొత్తగా పట్టభద్రులైన న్యాయవాదులకు వారి వృత్తి యొక్క ప్రారంభ కాలంలో ఆర్థిక మద్దతు క్రింద జూనియర్ న్యాయవాదులకు నెలకు 5 వేల రూపాయల ఉపకార వేతనాన్ని అందజేస్తున్నాము. **వై.ఎస్.ఆర్. లా నేస్తం** కోసం 2023-24 ఆర్థిక సంవత్సరంలో 17 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

(ఇది కూడా ఎంత సూక్ష్మమైన ఆలోచనో చూడండి. పల్లెటూర్ల నుంచి కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని పట్టణాలకు వచ్చి సీనియర్ లాయర్ల దగ్గర జూనియర్ లాయర్‌గా జాయిన్ అవుతారు. కొన్ని రోజులపాటు వాళ్లంతా టౌన్‌లో ఉంటూ కోర్టులకు హాజరవుతుంటారు. చాలా వరకు కోర్టులు తాలుకా హెడ్‌క్వార్టర్స్‌లో, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటై ఉంటాయి. అలాంటప్పుడు వాళ్లు ఏ విధంగా కూడా ఇబ్బంది పడకుండా, ఇంటి పెద్దల మీద ఆర్థికంగా ఆధారపడకుండా ఉండేందుకు, కెరీర్‌లో సెట్ అయ్యేందుకు సహాయం చేయడం జరుగుతుంది. అంటే గౌరవ ముఖ్యమంత్రి గారిది ఎంత సూక్ష్మమైన ఆలోచనో చూడండి.)

షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, వెనుకబడిన తరగతుల కాంపోనెంట్

84. 2023-24 ఆర్థిక సంవత్సరానికి షెడ్యూల్డ్ కులాల కాంపోనెంట్ కోసం 20,005 కోట్ల రూపాయలు, షెడ్యూల్డ్ తెగల కాంపోనెంట్ కోసం 6,929 కోట్ల రూపాయలు, వెనుకబడిన తరగతుల కాంపోనెంట్ కోసం 38,605 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

కాపు సామాజిక వర్గం మరియు అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం

85. కాపు సామాజిక వర్గానికి వివిధ సంక్షేమ కార్యక్రమాల క్రింద ప్రతి సంవత్సరం ప్రత్యేక కేటాయింపులు చేస్తామని మా ప్రభుత్వం హామీ ఇచ్చింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి **కాపు సంక్షేమానికి** 4,887 కోట్ల రూపాయలు మరియు **అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమానికి** 4,203 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

డి. మౌలిక సదుపాయాలు మరియు పారిశ్రామిక అభివృద్ధి

గృహ నిర్మాణం

86. **పేదలందరికీ ఇళ్లు** కార్యక్రమం క్రింద 2023 సంవత్సరం చివరి నాటికి 30.2 లక్షల శాశ్వత గృహాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. 18.63 లక్షల ఇండ్లకు గాను, మొదటి దశలో 16.91 లక్షల ఇండ్ల నిర్మాణం ప్రారంభంకాగా, వీటిలో 4.4 లక్షల ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యింది. మిగిలిన ఇండ్ల నిర్మాణం వివిధ దశలలో ఉంది.

(దాదాపు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు లెక్క వేసినట్లైతే గత ఐదు సంవత్సరాల కాల పరిమితిలో టేకప్ చేసిన ఇళ్ల సంఖ్య మల్టీ టైమ్స్ కలిపినా ఇందులో ఒక భాగంగా కూడా సరిపోవు. అంతటి బృహత్తర కార్యక్రమంగా మనం చెప్పుకోవచ్చు. ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. కోర్టు స్టేలు ఉన్నాయి. పనికట్టుకుని ఉద్దేశపూర్వకంగా కోర్టులను ఆశ్రయించి ఇంటి నిర్మాణాలను ఆపడం వంటివెన్నో ఇబ్బందులతో పాటు కోవిడ్, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అంతటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించింది.)

87. మా ప్రభుత్వం వై.ఎస్.ఆర్. జగనన్న కాలనీలను నీటి సరఫరా, విద్యుత్, రోడ్లు మరియు మురుగు కాల్వల ఏర్పాటు వంటి అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తోంది. లబ్ధిదారులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి, ప్రభుత్వం **రివర్స్ టెండరింగ్ ప్రక్రియ** మరియు **ఇ-ప్రొక్యూర్‌మెంట్ వేదికల** ద్వారా టెండర్లను ఖరారు చేసిన మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు 20 మెట్రిక్ టన్నుల ఇసుక, 5 మెట్రిక్ టన్నుల సిమెంట్, స్టీల్ మరియు 12 ఇతర నాణ్యమైన భవన నిర్మాణ సామాగ్రిని ఉచితంగా అందిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను **పేదలందరికీ ఇళ్లు** కార్యక్రమం క్రింద 5,600 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను. (ఇసుక ఫ్రీగా సప్లై చేస్తున్నాం.)

పరిశ్రమలు మరియు మౌలిక సదుపాయాలు

88. పరిశ్రమలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపడమే కాక, వివిధ రంగాలలో ఉత్పాదక సామర్థ్యాలను వెలికితీస్తూ ఉపాధి కల్పనను ప్రోత్సహిస్తుంది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సుకు అద్భుతమైన స్పందన వచ్చి, ఆకర్షణీయమైన ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మన రాష్ట్రం యొక్క పటిష్ఠతను ఈ సదస్సు నిరూపించింది. 8,000 మందికి పైగా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్.టి.పి.సి. రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్, జిందాల్ స్టీల్ అండ్ పవర్, భారత్ బయోటెక్, జి.ఎం.ఆర్. గ్రూప్, దాల్మియా గ్రూప్, రెన్యూ పవర్, బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్, సెంచురీ ప్లైబోర్డ్స్, శ్రీ సిమెంట్, రామ్‌కో సిమెంట్స్, అపోలో హాస్పిటల్స్ మరియు అనేక ఇతర ప్రముఖ పారిశ్రామిక సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ప్రతిపాదించాయి.

89. ఈ సదస్సులో 48 దేశాల నుండి రాయబారులు, దౌత్యవేత్తలు మరియు విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇజ్రాయెల్, పోలాండ్, డెన్మార్క్, నార్వే, నెదర్లాండ్స్, సింగపూర్ మరియు జపాన్‌ల నుండి ఏడు అంతర్జాతీయ వ్యాపార ప్రతినిధుల బృందాలు మన రాష్ట్ర పారిశ్రామిక సామర్థ్యముపై ఎంతో ఆసక్తిని కనబరిచాయి. ఈ అవకాశాలను అన్వేషించడానికి యు.ఎ.ఇ., నెదర్లాండ్స్, వియత్నాం మరియు పశ్చిమ ఆస్ట్రేలియా దేశాలతో నాలుగు సమావేశాలు జరిగాయి. 13.42 లక్షల కోట్ల రూపాయల అంచనా పెట్టుబడితో మన రాష్ట్రంలో 6 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించే అవకాశంతో, 378 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడంతో ఈ సదస్సు ముగియడం ఎంతో గర్వించదగ్గ విషయం.

(ఇంతవరకు ప్రతిపక్షసభ్యులు ఎప్పుడూ ప్రభుత్వం ఇన్వెస్టర్స్ మీట్ ఏర్పాటుచేయలేదని చెప్పేవాళ్లు అయ్యా, రెండు సంవత్సరాలు కొవిడ్ కారణంగా ఇన్వెస్టర్స్ మీట్ జరగలేదని చెప్పాం. ఇప్పుడు ఇన్వెస్టర్స్ మీట్ పెట్టినప్పటికీ కనీసం ఏ ఒక్కరైనా వాళ్లలో ఒప్పుకుంటున్నారా? ఇన్వెస్టర్స్ మీట్ ఏర్పాటుచేసినందుకు వాళ్లకు బాధ, రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చినందుకు బాధ, పెద్ద పెద్ద సంస్థలు రాష్ట్రానికి వచ్చినందుకు బాధ, ప్రపంచంలో ఉండే పెద్ద పెద్ద వ్యాపారవేత్తలు ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరైనందుకు బాధ, స్టేజ్ మీద కూర్చున్నందుకు బాధ, కనీసం ఒక్కరైనా ఇన్వెస్టర్స్ మీట్‌పై మాట్లాడారా, ఎంత అన్యాయం, అధ్యక్షా?)

90. ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు నుండి వచ్చిన ఈ విశేష స్పందన, అనుకూలమైన ప్రభుత్వ పారిశ్రామిక అభివృద్ధి విధానానికి మరియు విశ్వసనీయతకు నిదర్శనము. **ఈజ్ ఆఫ్ డూయింగ్** బిజినెస్‌లో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది. పెట్టుబడిదారుల అన్ని అవసరాల కోసం **సింగిల్ డెస్క్ పోర్టల్ సర్వర్‌లు వన్ స్టాప్ షాప్** గా ఉంటాయి. దీనిలో భాగముగా ఏప్రిల్ 2019 నుండి 36,972 దరఖాస్తులు స్వీకరించబడి, వాటిలో 36,049 దరఖాస్తులు ఆమోదించబడ్డాయి.

91. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 31, 2022 వరకు, 13 పెద్ద, భారీ ప్రాజెక్ట్‌లు 15,099 కోట్ల రూపాయల పెట్టుబడి మరియు 12,490 మందికి ఉపాధిని కల్పించి వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించాయి. అదేవిధంగా, సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా (ఎం.ఎస్.ఎం.ఈ.) రంగంలో 7,742 కోట్ల రూపాయల పెట్టుబడితో 54,430 యూనిట్లు 2,11,219 మందికి ఉపాధి కల్పనతో ఉత్పత్తిలోకి ప్రవేశించాయి. డిసెంబర్ 2022 వరకు, పారిశ్రామిక ప్రోత్సాహకాల క్రింద జనరల్ కేటగిరీలోని 902 సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా (ఎం.ఎస్.ఎం.ఈ.) యూనిట్లకు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన 448 యూనిట్లకు, షెడ్యూల్డ్ కులాలకు చెందిన 3,748 యూనిట్లకు షెడ్యూల్డ్ తెగలకు చెందిన 602 యూనిట్లకు మొత్తం 482 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి.

92. మా ప్రభుత్వం క్లస్టర్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తోంది. **సూక్ష్మ చిన్న తరహా సంస్థలు – క్లస్టర్ అభివృద్ధి** (ఎం.ఎస్.ఇ–సి.డి.పి.) ప్రాజెక్టుల క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి మా ప్రభుత్వం ఐదు క్లస్టర్ల నిర్మాణానికి అనుమతిని పొందింది. అంతే కాకుండా మన రాష్ట్రం **జాతీయ పారిశ్రామిక వాడల అభివృద్ధి సంస్థ విశాఖపట్నం నోడ్‌లోని నక్కపల్లి క్లస్టర్, శ్రీకాళహస్తి–ఏర్పేడు నోడ్‌లోని చిత్తూరు సౌత్ క్లస్టర్ మరియు విశాఖపట్నం–చెన్నై పారిశ్రామిక కారిడార్ (వి.సి.ఐ.సి.) క్రింద కడప నోడ్ యొక్క కొప్పర్తి క్లస్టర్** ఈ మూడు పారిశ్రామికవాడల అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు ఆమోదం తెల్పింది.

93. 3,155 ఎకరాలలో కొప్పర్తి సమీపంలో **వై.ఎస్.ఆర్. జగనన్న భారీ పారిశ్రామికవాడను** అభివృద్ధి చేస్తున్నాము. ఈ పారిశ్రామిక వాడ బహుళ ఉత్పత్తుల భారీ పారిశ్రామిక పార్క్‌గా 25,000 కోట్ల రూపాయల పెట్టుబడులతో 75,000 మందికి ఉపాధి కల్పిస్తుంది. భారీ పారిశ్రామిక వాడకు అనుకుని

వై.ఎస్.ఆర్.ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్' ను కూడా అభివృద్ధి చేస్తున్నాము. దీని ద్వారా సుమారు 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించాలని మరియు 25,000 మందికి ఉపాధిని కల్పించే అవకాశం ఉంటుందని గౌరవ సభకు తెలియజేసుకుంటున్నాను.

(మొన్న వైజాగ్‌లో జరిగిన ఇన్వెస్టర్స్ మీట్‌కు పెద్దయెత్తున యువత హాజరుకావడం జరిగింది. యువకులు చాలా మంది పార్టిసిపేట్ చేయడం ఎంతో ఆశ్చర్యకరం, ఎంతో ఎంకరేజింగ్ కూడా. యువకులందరూ ఇన్వెస్టర్స్ మీట్‌లో పార్టిసిపేట్ చేయడమంటే స్టార్టప్స్ కోసమే. అంతటి ఉత్సాహంతో వాళ్లు పాల్గొన్నారు. అది కూడా ప్రతిపక్ష పార్టీలకు బాధే. ఇంతవరకు యువతకు ప్రభుత్వం ఏమీ చేయడంలేదని గగ్గోలు పెట్టేవాళ్లు, ఇప్పుడేమో యువత ఉత్సాహంగా, బ్రహ్మాండంగా ఇన్వెస్టర్స్ మీట్‌లో పాల్గొన్నందుకు వాళ్లకు బాధ. స్టార్టప్స్ పెట్టాలి, వాళ్లు వ్యాపారం చేసుకోవాలనే ఉద్దేశంతో యువత వైజాగ్ మీట్‌కు హాజరు కావడం జరిగింది. ఉద్యోగం చేయాలనే ఆలోచనతో కూడా చాలా మంది యువకులు హాజరై ఉండవచ్చు. ఉద్యోగమే కాదు సొంత వ్యాపారం చేయాలనే ఆలోచనతో కూడా కొంత మంది మీట్‌కు హాజరై ఉండవచ్చు. ఉద్యోగంతో పాటు సొంతంగా వ్యాపారం చేయాలనే ఆలోచన ఎప్పుడైతే యువతకు కల్గుతుందో that shows the spirit of the youth of this State. We are proud.)

94. **జిందాల్ స్టీల్ వర్క్స్** కంపెనీ 3,300 కోట్ల రూపాయల పెట్టుబడితో, సంవత్సరానికి రెండు మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయగల సామర్థ్యంతో మన రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కడప ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయనున్నది. దీని మొదటి దశలో 1,000 ఉద్యోగాల వరకు ప్రత్యక్ష ఉపాధిని, రెండవ దశలో ప్రత్యక్షంగా 2,500 ఉద్యోగాలను, పరోక్షంగా 10,000 మందికి ఉపాధిని కల్పిస్తుంది. ఈ ప్రాజెక్టు కడప ప్రాంత ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుంది.

95. 2023-24 ఆర్థిక సంవత్సరంలో **పరిశ్రమలు మరియు వాణిజ్యం** కోసం 2,602 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(వై.ఎస్.ఆర్. కడప జిల్లాకు చెందిన శాసనసభ్యులు సంతోషపడాలి. కడప స్టీల్ ప్లాంట్‌కు నిధులు కేటాయింపబడుతున్నాయి.)

(సభ్యులు బల్లలు చరిచారు)

రవాణా మరియు రహదారుల మౌలిక సదుపాయాలు

96. రాష్ట్రంలో దాదాపు 32,725 కి.మీ. ప్రధాన జిల్లా రహదారులు మరియు జిల్లాలలోని ఇతర రోడ్ల నిర్వహణతోపాటు 4,000 కి.మీ. పొడవున ఉన్న బి.టి. రోడ్లను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవడమైనది. 400 కోట్ల రూపాయలతో దెబ్బతిన్న రోడ్ల నిర్వహణ మరియు అత్యవసర మరమ్మతులను మా ప్రభుత్వం చేపట్టింది. 2,205 కోట్ల రూపాయలతో 8,268 కి.మీ. రాష్ట్ర రహదారుల మరియు జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధిని మా ప్రభుత్వం సాధించగలిగింది.

97. **'రహదారుల అనుసంధాన ప్రాజెక్ట్'** క్రింద కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలకు 437.59 కి.మీ. పొడవుగల రోడ్లకు సంబంధించి 391 కోట్ల రూపాయలతో 46 పనులను మంజూరు చేయడమైనది. డిసెంబర్ 2022 నాటికి 383.66 కి.మీ. పొడవు మేర రహదారి పనులు పూర్తయ్యాయి.

98. 2023-24 ఆర్థిక సంవత్సరానికి **రవాణా, రహదారుల మరియు భవనాల శాఖకు** 9,118 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

నీటి వనరులు

'నీరము తప్త లోహమున నిల్చి' అనే భర్తృహరి సుభాషితం ఈ విధంగా చెబుతుంది.

(భర్తృహరి సుభాషితంలో 'నీరము తప్త లోహమున నిల్చి' అంటే అర్థమేమిటంటే)

వర్షపు చినుకు యొక్క భవిష్యత్తు అది పడే స్థానంపై ఆధారపడి ఉంటుంది.
సలసలా కాలుతున్న ఇనుము మీద నీటిచుక్క పడితే అది క్షణాలలో ఆవిరి అవుతుంది.
అదే నీటి బిందువు తామర ఆకు మీద పడితే తళతళ మెరుస్తుంది.
అదే ఆల్చిప్పలో పడితే ముత్యమై మిగులుతుంది.
రైతన్నల పొలాలలో పడితే మొక్కలుగా మొలచి ప్రజల ప్రాణమై నిలుస్తుంది.

(సభ్యులు బల్లలు చరిచారు)

99. మేకపాటి గౌతమ్ రెడ్డి సంగం బ్యారేజీ మరియు నెల్లూరు బ్యారేజీలను పెన్నార్ డెల్టా సిస్టం, కావలి కెనాల్ మరియు కనుపూరు కాలువల క్రింద ఆయకట్టును స్థిరీకరించడానికి గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు పెన్నా నది మీద పనులను సెప్టెంబర్ 6, 2022 న ప్రారంభించారు.

100. కర్నూలు మరియు నంద్యాల జిల్లాల నందు 68 చెరువుల ప్రాజెక్టు పూర్తి అయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా కరవు పీడిత ప్రాంతంలో గల సుమారు 100 గ్రామాలకు సాగునీరు మరియు త్రాగునీరు అందుబాటులోకి వస్తూ ప్రజల చిరకాలస్వప్నం నెరవేరనున్నది.

(ఏమమ్మా, పత్తికొండ ఎమ్మెల్యే గారూ.....) (సభ్యులు బల్లలు చరిచారు)

101. పోలవరం సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేయడానికి మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది. ఇప్పటి వరకు ప్రధాన ఆనకట్ట మరియు కాలువ పనులు 79.07 శాతం పూర్తయ్యాయి. పునర్నిర్మాణ మరియు పునరావాస పనులు ఏక కాలంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

102. పోలవరం ప్రాజెక్టుతో పాటు అన్ని జిల్లాలలో **జలయజ్ఞం** క్రింద సత్వర సాగునీటి సౌకర్యానికి భరోసాతో కూడిన త్రాగునీరు అందించడానికి, పరిశ్రమలకు నీరు అందించేందుకు చేపట్టిన అన్ని ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేయడంపై మా ప్రభుత్వం దృష్టి సారించింది. శ్రీకాకుళం జిల్లాలో మెరుగైన నీటిపారుదల సౌకర్యాన్ని అందించే దిశగా, నాగావళి మరియు వంశధార నదుల అనుసంధానాన్ని, 2023 మార్చి నాటికి మరియు వంశధార ప్రాజెక్ట్ రెండవ దశలోని స్టేజ్-2 పనులను 2023 జూన్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయం తీసుకోవడమైనది.

(అధ్యక్షా, అచ్చెన్నాయుడు గారు కూడా సభలో లేరు. నిన్న ఇదే క్వశ్చన్ సభ ముందుకు వచ్చింది. దానికి ఇదే ఆన్సర్. వాళ్లకు ఓపిక ఉండి సభలో కూర్చుంటే అన్ని క్వశ్చన్స్‌కు ఆన్సర్స్ దొరుకుతాయి. మనం ఆన్సర్ చెప్పకముందే సభలో నిల్చొని అల్లరి చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER):ప్రభుత్వం ఆన్సర్ చెబుతుందనే ఉద్దేశంతో ప్రతిపక్ష సభ్యులు వెళ్లిపోయారు లేండి, మంత్రి గారూ.)

103. నల్లమల సాగర్‌కు నీరందించేందుకుగాను పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తికానున్నది. **హంద్రీనీవా-సుజల స్రవంతి ప్రాజెక్ట్** యొక్క మొదటి దశ మరియు రెండవ దశలను డిసెంబర్ 2023 నాటికి పూర్తి చేయడానికి ప్రణాళిక చేయబడింది. **గాలేరు నగరి-సుజల స్రవంతి ప్రాజెక్ట్** యొక్క మొదటి దశను మార్చి 2025 నాటికి మరియు రెండవ దశను మార్చి 2026 నాటికి పూర్తి చేయడానికి మా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడమైనది.

104. పంట కోత సమయంలో ఎదురయ్యే ప్రతికూల వివత్తులను నివారించడానికి చాలా సంవత్సరాల తరువాత మొదటిసారిగా గోదావరి డెల్టాకు జూన్ 1, 2022న మరియు కృష్ణా డెల్టాకు జూన్ 10, 2022న నీటిని విడుదల చేయడం జరిగింది. జూలై 31, 2022 న నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువలకు ముందస్తుగా నీటిని విడుదల చేయడం వలన రైతులు ఖచ్చితమైన పంట దిగుబడిని సాధించగలిగారని గౌరవ సభకు తెలియచేసుకుంటున్నాను.

(గోదావరి డెల్టా, కృష్ణా డెల్టా శాసనసభ్యులకు ప్రయోజనం చేకూరతుంది. First time, in time, before time, from time to time.) (సభ్యులు బల్లలు చరిచారు)

105. 2023-24 ఆర్థిక సంవత్సరానికి **నీటి వనరుల** అభివృద్ధికి 11,908 కోట్ల రూపాయలను నేను ప్రతిపాదిస్తున్నాను.

పర్యావరణం మరియు అడవులు

'మనం మొక్కలు నాటడం అంటే, ఆశ మరియు శాంతి అనే విత్తనాలను నాటినట్లే.
మన పిల్లల భవిష్యత్తుకు భద్రత కల్పించినట్లే'.

-వంగారి మాతాయి

(అధ్యక్షా, వంగారి మాతాయి గారు Nobel Prize winner. First African Woman. 2004లో Nobel peace prize గ్రహీత. వారు పి.హెచ్.డి. చేశారు. ఎక్కడో మారుమూల కెన్యా దేశంలో జన్మించి అమెరికా దేశంలో బయాలజీలో పిహెచ్‌డి చేసి గ్రీన్ బెల్ట్ మూవ్‌మెంట్ 1977లోచేశారు. తన కాలంలో తాను స్థాపించిన గ్రీన్ బెల్ట్ మూవ్‌మెంట్ ద్వారా ఇంచుమించు 50 మిలియన్లు, 5 కోట్ల మొక్కలను నాటిన కారణంగా ఈరోజు సుస్థిర అభివృద్ధికి, ప్రజాస్వామ్యానికి, శాంతికి ఒక చిహ్నంగా నిలబడిన కారణంగా ఈరోజున ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన respected woman. She remains a symbol of hope and inspiration for పర్యావరణ వేత్తలు ఎవరైతే ఉంటారో వాళ్లకు, వాళ్లతో పాటు ఉద్యమకారులకు, మహిళలందరికీ కాంక్షగా వంగారి మాతాయి గారు నిలిచారు.)

106. మన రాష్ట్రం విభిన్న పర్యావరణ వ్యవస్థలను మరియు వివిధ ఆవాసాలను కలిగి ఉంది. పౌరులకు స్థిరమైన నివాస స్థలాన్ని సృష్టించడానికి భౌగోళిక ప్రాంతంలో 33 శాతం వరకు పచ్చదనాన్ని కలిగి ఉండడం దానిని రక్షిస్తూ అభివృద్ధి పరచడం చాలా అవసరమని మా ప్రభుత్వం గుర్తించింది. దీనిని సాధించేందుకు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో **జగనన్న పచ్చతోరణం** క్రింద అన్ని శాఖలు, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో మరియు **కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ (సి.ఎ.యం.పి.ఎ.), మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం,** రాష్ట్ర ఇతర అభివృద్ధి పథకాలు మరియు కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను సమకూర్చుకోవడం ద్వారా 3.05 కోట్ల మొక్కలను నాటే భారీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

(రాష్ట్ర ఇతర అభివృద్ధి పథకాలు మరియు కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను సమకూర్చుకోవడం ద్వారా 3.05 కోట్ల మొక్కలను నాటే భారీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.
అధ్యక్షా, నేను ఎందుకు వంగారి మాతాయి గారిని కోట్ చేశానంటే, కొన్ని సంవత్సరాల పాటు గ్రీన్ బెల్ట్ మూవ్‌మెంట్ ద్వారా they were able to achieve 5 crores of plants.

మనం మన రాష్ట్రంలో ఇప్పటి వరకు అదే స్ఫూర్తితో 3.05 కోట్ల మొక్కలను నాటే భారీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.)

నగర వనం పథకం క్రింద పట్టణ మరియు పట్టణ శివారులలో విరామ సమయాలలో విశ్రాంతి తీసుకోవాలనుకునే వారికి వినోదం మరియు శ్రేయస్సు కోసం పార్కులు మరియు గ్రంథాలయాల అభివృద్ధి చేయాలని కూడా మా ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా వాతావరణాన్ని తట్టుకునే నగరాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నాము. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను **పర్యావరణం, అటవీ, శాస్త్ర మరియు సాంకేతిక శాఖకు** 685 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

ఇంధనం

107. సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఇంధన-భద్రత తప్పనిసరి. వెనుకబడిన వర్గాలకు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికీ 7వ సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధన దిశగా సరసమైన, నమ్మదగిన మరియు సమర్థవంతమైన ఇంధన సేవలను 2030 నాటికి సార్వత్రికంగా అందించడమే లక్ష్యంగా మా ప్రభుత్వం పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మా ప్రభుత్వం 18.74 లక్షల వ్యవసాయ పంపు సెట్‌లకు 9 గంటల ఉచిత వ్యవసాయ విద్యుత్ సరఫరాను, షెడ్యూల్డ్ కులాల మరియు తెగల నివాసాలలోని ప్రతి ఇంటికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది. దీనితోపాటు దోభీఘాట్‌లకు, దారిద్ర్యరేఖకు దిగువనున్న రజక కుటుంబాలకు, వెనుకబడిన కులాలవారికి, చేనేత కార్మికులకు, క్షౌరశాలలకు విద్యుత్ రాయితీని వర్తింపచేస్తున్నాము.

108. గౌరవనీయ ముఖ్యమంత్రి గారు విద్యుత్ రాయితీని చిన్న గ్రానైట్ యూనిట్లకు ఒక యూనిట్‌కి 2 రూపాయలుగా ప్రకటించారు. నాపరాతి యూనిట్లకు కూడా ఇదే విధమైన ప్రయోజనాన్ని వర్తింపజేయాలని మా ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది.

(తద్వారా తాడిపత్రి శాసనసభ్యుల వారి పరిధిలో ప్రయోజనం చేకూరుతుంది.)

109. మా ప్రభుత్వం రైతులకు **ఉచిత విద్యుత్ కోసం** నగదు బదిలీ విధానాన్ని ప్రారంభించింది. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. రైతులపై భారం ఉండదు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో **ఇంధన శాఖకు** 6,546కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

పరిపాలన

110. **గ్రామ సచివాలయం మరియు వార్డు సచివాలయం** అనేవి వికేంద్రీకృత, పౌర-కేంద్రీకృత, పారదర్శక పాలన యొక్క మరొక విశిష్ట నమూనా. దీనిని మా ప్రభుత్వం ఆగష్టు 15, 2019 నుండి ప్రజలకు అందిస్తోంది. కుల, మత, ప్రాంత, లింగ మరియు వారి వారి రాజకీయ అనుబంధాలతో సంబంధం లేకుండా, అన్ని సంక్షేమ పథకాలు మరియు సేవలు అర్హులైన లబ్ధిదారులకు అందించబడుతున్నాయి. పౌరుల అన్ని అవసరాలను తీర్చడానికి **గ్రామ మరియు వార్డు సచివాలయాల** 'వన్ స్టాప్ సొల్యూషన్' గా మారాయి. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో మరియు మన రాష్ట్ర పౌరుల శ్రేయస్సు కోసం సురక్షితమైన, ఆరోగ్యకరమైన, సంపన్న వాతావరణాన్ని నిర్మించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను **గ్రామ సచివాలయం మరియు వార్డు సచివాలయం శాఖకు** 3,858 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

111. మహిళల భద్రత కొరకు సత్వరం ప్రతిస్పందించడానికి ఫిబ్రవరి 2020లో మా ప్రభుత్వం ప్రారంభించిన **దిశా యాప్** 1.36 కోట్ల కంటే ఎక్కువ సార్లు డౌన్‌లోడ్ చేయబడింది. అంతేకాకుండా అత్యవసర పరిస్థితులలో మహిళలు మరియు పిల్లలను రక్షించడానికి ప్రతిస్పందన సమయాన్ని తగ్గించడానికి 163 గస్తీ వాహనాలను ఏర్పాటుచేసినారు.

112. మన ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన **'గడప గడపకు మన ప్రభుత్వం'** కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో, పౌరులకు అవసరమైన విధంగా మౌలిక సదుపాయాలు మరియు ప్రాథమిక సౌకర్యాలకు సంబంధించిన వివిధ సమస్యలను గౌరవ శాసన సభ్యులకు మరియు ప్రజా ప్రతినిధులకు తెలియజేయడం ద్వారా మా ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. ఎక్కువ ప్రభావాన్ని చూపే మౌలిక సదుపాయాలకు మరియు నిర్వహణ పనులను మంజూరు చేయడానికి మరియు అమలు చేయడానికి ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను అనుమతించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను **గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం** కోసం 532 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

113. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పురోగతిని గమనించడానికి మా ప్రభుత్వం 475 సూచికలతో కూడిన రాష్ట్ర ముందస్తు పని సూచికను అభివృద్ధి చేసింది. నవరత్నాలు సహా అన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఉద్దేశించిన ఫలితాల ఆధారంగా 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానం చేయబడ్డాయి. ఇలా చేయడం ద్వారా, గ్రామ మరియు వార్డు సచివాలయాల స్థాయి వరకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను మా ప్రభుత్వం అమలు చేస్తోంది. అన్ని సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సమర్థవంతమైన అమలు మరియు పర్యవేక్షణ కోసం ప్రక్రియలు మరియు ప్రామాణిక నిర్వహణ విధానాలను డాక్యుమెంట్ చేసిన కొన్ని రాష్ట్రాలలో మన రాష్ట్రం కూడా ఒకటి.

ఆర్థిక వృద్ధి ధోరణుల సమీక్ష

లెక్కలు 2021-22

114. 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ వారు ఖరారు చేసిన ఆర్థిక ఖాతాలలో రెవెన్యూ లోటు 8,610 కోట్ల రూపాయలు మరియు ద్రవ్య లోటు 25,011 కోట్ల రూపాయలుగా చెప్పడం జరిగింది. మొత్తం రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.)లో రెవెన్యూ లోటు 0.72 శాతంగాను మరియు ద్రవ్య లోటు 2.08 శాతంగాను ఉన్నాయి.

సవరించిన అంచనాలు 2022-23

115. సవరించిన అంచనాల ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 2,05,555 కోట్ల రూపాయలు కాగా మూలధన వ్యయం 16,846 కోట్ల రూపాయలు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు దాదాపు 29,107 కోట్ల రూపాయలు కాగా, ఇదే కాలానికి ద్రవ్య లోటు దాదాపు 47,716 కోట్ల రూపాయలు. ఇవి రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో వరుసగా 2.21 శాతం గాను మరియు 3.62 శాతంగా ఉన్నాయి.

2023-24 బడ్జెట్ అంచనాలు

116. 2023-24 ఆర్థిక సంవత్సరానికి, నేను 2,79,279 కోట్ల రూపాయల వ్యయాన్ని ప్రతిపాదిస్తున్నాను. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా 2,28,540 కోట్ల రూపాయలు, మూలధన వ్యయం అంచనా 31,061 కోట్ల రూపాయలు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు

22,316 కోట్ల రూపాయలు, ద్రవ్య లోటు 54,587 కోట్ల రూపాయలుగా ఉండవచ్చు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో రెవెన్యూ లోటు 3.77 శాతం గాను మరియు ద్రవ్యలోటు 1.54 శాతంగా ఉండవచ్చు.

అధ్యక్షా, మీరు పర్మిట్ చేస్తే ఇదొక్కటి ఇంగ్లీషులో చదువుతాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): ఓ.కె.

SRI BUGGANA RAJENDRANATH: Review of Economic Growth Trends Accounts 2021-22

114. The finance accounts finalized by the Accounts General of Andhra Pradesh show a revenue deficit of Rs.8,610crore, and a fiscal deficit of Rs.25,011crore, which was 0.72 percent and 2.08 percent of the GSDP respectively, for FY 2021-22.

Revised Estimates 2022-23

115. The revised estimate for revenue expenditure for FY 2022-23 is Rs.2,05,555crore, whereas for capital expenditure it is Rs.16,846crore. The revenue deficit for 2022-23 is around Rs.29,107crore, whereas the fiscal deficit for the same period is around Rs.47,716crore, which amounts to 2.21 percent and 3.62 percent of the GSDP respectively.

Budget Estimates 2023-24

116. For the financial year 2023-24, I propose an expenditure of Rs.2,79,279crore, with revenue expenditure estimated at Rs.2,28,540crore, and capital expenditure Rs.22,316crore and the fiscal deficit is estimated at around Rs.54,587crore. The fiscal deficit will be around 3.77 percent of the GSDP, whereas the revenue deficit will be around 1.54 percent of the GSDP.

ముగింపు

డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం గారి స్ఫూర్తిదాయకమైన మాటలతో ముగించాలనుకుంటున్నాను.

'కల అంటే నిద్రలో వచ్చేది కాదు
నిద్ర పోకుండా చేసేది'

(సభ్యులు బల్లలు చరిచారు)

117. ఒకసారి కలగంటే అది కల; అదే కలని రెండోసారి కంటే అది కోరిక; మూడవసారి కూడా కంటే అది ఒక అభిరుచి, ఒక లక్ష్యం మరియు ఒక గమ్యం.

I repeat అధ్యక్షా, ఒకసారి కలగంటే అది కల; అదే కలని రెండోసారి కంటే అది కోరిక; మూడవసారి కూడా కంటే అది ఒక అభిరుచి, ఒక లక్ష్యం మరియు ఒక గమ్యం.

మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నిసార్లు కలగన్నారో, అధ్యక్ష.

(గౌరవ ముఖ్యమంత్రి గారితో సహా సభ్యుల నవ్వులు)

(సభ్యులు బల్లలు చరిచారు)

118. **పేదరికం నిర్మూలన, ప్రజలందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలను అందించడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం.**

ఈ ధ్యేయాన్ని సుస్థిరాభివృద్ధి లక్ష్యాల కార్యాచరణ ద్వారా సాధించడానికి మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి పూర్తి నిబద్ధతతో ఉంది. మన రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిని సాధించడంలో ప్రజలు ఎల్లప్పుడూ ప్రధాన పాత్ర పోషించేలా చేయడమే మా గమ్యం. సాధికారత పొందిన ప్రజలు, మన రాష్ట్రాన్ని స్థిరమైన అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచానికి తమ సత్తాను చాటాలని మా ప్రభుత్వ ఆకాంక్ష.

అధ్యక్షా, ఈ సమయంలో నాకు ఒక గొప్ప కావ్యం గుర్తుకు వస్తోంది.

సిరికిం జెప్పడు శంఖ చక్ర యుగముం చేదోయి సంధింప డే
పరివారంబును జీర డభ్రగపతిన్ మన్నింపడా కర్ణికాం
తర ధమ్మిల్లము చక్కనొత్తడు వివాద ప్రోద్ధిత శ్రీ కుచో
పరి చేలాంచలమైన వీడడు గజప్రాణా వనోత్సాహి యై

బమ్మెర పోతన రచించిన భాగవతంలోని ప్రసిద్ధిచెందిన తెలుగు పద్యం. గజేంద్రమోక్షంలో బమ్మెర పోతన గారు చెప్పారు.

అంటే గజేంద్రుడు ఎప్పుడైతే నావల్ల కావడంలేదని విష్ణుమూర్తిని ప్రార్థిస్తాడో అప్పుడు లక్ష్మీదేవికి చెప్పడు, ప్రక్కనున్న సైనికులకు చెప్పడు, గరుత్మంతుడికి చెప్పడు, పరిగెత్తుకుంటూ పోతుంటే చివరకు లక్ష్మీదేవి చీర పొరపాటున తగులుకుంటే కూడా అట్లే పరిగెత్తుకుంటూ పోతాడు. ఎందుకంటే గజేంద్రుడిని కాపాడటానికి.

ఆ విధంగా గత నాలుగు సంవత్సరాలుగా మన ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక పేదవాడి కోసం ఈ విధంగా తపించిందని మీకు తెలియజేసుకుంటున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

అదే విధంగా పెద్దలు చెబుతారు. **''అనారంభోహి కార్యాణాం ప్రథమం బుద్ధి లక్షణం;**
ప్రారబ్ధ శాంతి గమనం ద్వితీయం బుద్ధి లక్షణం''.

అంటే కష్టమైన పని ఎప్పుడూ టేకప్ చేయకూడదు. టేకప్ చేస్తే మాత్రం దాన్ని వదలిపెట్టకూడదు. ఇది కూడా నేను గౌరవంగా చెబుతున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్ష, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ఏదైతే పని చేపట్టారో ఎక్కడే గానీ వదలిపెట్టకుండా పేదవాడి కోసం ప్రభుత్వం నడుస్తుందని గర్వంగా తెలియజేస్తూ ...).

ఈ మాటలతో, 2023-24 బడ్జెట్‌ను గౌరవ సభ ఆమోదం కోసం నేను ఇప్పుడు సమర్పిస్తున్నాను.

జై ఆంధ్రప్రదేశ్
జై హింద్''.

(సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER):మినిస్టర్ ఫైనాన్స్, మీరు చెప్పినవన్నీ ఉత్తమ లక్షణాలు. మీరు ఎప్పుడు ఉత్తములైనారో మాకు తెలియదు కానీ మొత్తానికి ఈ సభలో మీరు ఉత్తమంగా సబ్జెక్ట్‌ను పూర్తిచేశారు.

(సభ్యుల నవ్వులు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) (MINISTER FOR FINANCE & PLANNING; COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING) : అధ్యక్షా, అయితే నేను సమర్పించుకుంటున్నది ఏమంటే, పుట్టకతోనే మేం ఉత్తమంగా ఉన్నాం.

(సభ్యుల నవ్వులు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): రైట్ ఓ.కె.

ANNEXURE-I

SECRETARIET DEPARTMENT WISE BUDGET ALLOCATION

Sl.No	DEPARTMENT	BE 2022-23	RE 2022-23	BE 2023-24
1	Agriculture Marketing and Co-Operation	11544.1	10460.15	11589.48
2	Animal Husbandry, Dairy Development and Fisheries	1568.83	1375.57	1787.5
3	Backward Classes Welfare	20962.06	20357.71	23508.81
4	Environment, Forest, Science and Technology	685.36	443.72	685.5
5	Higher Education	2014.3	1878.04	2064.71
6	Energy	10131.04	8334.66	6546.21
7	Secondary Education Secretariat	27706.66	25741.52	29690.71
8	Department of Economically Weaker Sections (EWS) Welfare	10201.6	8441.14	11085.54
9	Food and Civil Supplies	3719.24	3729.1	3725.32
10	Finance	58583.61	66359.9	72424.41
11	General Administration	998.55	1046.05	1147.91
12	Gram Volunteers/Ward Volunteers and Village Secretariats /Ward Secretariats	3396.25	3756.07	3858.34
13	Health, Medical and Family Welfare	15384.26	13298.86	15882.34
14	Home	7586.84	6968.33	8206.57
15	Housing	4791.69	7277.18	6291.7
16	Water Resources	11482.37	10741.2	11908.1
17	Infrastructure and Investment	1292.53	702.16	1295.22
18	Industries and Commerce	2598.76	793.8	2602.13
19	Information Technology, Electronics and Communications	212.13	176.4	215.14
20	Labour, Factories, Boilers and Insurance Medical Services	790.04	497.45	795.8
21	Law	924.03	978.62	1057.66
22	Legislature Secretariat	107.16	106.16	111.05
23	Municipal Administration and Urban Development	8796.33	7431.1	9381.55
24	Minorities Welfare	2063.15	1875.36	2240.09
25	Public Enterprises Secretariat	1.67	1.07	1.67
26	Planning	615.33	782.57	809.46
27	Panchayat Raj and Rural Development	15846.43	9803.76	15873.83
28	Revenue	5306.94	5259.36	5379.9
29	Department of Real Time Governance	52.72	74.27	73.19
30	Department of Skills Development and Training	969.91	743.85	1166.64
31	Social Welfare	12728.26	11790.86	14511.46
32	Transport, Roads and Buildings	8581.25	5413.06	9118.71
33	Women, Children, Differently Abled and Senior Citizens	4322.86	3594.81	3951.29
34	Youth Advancement, Tourism and Culture	290.31	275.44	291.33
	Total	**256256.57**	**240509.3**	**279279.27**

ANNEXURE-II			
Sector Wise Budget Estimates 2023-24			
SECTOR	**BE 2022-23**	**RE 2022-23**	**BE 2023-24**
ECONOMIC SERVICES			
Agriculture & Allied Services	13786.52	12270.61	14043.63
Rural Development	17109.06	13108.7	17531.79
Irrigation & Flood Control	11482.37	10741.2	11908.1
Energy	10131.04	8334.66	6546.21
Industry & Minerals	2598.76	793.8	2602.13
Transport	9767.15	6039.7	10322.57
Science Tech, Environment	11.78	8.84	18.85
General Eco Services	4420.07	4618.48	4617.78
SOCIAL SERVICES			
General Education	30077.2	27704.38	32198.39
Sports & Youth Services	140.48	100.47	138
Technical Education	413.5	529.93	512.37
Art and Culture	20.67	28.64	26.34
Medical	15384.26	13298.86	15882.34
Water Supply , Sanitation	2133.63	451.14	2200.39
Housing	4791.69	7277.18	6291.7
Urban Development	8796.33	7431.1	9381.55
I & P	261.65	251.97	294.38
Welfare	45955.07	42465.08	51345.89
Labor and Employment	1033.86	666.07	1051.1
Social Security & Welfare	4331.85	3603.37	3960.51
General Education	30077.2	27704.38	32198.39
Sports & Youth Services	140.48	100.47	138
GENERAL			
General Services	73609.63	80785.17	88405.27
Total	**256256.57**	**240509.35**	**279279.27**

DBT SCHEMES				
Sl. No	Item	BE 22-23	RE 2022-23	BE 2023-24
1	YSR Pension Kanuka	18002.35	17850.71	21434.72
2	YSR Rythu Bharosa	3900.00	3988.52	4020.00
3	Jagananna Vidya Deevena	2500.00	2841.64	2841.64
4	Jagananna Vasati Deevena (MTF)	2083.32	2083.32	2200.00
5	YSR - PM Fasal Bima Yojana	1802.04	2943.21	1600.00
6	Y.S.R Interest free Loans to Self Help Groups	600.00	600.00	700.00
7	Y.S.R Interest free loans to urban Self Help Groups	200.00	236.10	300.00
8	Y.S.R Interest free Loans to Farmers	500.00	286.34	500.00
9	YSR Kapu Nestham	500.00	536.09	550.00
10	YSR Jagananna Chedodu	300.00	346.08	350.00
11	YSR Vahana Mitra	260.00	270.76	275.00
12	YSR Nethanna Nestham	199.99	199.07	200.00
13	YSR Matsyakara Bharosa	120.49	123.09	125.00
14	Diesel Subsidy to Fishermen Boats	50.00	53.31	50.00
15	Exgratia to Farmers	20.00	20.00	20.00
16	Law Nestham	15.00	15.00	17.00
17	Jagananna Thodu	25.01	31.46	35.00
18	EBC Nestham	590.00	9.43	610.00
19	YSR Kalyanamasthu	0.00	50.00	200.00
20	YSR Aasara	6400.00	4000.00	6700.00
21	YSR Cheyuta	4100.00	5007.26	5000.00
22	Amma Vodi	6500.00	5749.04	6500.00
	Total	**48668.20**	**47240.43**	**54228.36**

Welfare Corporations

Corporation /Scheme	RE 22-23	BE 23-24
Andhra Pradesh Arya Vysya Welfare and Development Corporation	**488.42**	**686.29**
YSR Pension Kanuka	237.71	285.45
YSR Aasara	89.28	149.55
EBC Nestham	0.95	81.12
Amma Vodi	50.94	63.07
Jagananna Vidya Deevena	64.47	56.15
Jagananna Vasati Deevena	43.82	46.27
YSR Jagananna Chedodu	0.31	2.83
Jagananna Thodu	0.49	0.83
Economic Support - Backend Subsidy to Mobile Dispensing Units	0.00	0.56
YSR Vahana Mitra	0.45	0.45
YSR Nethanna Nestham	0.00	0.01
Andhra Pradesh EBC Welfare and Development Corporation	**630.57**	**716.99**
YSR Pension Kanuka	194.11	233.10
Amma Vodi	139.44	185.01
Jagananna Vidya Deevena	173.11	150.78
Jagananna Vasati Deevena	92.63	97.82
YSR Aasara	10.41	17.43
EBC Nestham	2.39	9.45
YSR Vahana Mitra	7.12	7.20
Jagananna Thodu	4.71	4.71
Economic Support - Backend Subsidy to Mobile Dispensing Units	0.00	3.88
YSR Nethanna Nestham	2.32	3.13
YSR Jagananna Chedodu	2.89	2.90
YSR Matsyakara Bharosa	1.44	1.58
Andhra Pradesh Kamma Welfare and Development Corporation	**1329.03**	**1796.38**
YSR Pension Kanuka	745.42	895.15
YSR Aasara	190.66	319.35
EBC Nestham	2.72	173.22
Amma Vodi	126.54	158.45
Jagananna Vidya Deevena	171.32	149.22
Jagananna Vasati Deevena	85.06	89.82
YSR Jagananna Chedodu	4.15	6.04
YSR Vahana Mitra	2.47	3.00
Economic Support - Backend Subsidy to Mobile Dispensing Units	0.00	1.09
Jagananna Thodu	0.47	0.80
YSR Nethanna Nestham	0.22	0.24
Andhra Pradesh Kshatriya Welfare and Development Corporation	**189.57**	**272.77**
YSR Pension Kanuka	116.47	139.86
YSR Aasara	30.44	50.98
Amma Vodi	19.25	32.01

EBC Nestham	0.31	27.65
Jagananna Vidya Deevena	14.41	12.55
Jagananna Vasati Deevena	7.39	7.80
YSR Jagananna Chedodu	0.78	1.00
YSR Vahana Mitra	0.45	0.45
Jagananna Thodu	0.07	0.30
Economic Support - Backend Subsidy to Mobile Dispensing Units	0.00	0.17

Corporation /Scheme	RE 22-23	BE 23-24
Andhra Pradesh Reddy Welfare and Development Corporation	**1478.37**	**2287.80**
YSR Pension Kanuka	802.46	963.64
YSR Aasara	311.43	521.65
Amma Vodi	165.62	327.50
EBC Nestham	2.33	283.97
Jagananna Vidya Deevena	117.64	102.46
Jagananna Vasati Deevena	60.66	64.06
YSR Jagananna Chedodu	8.99	10.86
YSR Vahana Mitra	6.31	7.49
YSR Nethanna Nestham	2.25	2.48
Jagananna Thodu	0.68	1.90
Economic Support - Backend Subsidy to Mobile Dispensing Units	0.00	1.79
Grand Total	**4115.96**	**5760.23**

Corporation / Scheme name	2020-21	2021-22	RE 22-23	BE 23-24
AP Scheduled Castes Corporation	**6,953.19**	**5,803.00**	**7,027.83**	**8,384.93**
YSR Pension Kanuka	2,633.72	2,751.00	3,316.41	3,913.61
Ammavodi	1,231.31	-	1,169.99	1,350.12
YSR Aasara	1,271.88	1,295.90	805.04	1,348.44
YSR Cheyuta	1,063.34	1,103.79	1,179.44	1,204.44
Jagananna Vasati Deevena	296.00	198.35	266.48	281.40
Jagananna Vidya Deevena	368.00	370.47	192.22	192.22
YSR Vahana Mitra	64.85	59.69	65.80	66.56
YSR Jagananna Chedodu	21.64	21.62	28.02	23.08
YSR Matsyakara Bharosa	0.44	0.57	2.25	2.88
YSR Nethanna Nestham	2.01	1.61	2.18	2.18
AP Scheduled Tribe Corporation	**1,855.02**	**1,490.47**	**2,091.20**	**2,428.95**
YSR Pension Kanuka	924.04	957.45	1,085.40	1,269.33
Ammavodi	397.89	-	371.56	437.75
YSR Cheyuta	273.77	283.91	319.11	330.11
YSR Aasara	168.64	174.13	108.16	181.16
Jagananna Vidya Deevena	36.20	29.59	127.08	127.08
Jagananna Vasati Deevena	39.42	31.55	63.81	67.38
YSR Vahana Mitra	10.67	9.91	10.88	10.88
YSR Jagananna Chedodu	3.46	3.07	3.75	3.75
YSR Matsyakara Bharosa	0.29	0.31	0.79	0.85
YSR Nethanna Nestham	0.64	0.55	0.66	0.66
AP State Backward Classes Corporations	**18,714.08**	**16,063.52**	**19,802.33**	**22,715.41**
YSR Pension Kanuka	7,918.87	8,096.00	8,313.88	9,735.53
YSR Cheyuta	2,791.00	2,869.98	3,364.81	3,378.19
YSR Aasara	3,019.46	3,071.87	1,908.37	3,196.51
Ammavodi	2,908.37	-	2,996.53	3,127.99
Jagananna Vidya Deevena	611.49	922.43	1,438.00	1,438.00
Jagananna Vasati Deevena	838.00	506.37	1,068.35	1,128.18
YSR Jagananna Chedodu	225.96	210.90	259.75	260.05

YSR Nethanna Nestham	169.49	155.10	184.94	180.89
YSR Vahana Mitra	123.49	134.39	149.18	150.45
YSR Matsyakara Bharosa	107.95	96.48	118.53	119.62
AP State Economically Backward Classes Corporations	**5,138.17**	**5,261.10**	**4,109.51**	**6,165.10**
YSR Pension Kanuka	2,985.77	3,057.00	2,096.16	2,868.72
YSR Aasara	1,046.41	1,063.59	632.21	1,058.96
Ammavodi	531.03	-	501.79	766.04
EBC Nestham	-	556.01	8.69	575.00
Jagananna Vidya Deevena	375.37	422.53	540.95	540.95
Jagananna Vasati Deevena	169.06	144.15	289.55	305.77
YSR Jagananna Chedodu	11.26	2.20	17.12	23.63
YSR Vahana Mitra	15.38	12.50	16.79	18.58
YSR Nethanna Nestham	3.31	2.52	4.80	5.87
YSR Matsyakara Bharosa	0.58	0.60	1.44	1.58
AP KAPU Welfare Corporations	**3,164.48**	**2,562.77**	**4,064.33**	**4,887.51**
YSR Pension Kanuka	1,068.02	1,083.59	1,959.98	2,353.66
YSR Aasara	653.82	671.04	416.88	698.28
Ammavodi	579.00	-	541.75	657.10
YSR Kapu Nestham	491.02	459.64	536.00	550.00
Jagananna Vidya Deevena	231.01	204.63	321.48	321.48
Jagananna Vasati Deevena	86.92	96.36	241.22	254.73
YSR Vahana Mitra	31.14	26.40	22.16	22.50
YSR Jagananna Chedodu	16.63	15.47	19.42	20.41
YSR Nethanna Nestham	6.92	5.64	5.44	9.35
AP Christian Welfare Corporation	**105.42**	**86.03**	**99.13**	**115.03**
YSR Pension Kanuka	40.00	40.00	31.61	37.95
YSR Cheyuta	17.72	17.09	17.37	17.37
Ammavodi	18.10	-	12.58	15.84
Jagananna Vidya Deevena	7.06	9.61	14.46	14.46
Jagananna Vasati Deevena	7.91	4.41	13.64	14.40
YSR Aasara	13.33	13.76	8.55	14.32
YSR Vahana Mitra	1.06	0.89	0.61	0.62

YSR Nethanna Nestham	0.02	0.02	0.02	0.03
YSR Matsyakara Bharosa	-	-	-	0.03
YSR Jagananna Chedodu	0.22	0.25	0.30	0.01
AP Brahmin Welfare Corporations	**123.33**	**124.30**	**246.39**	**346.78**
YSR Pension Kanuka	75.07	68.95	137.40	165.00
YSR Aasara	14.93	15.39	38.07	63.77
Ammavodi	26.65	-	28.75	40.04
EBC Nestham	-	33.45	0.74	35.00
Jagananna Vidya Deevena	1.00	1.00	26.38	26.38
Jagananna Vasati Deevena	4.68	4.63	14.17	14.96
YSR Jagananna Chedodu	0.40	0.39	0.45	1.21
YSR Vahana Mitra	0.60	0.49	0.42	0.42
AP Minorities Welfare Corporation	**2,045.90**	**1,433.91**	**1,662.91**	**1,868.25**
YSR Pension Kanuka	667.83	632.79	908.40	1,090.61
Jagananna Vidya Deevena	211.86	117.15	180.99	180.99
YSR Aasara	130.98	133.14	82.72	138.55
Jagananna Vasati Deevena	84.00	64.83	126.12	133.18
Incentives to Imams and Mouzans	50.00	78.85	88.86	126.00
Ammavodi	484.90	-	126.09	105.12
YSR Cheyuta	354.38	386.19	126.54	69.90
YSR Jagananna Chedodu	18.33	16.64	17.26	17.86
YSR Vahana Mitra	38.46	4.21	4.92	4.98
YSR Nethanna Nestham	5.16	0.11	1.02	1.02
YSR Matsyakara Bharosa	-	-	-	0.04
Grand Total	**38,099.59**	**32,825.10**	**39,103.63**	**46,911.96**

SC / ST / BC / MINORITY COMPONENTS (EARLIER SUBPLANS)

Item	BE 20-21	ACCT 20-21	BE 21-22	ACCT 21-22	BE 22-23	RE 22-23	BE 23-24
SC COMPONENT	15,735.68	13,569.88	13,834.83	14,002.66	18,518.29	15,981.68	20,005.00
ST COMPONENT	5,177.54	4,915.00	5,318.28	4,162.91	6,144.90	4,988.56	6,929.09
BC COMPONENT	25,331	26,456	28,237	28,226	29,143	33,008	38,605
MINORITY COMPONENT	3,110	2,093	3,122	2,564	3,661.84	3,554.92	4,203.18

*Actuals for 2020-21 & 2021-22 and RE 2022-23 includes expenditure incurred through APSDC & APBCL for DBT Schemes

DEPARTMENT-WISE IMPORTANT ALLOCATIONS

DEPARTMENT	BE 2023-24
AGC01-Agriculture Marketing and Co-Operation, Secretariat	
YSR Rythu Bharosa	4,020
YSR - PM Fasal Bima Yojana	1,600
RKVY - Sub Mission on Agriculture Mechanisation[AP283]	1,212
Y.S.R Interest free Loans to Farmers	500
Price Stabilization Fund	500
RKVY - PMKSY-Per Drop More Crop[AP12]	472
RKVY - PKVY[AP76]	435
District Offices	363
Rashtriya Krushi Vikasa Yojana (RKVY)[AP81]	325
Supply of Seeds to Farmers	200
RKVY - PKVY-Bharatiya Prakritik Krishi Padhati (BPKP)[AP435]	102
Krishionnati Yojana - Integrated Development of Horticulture [AP56]	83
Incentives to Food Processing Industries	76
Aqua Produce Processing (Fish & Shrimp)	70
Krishionnati Yojana - Oil Palm[AP405]	50
Rythu Bharosa Kendralu	42
Storage, interest and other related costs of fertilizer buffers	40
PM FORMALIZATION OF MICRO FOOD PROCESSING ENTERPRISES PM-FME[AP343]	40
YSR - Agri Testing Labs	37
AHF02-Animal Husbandry & Fisheries Departments	
Fishing Jetties	300
Livestock Loss Compensation	150
Hospitals and Dispensaries	69
Pradhan Mantri Matsya Sampada Yojana (PMMSY) [AP346]	56
Diesel Subsidy to Fishermen Boats	50
Livestock Health and Disease Control Programme [AP397]	30
Infrastructure support to Field Veterinary Institutions	27
Vaccine Production / Purchase / Testing / Diseases Control	26
National Livestock Mission - Livestock Insurance [AP427]	25
Pradhan Mantri Matsya Sampada Yojana (PMMSY) -Construction of Fish Landing Centers / Jetties [AP346]	24
Fodder and Feed Development	20
BCW02-Backward Classes Welfare Department	
YSR Pension Kanuka to Backward Classes	9,736
SU - BC-D Corporations	4,203
SU - BC-A Corporations	4,120

SU - BC-B Corporations	3,705
SU - BC-E Corporations	1,031
EFS02-Principal Chief Conservator of Forests	
Net Present Value of Forest Land	308
Red Sanders Anti Smuggling Task Force	28
Red Sanders Protection	25
Forest Fire Prevention and Management[AP28]	15
Sanctuaries	14
Van Vihari (SMC works)	10
EHE01-Higher Education, Secretariat	
Rashtriya Uchhatar Shiksha Abhiyan (RUSA)[AP51]	150
ENE01-Energy	
Y.S.R Nine Hours Free Power Supply	4,500
WB & AIIB (World Bank & Asian Infrastructure Investment Bank) - Loans for APTRANSCO for 24X7 Power for all Project	700
Assistance to AP TRANSCO Ltd. for providing subsidy to Aquaculture Farmers	500
Assistance to Andhra Pradesh Transmission Corporation ltd. for servicing of Vidyut Bonds	500
Current Consumption Charges	302
ESE02-School Education Department	
Mana Badi - Nadu Nedu : Upgrading Infrastructure in High Schools	3,000
Samagra Shiksha[AP291]	2,500
Jagananna Gorumudda - Mid-Day Meal - PM POSHAN	1,777
Jagananna Vidya Kanuka - Samagra Shiksha - Student Kit	560
NAADU NEDU - Infrastructure Facilities in Schools	500
EWS01-Department of Economically Weaker Sections (EWS) Welfare	
Andhra Pradesh Kapu Welfare and Development Corporation	4,894
Andhra Pradesh Reddy Welfare and Development Corporation	2,303
Andhra Pradesh Kamma Welfare and Development Corporation	1,818
Andhra Pradesh EBC Welfare and Development Corporation	749
Andhra Pradesh Arya Vysya Welfare and Development Corporation	695
Andhra Pradesh Brahmin Welfare and Development Corporation	347
Andhra Pradesh Kshatriya Welfare and Development Corporation	275
FCS02-Food and Civil Supplies Department	
Subsidy on Rice (Human Resources Development)	3,400
Door Delivery of Rice	200
GWS02-Gram Volunteers/Ward Volunteers and Village Secretariats /Ward Secretariats Commissionerate	
Grama Sachivalayam	2,347
Village Volunteers	1,192
Financial incentives to Village and Ward Volunteers	243

HMF01-Health, Medical and Family Welfare, Secretariat	
Assistance to Andhra Pradesh Vaidya Vidhana Parishad	1,013
Upgradation of Andhra Pradesh Vaidya Vidhana Parishad Hospitals(NAADU-NEDU)	300
Sanitaion in APVVP Hospitals	120
Upgradation of Andhra Pradesh Vaidya Vidhana Parishad Hospitals (NAADU-NEDU)	50
Dr. YSR Kanti Velugu	20
HMF02-Medical Education Department	
Dr. YSR Aarogyasri Health Care Trust	2,400
Medical Buildings (NAADU-NEDU)	917
Dr YSR Aarogya Aasara - POP	445
Human Resources for Health and Medical Education-Establishment of New Medical Colleges[AP73]	284
Establishment of new Medical College along with Hospital in Plain Areas	220
Andhra Pradesh Emergency Response Services - 108 Ambulance Services	187
Mobile Medical Units (104 Services)	164
Government Contribution for Employees Health Scheme	140
Establishment of Multi Speciality Hospitals in Tribal Areas	120
Advanced Radiology Services	42
Kidney Research Centre, superspeciality hospital at Palasa, Srikakulam District	25
HMF03-Public Health and Family Welfare Department	
Primary Health Centres	1,162
NAADU NEEDU - Infrastructure facilities for Hospitals	500
Centralized Purchase of Drugs and Medicines	500
Health Services	286
HMF04-Family Welfare Department	
Flexible Pool for RCH & Health System Strengthening, National Health Programme and national urban health Mission [AP115]	2,585
Honorarium to Asha Workers	369
Family Welfare Centres	267
Infrastcture Maintanence[AP390]	250
Public Health Units	141
Conversion of rural PHCs into Health & Wellness Center	131
PRADHAN MANTRI AYUSHMAN BHARAT HEALTH INFRASTRUCTURE MISSION (PM-ABHIM)	191
Urban Health Wellness Centers	108
Diagnostic Infrastructure facilities in Public Health Centers	62
Diagnostic Infrastructure facilities in Public Health Sub-centers	58
Mission Shakti - SAMARTHYA -Pradhan Mantri Matru Vandana Yojana	47
HOM02-Director General and Inspector General of Police	
Modernisation of Police Forces	50
Modernisation of Police Forces - Forensic Science Labs	34

Disha	15
HOU02-Weaker Section Housing	
PMAY-URBAN-BLC Scheme	5,300
Pradhan Manthri Awas Yojana (Grameen)	300
Weaker Section Housing Programme	170
IID02-State Ports Directorate	
Machilipatnam Port	150
Sagarmala Project[AP322]	100
Ramayapatnam Port	100
Bhavanapadu Port	100
INC01-Industries and Commerce, Secretariat	
Kadapa Steel Plant	250
YSR Electronic Manufacturing Cluster (YSR EMC)	100
Development of Secondary Food Processing Units	100
INC02-Industries, Commerce and Export Promotion Department	
ADB (Asian Development Bank) - Visakhapatnam-Chennai Industrial Corridor Development Program	761
Incentives for Industrial Promotion for Micro Small and Medium Enterprises (MSMEs)	465
Incentives for Industrial Promotion	412
Incentives to the S.C. Entrepreneurs for Industrial Promotion	175
Industrial Infrastructure Development Scheme	50
Infrastructure Development of Micro Small and Medium enterprises (MSMEs)	30
Development of Clusters in Tiny Sector	25
MAU01-Municipal Administration and Urban Development, Secretariat	
Creation of Essential Infrastructure for new Capital City	500
Assistance to Andhra Pradesh Capital Region Development Authority	500
AMRUT2.0 Project Fund -URBAN REJUVENATION MISSION-500 CITIES (AP419)	480
Y.S.R Interest free loans to urban Self Help Groups	300
Swachh Bharat Mission (SBM) - Urban -USED WATER MANAGEMENT(UWM)[AP410]	300
MISSION FOR DEVELOPMENT OF 100 SMART CITIES - AMARAVATI [AP371]	300
Swachh Bharat Mission (SBM) - Urban -Solid Waste Management (SWM)[AP411]	250
Land Pooling for New State Capital	240
Loans to Nellore Municipal Corporation	132
Deendayal Antyodaya Yojana-National Urban Livelihoods Mission (DAY-NULM)[AP239]	120
Mission for Elimination of Poverty in Municipal Areas (Velugu) - Urban	103
Capital Region Social Security Fund	88
MISSION FOR DEVELOPMENT OF 100 SMART CITIES-TIRUPATI[AP374]	50
MISSION FOR DEVELOPMENT OF 100 SMART CITIES -VISAKHAPATNAM[AP372]	50
MISSION FOR DEVELOPMENT OF 100 SMART CITIES - KAKINADA[AP373]	50

MAU02-Municipal Administration Department	
Municipal Ward Secretaries	926
Municipal Ward Volunteers	435
AIIB (Asian Infrastructure Investment Bank) - Andhra Pradesh Urban Water Supply and Septage Management Improvement Project	411
Occupational Health Allowance (OHA) to Outsourced Public Health Workers	242
Assistance to New Municipalities / Corporations for Developmental Works	50
MNW03-Minorities Welfare Department	
YSR Pension Kanuka	1,091
Andhra Pradesh State Minorities Finance Corporation	715
Andhra Pradesh State Christian Finance Corporation	132
Incentives to Imams and Mouzans	126
PLG01-Planning, Secretariat	
Gadapa Gadapaku Mana Prabhutvam	533
Pulivendula Area Development Agency	100
PRR03-Panchayat Raj Engineering Department	
AIIB (Asian Infrastructure Investment Bank) - Andhra Pradesh Rural Road Project	731
PRADHAN MANTRI GRAM SADAK YOJNA [AP155]	875
Panchayat Raj Roads	149
PRR05-Rural Development Department	
Mahatma Gandhi National Rural Employment Guarantee Programme[AP123]	5,000
Interest Free Loans to DWACRA Women (Vaddileni Runalu)	700
NATIONAL RURAL LIVELIHOOD MISSION [AP168]	425
Bore Wells under YSR Rythu Bharosa	252
INDIRA GANDHI NATIONAL OLD AGE & WIDOW PENSION SCHEME	317
Pradhan Mantri Krishi Sinchayi Yojna-Integrated Watershed Development Program[AP167]	100
PRR06-Rural Water Supply Department	
JAL JEEVAN MISSION (JJM)/NRDWM[AP172]	1,410
Swachh Bharat Mission (Grameen DWS)[AP160]	475
Rural Water Supply Schemes under RIDF	37
REV02-Land Administration Department	
YSR Gruha Vasathi	500
REV05-Survey, Settlement and Land Records Department	
Re-Survey of Land	321
REV07-Endowments Department	
Archakas and other employees salary and remuneration fund	120
REV10-Relief and Disaster Management Commissionerate	
Calamity Relief Fund	2,000
SEI01-Department of Skills Development and Training, Secretariat	
Deen Dayal Upadhyaya Grameen Kaushalya Yojana DDUGKY (NRLM)[AP224]	199

Skill Development Training Programmes	175
SOW02-Social Welfare Department	
Andhra Pradesh Scheduled Castes Corporations	4,360
YSR Pension Kanuka	3,914
Providing free power to SC House holds	300
Post-Matric Scholarship to SCs[AP232]	172
PM AJAY - SCA to SCSP [AP193]	150
PM AJAY - Adarsh Gram Yojana [AP304]	53
SMEPCRA-1995 AND PREVENTION OF ATROCITIES ACT 1989 [AP233]	50
Pre-Matric Scholarship to SCs[AP148]	40
SMEPCRA-1995 AND PREVENTION OF ATROCITIES ACT 1989 - SPECIAL COURTS[AP152]	36
SMEPCRA-1995 AND PREVENTION OF ATROCITIES ACT 1989 - INTERCASTE MARRIAGES[AP198]	33
Special Criminal Courts dealing with offences under the Indian Penal Code and Protection of Civil Rights Act, 1955 against Scheduled Castes and Scheduled Tribes	31
Best Available Schools	25
SOW03-Tribal Welfare Department	
YSR Pension Kanuka	1,269
POST MATRIC SCHOLARSHIP to STs[AP187]	78
Reimbursement of Electricity Charges	70
Financial Assistance to Public Sector and Other Undertakings	67
Pre- Matric Scholarship for STs [AP215]	50
SPECIAL CENTRAL ASSISTANCE TO TRIBAL SUB-SCHEMES[AP180]	28
DEVELOPMENT OF PARTICULARLY VULNERABLE TRIBAL GROUPS (PVTGs) [AP300]	23
Economic Support Schemes	23
Rejuvenation of Coffee Plantation	20
TRB01-Transport, Roads and Buildings, Secretariat	
Assistance to Andhra Pradesh Road Development Corporation (APRDC)	300
Cost sharing with Railways for construction of New Railway Lines (50%)	150
TRB02-Administration, State Roads and Road Safety Works (RSW), ENC (Roads and Buildings)	
Upgradation of District & Other Roads	400
Construction of Roads and Bridges under Railway Safety Works	258
District and Other Roads	99
Highways Works	40
TRB03-Transport Department	
Road Safety Fund Activities	105
Abhaya Project under Nirbhaya Fund	20
TRB06-Core Network Roads (CRN), Road Development Corporation (RDC) and Public Private Partnership (PPP) Department	

Assignment of Road Development Cess to APRDC	600
Upgradation of State Highways	500
Core Network Roads (Works)	102
Lumpsum provision for PPP Projects	100
Kadapa Annuity Projects	95
Road Safety Works	38
TRB07-Rural Roads, ENC (Roads and Buildings)	
New Development Bank (NDB) - Andhra Pradesh Roads and Bridges Re-construction Project	616
New Development Bank (NDB) - Andhra Pradesh Mandal Connectivity and Rural Connectivity Improvement Project	616
Construction and Development of Road Works under RIDF	200
PRADHAN MANTRI GRAM SADAK YOJNA - RCP LWE[AP266]	39
TRB13-National Highways and Central Road Funds Department	
Subvention From Central Road Fund	400
CENTRAL ROAD INVESTMENT FUND (CRF) [AP221]	400
Amaravathi Ananthapuram National Highway	100
Ordinary Repairs of National Highways	47
WDC02-Women Development and Child Welfare Department	
YSR Sampoorna Poshana	872
SAKSHAM ANGANWADI AND POSHAN 2.0 (ICDS - Anganwadi Services)[AP347]	785
Integrated Child Development Service (ICDS)	716
SAKSAM ANGANWADI AND POSHAN 2.0 (Supplementary Nutrition Programme)[AP351]	622
YSR Sampoorna Poshana & Plus	202
SAKSHAM ANGANWADI AND POSHAN 2.0 - CONSTRUCTION OF ANGANWADI CENTER BUILDINGS UNDER MGNREGA[AP360]	160
MISSION VATSALYA (Child Protection Services and Child Welfare Services)[AP353]	118
SAKSHAM ANGANWADI AND POSHAN 2.0 - Supplementary Nutrition Programme [AP350]	104
SAKSHAM ANGANWADI AND POSHAN 2.0 - CONSTRUCTION OF ANGANWADI CENTER BUILDINGS UNDER ICDS/APIP[AP349]	90
Construction of Buildings for Anganwadi Centres	51
YTC06-Sports Authority of Andhra Pradesh (SAAP)	
Assistance to Sports Authority of Andhra Pradesh	50
Construction of Stadia and Modernization of Sports facilities	50

12.00 PM

MR.SPEAKER: Now, Minister for Agriculture, Cooperation and Marketing will present the Agriculture and Allied Sectors statement (Budget) for 2023 – 2024.

(వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి మధ్యాహ్నం గం.12.01ని.లకు శాసనసభలో 2023–24 వ్యవసాయ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు.)

2023-24 వ్యవసాయ బడ్జెట్ ప్రసంగం

గౌరవ సభాపతి, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, సహచర మంత్రివర్యులు గౌరవ సభ్యులందరికీ నా హృదయపూర్వక నమస్కారములు.

మట్టిని ప్రేమించి... స్వేదాన్ని చిందించి.. సిరులు పండించే రైతన్నలకి సభాముఖంగా శిరసు వంచి నమస్కరిస్తున్నాను.

మానవత్వం మేఘమై.. మోడువారిని జీవితాలపై వర్షించినట్లు... అధికారం చేపట్టిన తొలిరోజు నుంచి అన్నదాతల పాలిట ఆపద్బాంధవుడయ్యాడు జగనన్న... నానాటికి పెరిగిపోతున్న పెట్టుబడుల నేపథ్యంలో... వ్యవసాయాన్ని పండగలా చేస్తామని వెన్నుతట్టి నిలిచిన కృషీవలుడు... కర్షకుడి కంటనీరు తుడిచి.. నేను ఉన్నాను...విన్నాను...ఉంటాను.. అని భరోసా కల్పించిన ధీశాలి..

విత్తనం నుంచి ఎరువులు, పురుగుమందుల దాకా... రాయితీ యంత్రపరికరాల నుంచి డ్రోన్ల వరకూ... పెట్టుబడి రాయితీ నుంచి పంటల బీమా వరకూ.. పంట ఉత్పత్తుల సేకరణ నుంచి విక్రయం వరకూ.... అన్నీ రైతు ముంగిటే లభించేలా రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పి వ్యవసాయంలో విప్లవం తీసుకొచ్చారు.

దుక్కి నుంచి దిగుబడుల వరకూ... పొలం పనుల నుంచి ఫలసాయం వరకూ రైతులను చేయి పట్టి నడిపిస్తున్న శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సంకల్పసిద్ధిని. . చిత్తశుద్ధిని చూసి.. ప్రకృతి పరవశించింది. . వరుణుడు సైతం హర్షిస్తూ వర్షించగా.. ఇంతకంటే ఇంకేం కావాలంటూ... రైతు మోమున చిరునవ్వు వికసించింది... కరువు సైతం నివ్వెరపోయి.. పారిపోయింది.

గత పాలకుడి ఐదేళ్ల పాలనలో కరువు ఆయనతో జతకట్టింది.... ఏటా వందలాది మండలాలు కరువు బారిన పడ్డాయి. గత 44 నెలల్లో జగనన్నతో వరుణుడు చెలిమి చేశాడు... పంట చేలు కంకులతో కళకళలాడాయి. ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించాల్సిన అవసరం రాలేదు.

ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తీర్చిదిద్దాలన్నదే నా చిరకాల స్వప్నం .. అని ఆనాడు దివంగత మహానేత డా॥ వై.ఎస్.ఆర్. అన్నారు. ఆ స్వప్నాన్ని నిజం చేయడానికి నడుం కట్టిన దీక్షాదక్షుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు.

రైతు సంక్షేమమే రాష్ట్ర సౌభాగ్యమని మనసా... వాచా... కర్మణా... నమ్మి నిత్యం రైతు శ్రేయస్సుకోసం తపించే కృషీవలుడు మన పాలకుడు. అందుకే మన రాష్ట్ర వ్యవసాయ రంగం అగ్రపథంలో దూసుకెళ్తోంది. గత రెండేళ్ళుగా **వ్యవసాయ, అనుబంధ రంగాలలో జాతీయాభివృద్ధి రేటుకన్నా మన రాష్ట్ర వృద్ధి రేటు అధికమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.** 2021-22లో జాతీయ స్థాయిలో 10 శాతం వృద్ధి కాగా, రాష్ట్రం 13.07 శాతం వృద్ధి సాధించింది. అదేవిధంగా 2022-23లో జాతీయ స్థాయిలో 11.2 శాతం వృద్ధి నమోదు కాగా, రాష్ట్ర వృద్ధి రేటు 13.18 శాతం నమోదైంది. (*ప్రస్తుత ధరల ఆధారంగా లెక్కించిన వృద్ధి రేటు)

అధ్యక్షా!

మన ప్రభుత్వం వచ్చిన ఈ 44 నెలల కాలంలో రైతు పక్షపాతి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారు చిరునవ్వుతో వ్యవసాయ, ఇతర అనుబంధ రంగాల కోసం సుమారు 1లక్షా 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిన విషయాన్ని ప్రకటిస్తున్నాం. ఇందులో రైతు భరోసా-పి.ఎమ్.కిసాన్ కోసం రూ. 27062.09 కోట్లు, సున్నావడ్డీ పంట ఋణాల కోసం రూ.1442.66 కోట్లు, ఉచిత పంటల బీమా కోసం రూ.6684.84 కోట్లు, పంట నష్టపరిహారంగా రూ. 1911.81 కోట్లు, ధాన్యం కొనుగోలుకు రూ. 55401.58కోట్లు, ఇతర పంటల ఉత్పత్తుల కొనుగోళ్ళ కోసం రూ.7156 కోట్లు, శనగ రైతులకు బోనస్‌గా రూ300 కోట్లు, రూ. 691 కోట్ల విలువ గల యంత్ర పరికరాలతో వై.ఎస్.ఆర్. యంత్ర సేవా పథకంలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల ఏర్పాటుకు రూ.240.67 కోట్ల సబ్సిడీ, ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ మరియు పగటిపూట 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపునకు మరియు గత ప్రభుత్వ విద్యుత్ బకాయిలతో సహా రూ.53,645 కోట్లు ఇప్పటివరకు చెల్లించిందని ఈ సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా..

"రైతు సహా గ్రామీణ ప్రజలంతా సంతోషంగా ఉండాలంటే వ్యవసాయాన్ని ఒక విశాల దృక్పథం, కార్యాచరణతో అభివృద్ధి చేయాల్సి ఉంది".. అని ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త "డా|| ఎమ్.ఎస్. స్వామినాథన్" అన్నారు. దాన్ని పూర్తిగా అవగతం చేసుకొని ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు మా గౌరవ ముఖ్యమంత్రివర్యులు..

మాట ఇచ్చినదానికన్నా మిన్నగా .. చెప్పినదాని కన్నా ఎక్కువగా. . రైతులకిస్తున్న ప్రభుత్వం మాది.

1. **వ్యవసాయ శాఖ:**

కర్షక దేవాలయాలుగా రైతు భరోసా కేంద్రాలు:

రైతు ఏది అడిగినా లేదు.. కాదనకూడదని మా ప్రియతమ ముఖ్యమంత్రి చెబుతుంటారు.. ఆయన బాటలోనే మేము నడుస్తున్నాం .. ఆ ఆశయ సాధనలో తొలి అడుగుగా ఏర్పడినవి రైతు భరోసా కేంద్రాలు.

రైతుకు తన పల్లెలోనే తనకు అవసరమైన నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందులు లభ్యం కావాలి. రైతు కోరుకున్న వెంటనే అందించాలి. ఈ లక్ష్య సాధనకే రాష్ట్రంలోని 10,778 రైతు భరోసా కేంద్రాలు నిత్యం కృషి చేస్తున్నాయి.

మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు 2020వ సం॥లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఉత్పాదకాల విక్రయ కేంద్రాలు, రైతు విజ్ఞాన కేంద్రాలు రెండింటిని ఏకీకృతం చేసి కావలసిన మౌలిక సదుపాయాలైన కియోస్క్, టి.వి.లతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఆర్.బి.కెల వద్ద బ్యాంకింగ్ సదుపాయాలు కూడా అందిస్తున్నాం.

ఇలాంటి వ్యవస్థ దేశంలోనే ప్రప్రథమం అని సగర్వంగా తెలియ చేస్తున్నాము. గ్రామ స్థాయిలోనే పారదర్శకంగా **"విత్తనం నుండి పంట విక్రయం వరకు"** వ్యవసాయ మరియు అనుబంధ రంగాల సేవలను రైతు భరోసా కేంద్రాలు అందిస్తూ రైతుల ఆదాయాన్ని, జీవనోపాధిని పెంపొందిస్తున్నాం.

రైతు భరోసా కేంద్రాలు 1.సేవలు వితరణ, 2.నాణ్యమైన ఉత్పాదకాల పంపిణీ, 3.రైతుల్లో సామర్థ్యం పెంపుదల, విజ్ఞాన ప్రచారం, 4. పంటల ఉత్పత్తుల కొనుగోలు అనే నాలుగు మూల స్థంభాల ఆధారంగా పనిచేస్తూ, నిపుణులైన వి.ఎ.ఎ. / వి.హెచ్.ఎ. / వి.ఎస్.ఎ. మరియు వి.ఎ.హెచ్.ఎ / వి.ఎఫ్.ఎ.ల ద్వారా రైతులకు కావలసిన సేవలను గ్రామ స్థాయిలోనే అందించడం జరుగుతోంది.

ఆర్.బి.కెలకు శాశ్వత భవనాలు:- రైతు సంక్షేమంలో ఏ మాత్రం వెనుకడుగు వేయని ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలకు సొంత భవనాలు సమకూర్చేందుకు ముందడుగు వేసింది. మొత్తం 10,778 కేంద్రాలకు గాను, 535 (172 అర్బన్, 363 గ్రామీణ) సొంత భవనాలు ఉన్నాయి. మిగిలిన 10,243 కేంద్రాల శాశ్వత భవనాల నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరయ్యాయి.

ఇందులో 1,513 భవనాల నిర్మాణం పూర్తయ్యి, సొంత భవనాల నుండి ఆర్.బి.కెలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. 8,730 ఆర్.బి.కె భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది.

దేశంలోని రాష్ట్రాలన్నీ మన రాష్ట్రం వైపు చూస్తున్నాయి. రైతుల అభ్యున్నతి, సంక్షేమానికి గ్రామ స్థాయిలో వారధిగా పనిచేస్తున్న రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రశంసిస్తున్నాయి. అనుసరించడానికి ఆలోచిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గత గవర్నర్‌తో పాటు నీతి ఆయోగ్ ఛైర్మన్, సభ్యులు, జర్మనీ నుంచి ఇథియోపియా వరకు వివిధ దేశాల ప్రతినిధులు ఈ కేంద్రాల సేవలను ప్రత్యక్షంగా పరిశీలించి అభినందించారు.

కేరళ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, తెలంగాణ రాష్ట్రాల వ్యవసాయ శాఖ ప్రతినిధులు, మంత్రులు ఈ వ్యవస్థను తమ రాష్ట్రాలలో అమలు చేయడానికి సన్నద్ధం అవుతుండటం మన రాష్ట్రానికి గర్వకారణం.

2022-23 సంవత్సరానికి మన దేశం తరపున ఎఫ్.ఎ.ఓ.ఛాంపియన్ అవార్డుకు రైతు భరోసా కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయి.

మన రాష్ట్రంలో ఆర్.బి.కెల ద్వారా చేపట్టిన వ్యవసాయ విస్తరణ సేవలను, సమీకృత సమాచార కేంద్రాన్ని (ICC) అధ్యయనం చేయడానికి అక్టోబర్ 2022లో ప్రపంచ బ్యాంక్ సౌత్ - సౌత్ నాలెడ్జ్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం క్రింద ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, ఇథియోపియా వ్యవసాయ బృందం రాష్ట్రంలో పర్యటించారు. ఈ తరహా విస్తరణ సేవలను ఇథియోపియా దేశంలో అమలు చేసే విషయమై అధ్యయనం చేయడానికి ఈ బృందం మళ్ళీ మే నెలలో రానుంది.

''వ్యవసాయ మరియు అనుబంధ రంగాల ప్రగతిలో

రైతు భరోసా కేంద్రాలు ఒక మేలిమలుపు''

ఈ రైతు భరోసా కేంద్రాలను మరింత పటిష్టం చేసి వాటిని కర్షక దేవాలయాలుగా తీర్చిదిద్దాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం.

ఆర్.బి.కె ఛానల్: రెండు లక్షల మంది సబ్‌స్క్రైబర్లతో ఆర్.బి.కె యుట్యూబ్ ఛానల్ రైతులకు వివిధ పంటలు, సాగు పద్ధతులు, తెగుళ్ల నివారణపై శాస్త్రవేత్తల సమయానుకూల సలహాలతో కూడిన వీడియోలతో రైతుల ఆదరణ చూరగొంటోంది.

రైతు భరోసా మాసపత్రిక: ఈ మాస పత్రిక ద్వారా రైతులకు కాలానుగుణంగా వినూత్న సాగు పద్ధతులు, అధిక దిగుబడులకు మెలకువలు, పంటలపై వచ్చే తెగుళ్ళు, వాటి నివారణోపాయాలు శాస్త్రవేత్తలు - అనుభవజ్ఞులైన రైతులతో తెలియజెప్తున్నాం. ఆర్.బి.కెల ద్వారా లక్ష మందికి పైగా చందాదారులైన రైతులకు అందజేస్తున్నాం.

ఈ రైతు భరోసా కేంద్రాలను మరింత బలోపేతం చేయటానికి 2023-24 బడ్జెట్‌లో రూ.41.55 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి:

మన ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో 175 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. ఇక 2021-22 సంll లో గులాబ్ తుఫాన్, నవంబర్ 2021 అధిక వర్షాలు వచ్చినా కూడా ఆహార ధాన్యాల ఉత్పత్తి 155 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదుకాగా, 2022-23 సంll నికి 169 లక్షల మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యాల దిగుబడులు వస్తాయని అంచనాలు తెలియజేస్తున్నాయి.

వై.ఎస్.ఆర్. రైతు భరోసా – పి.ఎమ్.కిసాన్:

అధ్యక్షా ..

రైతుకి సాయం సకాలంలో సక్రమంగా అందాలన్నదే మా సి.ఎమ్. ఆశయం.

ఈ ఆశయ సాధనకు ప్రవేశపెట్టిందే వై.ఎస్.ఆర్.రైతు భరోసా – పి.ఎమ్.కిసాన్ పెట్టుబడి సాయం. ఈ సొమ్మును రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్న ప్రభుత్వం మాదేనని సగర్వంగా తెలియజేస్తున్నాను.

ఈ పథకం ద్వారా 2022-23 సంllలో ఒక్కొక్క రైతు కుటుంబానికి రూ.13500/- చొప్పున 51.12 లక్షల రైతు కుటుంబాలకు, రూ.6944.50 కోట్లు జమ చేశాం. దేశంలో ఎక్కడాలేని విధంగా కౌలు రైతులు, అటవీ భూముల సాగు దారులకు (ROFR) కూడా ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక

రాష్ట్రం మనదనే విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 2019 నుండి ఇప్పటివరకు ఈ పథకం క్రింద మొత్తం రూ.27062.09 కోట్లు ఇచ్చాం.

రైతులకు లబ్ధి చేకూర్చే వై.ఎస్.ఆర్. రైతు భరోసా – పి.ఎమ్.కిసాన్ పథకం అమలు కోసం 2023–24 బడ్జెట్‌లో రూ.7220 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

డా॥ వై.ఎస్.ఆర్.ఉచిత పంటల బీమా:

ఉచిత పంటల బీమాని అందిస్తున్న ఏకైక రాష్ట్రం... మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

దరఖాస్తులు అక్కర్లేదు ... సిఫార్సులతో పనిలేదు.. కమిటీలతో కాలయాపన కాదు.. పంట సాగు చేసి ఈ–క్రాప్ నమోదైతే చాలు.. నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకే సొమ్ములు ... అది జగనన్న ప్రభుత్వ ఘనత.

గతంలో పంటలకు బీమా చేయించుకోవడం అనేది రైతుకు చాలా ఆర్థిక భారం మోపే విధంగా, నమోదు ప్రక్రియ కూడా చాలా క్లిష్టంగా ఉండేది. ఈ పరిస్థితిలో మార్పు తేవాలన్న దృఢసంకల్పంతో సాగు చేసిన ప్రతీ ఎకరాన్ని (బీమా క్రింద ఎంపిక చేసిన పంటలకు) రైతుపై ఏమాత్రం ఆర్థిక భారం లేకుండా బీమా రక్షణ కల్పించే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ఏర్పాటయ్యాక డా॥ వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా ప్రకటించి కేవలం ఈ–క్రాప్ ఆధారంగా అమలు చేయడం జరుగుతోంది.

సకాలంలో బీమా పరిహారాన్ని అందించడంలో కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఖరీఫ్ 2021కి సంబంధించిన బీమా పరిహారం రూ.2977.82 కోట్లు తదుపరి సీజన్ (ఖరీఫ్ 2022) ప్రారంభానికి ముందుగానే అనగా జూన్ 2022లో చెల్లించడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం అభ్యర్ధన మేరకు, 2022–23లో డా॥ వై.ఎస్.ఆర్. ఉచిత పంట బీమాను యధాతథంగా PMFBYతో కలిసి సంయుక్తంగా అమలు చేయడానికి రాష్ట్రం అంగీకరించింది.

ఈ విధంగా ఉచిత పంటల బీమా పథకాన్ని వినూత్నంగా రూపొందించి, యూనివర్సల్ కవరేజ్ సాధించిన మొట్టమొదటి రాష్ట్రంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రప్రభుత్వం కూడా వివిధ వేదికలపై ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. వేరే రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ మోడల్‌ను అనుసరించి అందరు రైతులకు పూర్తి స్థాయిలో బీమా రక్షణ కల్పించే దిశగా ఆలోచన చేస్తున్నాయి.

మన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఈ పథకం ద్వారా రూ.6684.84 కోట్లు బీమా పరిహారం చెల్లించాం.

2022-23 సంవత్సరానికి గాను దిగుబడి ఆధారంగా మరియు వాతావరణం ఆధారంగా అమలు చేసే పంటలను గుర్తించి ఉచిత పంటల బీమా అమలు చేయడం జరుగుతోంది. రైతులు ఎటువంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే బీమాకు సంబంధించిన పూర్తి ఆర్థిక భారం తీసుకుంటుంది. మళ్ళీ సీజన్ ప్రారంభానికి మునుపే బీమా పరిహారం నష్టపోయిన ప్రతీ రైతుకు అందేలా పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహిస్తోంది.

2023-24 ఆర్థిక సంవత్సరానికి డా|| వై.ఎస్.ఆర్ ఉచిత పంటల బీమా పథకం అమలుకు రూ. 1600 కోట్లు బడ్జెట్ ప్రతిపాదించడమైంది.

డా|| వై.ఎస్.ఆర్. సున్నావడ్డీ పంట ఋణాలు :

సున్నావడ్డీ రాయితీ ... జగనన్నదే ఆ ఖ్యాతి ..

చిన్న, సన్నకారు మరియు వాస్తవ సాగుదారు రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా ఎక్కువ మంది రైతులు సంస్థాగత ఋణాలు పొందేలా చూడడం కోసం మన రాష్ట్ర ప్రభుత్వం డా || వై.ఎస్.ఆర్. సున్నావడ్డీ పంట ఋణాల పథకాన్ని ఖరీఫ్ 2019 నుండి అమలు చేస్తోంది. ఎవరైతే ఒక లక్ష రూపాయల లోపు బ్యాంకులో పంట ఋణాలు తీసుకొని ఒక సంవత్సరంలోపు తిరిగి చెల్లించిన రైతులకు వడ్డీ రాయితీ ప్రభుత్వం నేరుగా వారి పొదుపు ఖాతాలకు జమ చేస్తోంది. ఈ పథకం ఋణాలను సకాలంలో తిరిగి చెల్లించేలా రైతులలో ఆర్థిక క్రమశిక్షణను పెంపొందిస్తోంది.

ఆ విధంగా 2022-23 సంవత్సరంలో, రబీ 2020-21 మరియు ఖరీఫ్ 2021 సీజన్‌లలో తీసుకున్న పంట ఋణాలపై రూ.160.55కోట్ల సున్నా వడ్డీ రాయితీని 8.22 లక్షల మంది రైతుల ఖాతాలకు నేరుగా జమ చేశాం.

2019 నుండి ఇప్పటి వరకు రూ.1442.66 కోట్లు సున్నావడ్డీ రాయితీని ఈ పథకం క్రింద చెల్లించాం.

రైతులకు ఆర్థిక వెసులుబాటు కల్పించే ఈ పథకం అమలుకు 2023-24 సం ll బడ్జెట్‌లో రూ.500 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

ఆర్.బి.కె స్థాయిలో విత్తన పంపిణీ :

గ్రామాల్లో రైతు చెంతకే విత్తనం అందించాలనేది మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారి కోరిక. ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల వద్దనే విత్తన పంపిణీ విజయవంతంగా చేపట్టాం.

విత్తనం కోసం రైతు వ్యయప్రయాసల భారాన్ని తప్పించాం. రైతులు తమకు కావలసిన విత్తనం కోసం సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకుంటే చాలు, వారికి రాయితీ విత్తనమైనా మరే విత్తనమైనా రైతు ముంగిటకే తీసుకొచ్చి ఇస్తున్నాం.

ఏ.పి. సీడ్స్ సంస్థ ద్వారా పంపిణీ చేస్తున్న విత్తనాల నాణ్యత విషయంలో రాజీ లేదు. రైతుకు సంతృప్తి కలగకపోతే వాటిని వెనక్కి తీసుకొని మరో విత్తనం అందించే స్థాయికి ఈ సంస్థను తీర్చిదిద్దాం.

2022-23 సంllలో ఇప్పటి వరకు 12.56 లక్షల మంది రైతులకు 7.17 లక్షల క్వింటాళ్ళ నాణ్యమైన విత్తనాలను రూ.202.66 కోట్ల రాయితీపై దిగ్విజయంగా పంపిణీ చేశాం.

ఏ.పి. సీడ్స్‌కు అవార్డుల పంట: రైతులకు ఆర్.బి.కెల ద్వారా నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాలు పంపిణీ చేసినందుకు ఏ.పి. సీడ్స్ సంస్థ పలు అవార్డులు - 2021 నుంచి వరుసగా రెండేళ్ళు జాతీయ స్థాయిలో టైమ్స్ నౌ సంస్థ నుండి Governance Now 8th & 9th PSU National Award, ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ ఫుడ్ & అగ్రికల్చర్ నుండి **ఇండియన్ అగ్రి బిజినెస్ అవార్డు** మరియు **స్కోచ్ అవార్డులు** దక్కించుకున్నది.

2023-24 సంవత్సరానికి రాయితీ విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

ఆర్.బి.కెల ద్వారా భూసార పరీక్షలు:

"మొక్క ఎదగాలంటే కావాల్సింది నాణ్యమైన మట్టి..

నేలలో పోషక లోపం రాబోవు తరాలకు నష్టం"...

నాణ్యమైన విత్తనాలను ఆర్.బి.కెల ద్వారా పంపిణీ చేయడంతో పాటు మట్టిని సారవంతం చేయడానికి ఈ సంవత్సరం ప్రతీ ఆర్.బి.కె స్థాయిలో సుమారు 5 లక్షల మట్టి నమూనాలను తీసి, విశ్లేషణ ఫలితాలను 'సాయిల్ హెల్త్ కార్డు' రూపంలో రైతులకు అందజేస్తాం. నేలలోని పోషక విలువలను పెంచడానికి సూచనలతో పాటు సూక్ష్మపోషక ఎరువులను కూడా ఈ సంవత్సరం ఆర్.బి.కెల ద్వారా అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకుంటున్నాం.

ఆర్.బి.కేల ద్వారా ఎరువుల సరఫరా :

2022-23 సంవత్సరానికి గాను రాష్ట్రం మొత్తానికి 36 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా 40.46 లక్షల టన్నుల ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగింది.

బహిరంగ మార్కెట్‌కు ధీటుగా 10,610 ఆర్.బి.కెల ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులను ఎ.పి. మార్క్‌ఫెడ్ నేతృత్వంలో అందించేందుకు చర్యలు తీసుకున్నాం.

2022-23లో రూ.450కోట్ల విలువ గల 3.77లక్షల టన్నుల ఎరువులను 10.15లక్షల మంది రైతులకు ఆర్.బి.కెల ద్వారా అందించాం.

ఆర్.బి.కెల ద్వారా ఎరువులు సరఫరా చేయడం వలన మారుమూల గ్రామాల్లో కూడా రైతు ముంగిటకు ఎరువులు అందించాం. దీనివలన రైతుకు ప్రతి బస్తాకు 10నుండి 20రూపాయల ఖర్చు తగ్గించగలిగాం.

ఎరువుల సరఫరాలో ఒడుదొడుకులను అధిగమించడానికి ఎ.పి.మార్క్‌ఫెడ్‌ను నోడల్ వ్యవస్థగా గుర్తించి లక్ష యాభై వేల టన్నుల బఫర్ నిల్వలు ఉంచడం ద్వారా ఎక్కడా ఎరువుల కొరత రాకుండా చూడగలిగాం. అంతేకాకుండా ఆర్.బి.కెలలో 50వేల టన్నులు ఎప్పుడూ నిల్వ ఉండేలా చూడడం వలన ఈ సంవత్సరం సమర్థవంతంగా ఎరువులు సరఫరా చేయగలిగాం.

గౌరవ ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు రానున్న ఆర్థిక సంవత్సరంలో 10లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులతో పాటు, సూక్ష్మ పోషకాల ఎరువులు మరియు నీటిలో కరిగే ఎరువులను ఆర్.బి.కెల ద్వారా సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

రైతులే పంటల రూపకర్తలుగా ... వ్యవసాయ సలహా మండళ్ళు (AABs):

వ్యవసాయంలో సమస్యలు, పంటల ప్రణాళికలకు సూచనల నుంచి ప్రతీ అంశములో రైతు భాగస్వామ్యం ఉండాలన్న ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారి సంకల్పానికి రూపం ఈ వ్యవసాయ సలహా మండళ్ళు.

రాష్ట్ర, జిల్లా, మండల మరియు ఆర్.బి.కెల స్థాయిలో వ్యవసాయ సలహా మండళ్లు ఏర్పాటు చేసింది. ఇలా వివిధ స్థాయిల్లో ఏర్పాటైన వ్యవసాయ సలహా మండళ్లు పంటల ప్రణాళిక మరియు ఆర్.బి.కె పరిధిలోని వివిధ వ్యవసాయ, అనుబంధ కార్యక్రమాలను పర్యవేక్షిస్తాయి.

వ్యవసాయంలో అపార అనుభవం ఉన్న అభ్యుదయ రైతులు జిల్లా స్థాయిలో ప్రతీ శాసనసభ నియోజకవర్గం నుంచి ఒకరు చొప్పున, మండల స్థాయిలో 10మంది చొప్పున, ఆర్.బి.కె స్థాయిలో 10మంది చొప్పున సభ్యులుగా ఉంటారు. ఈ వ్యవసాయ సలహా మండళ్లలో తప్పనిసరిగా మహిళా రైతులు, కౌలు రైతులు మరియు ఆయా ప్రాంతాల ప్రాధాన్యతను బట్టి ఆక్వా రైతులు కూడా సభ్యులుగా ఉన్నారు.

వ్యవసాయ సలహా మండళ్లు ప్రతీ నెల ఆర్.బి.కె స్థాయిలో మొదటి శుక్రవారం, మండల స్థాయిలో రెండవ శుక్రవారం, జిల్లా స్థాయిలో మూడవ శుక్రవారం సమావేశమై గ్రామ/మండల/జిల్లా స్థాయిలో వచ్చే ప్రతీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తాయి. జిల్లా స్థాయిలో గుర్తించిన సమస్యలను రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరిస్తున్నాం.

ప్రకృతి వైపరీత్యాలుః

దేశానికి వెన్నెముక అయిన రైతు వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతిన్న పంటల వలన రైతులకు ఆర్థిక నష్టం జరుగుతోంది. ఆ విధంగా నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించడం ద్వారా వ్యవసాయంలో వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నాం.

గత పాలకుడి పాలనలో ఏటా వందకు పైబడి మండలాలు కరువు బారిన పడేవి. అదే మనందరి ప్రభుత్వంలో గత 44 నెలల్లో ఏనాడు ఒక్క మండలం కూడా కరువు ఛాయల్లోకి వెళ్లలేదు. వర్షాలు సమృద్ధిగా కురిశాయి.. రెయిన్ గన్స్ అవసరమే రాలేదని గుర్తు చేస్తున్నాను.

రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు ఆ పంట సీజన్ ముగిసేలోగానే పెట్టుబడి రాయితీ అందజేసే సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిన ఘనత మా ముఖ్యమంత్రిది. గతంలో పంట నష్టం జరిగినప్పుడు పరిహారం ఇవ్వడానికి 2 లేదా 3ఏళ్లు కూడా పట్టేది. కొన్ని సందర్భాల్లో అసలు చెల్లింపులే చేయలేదు.

ఖరీఫ్ 2022లో అధిక వర్షాలు, వరదలు కారణంగా 60,831ఎకరాలలో వ్యవసాయ, ఉద్యాన పంటలు నష్టపోయిన 45,998 మంది రైతులకు రూ.39.40కోట్లు నవంబర్ 2022లో అనగా ఖరీఫ్ పంట కాలం ముగిసేలోగా చెల్లించాం.

రబీ 2022-23 కాలం డిసెంబర్ నెలలో సంభవించిన మాండస్ తుపాను కారణంగా 149312 ఎకరాలలో వ్యవసాయ, ఉద్యాన పంటలు నష్టపోయిన 91,237మంది రైతులకు రూ.76,987కోట్లను ఈ ఫిబ్రవరి 28నాడు అనగా రబీ పంటకాలం ముగియక ముందే రైతుల ఖాతాల్లోకి విడుదల చేయడం జరిగింది.

ఇంతేకాకుండా 2018లో సంభవించిన తిత్లి తుపాను వలన శ్రీకాకుళం జిల్లాలోని జీడి మామిడి, కొబ్బరి పంటలు నష్టపోయిన 90,789మంది ఉద్యాన రైతులకు "అదనపు పరిహారం" గా జూన్ 2022న రూ.182.60కోట్లను విడుదల చేయడం జరిగింది.

మన ప్రభుత్వం వచ్చిన తరవాత ఇప్పటివరకు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులందరికీ రూ.1911.81కోట్లు పెట్టుబడి రాయితీ అందజేసి ఆదుకున్నాం.

ప్రకృతి విపత్తుల సహాయ నిధి క్రింద 2023-24 బడ్జెట్‌లో రూ.2000కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

వ్యవసాయ రుణాలు:

మన రాష్ట్ర ప్రభుత్వం వివిధ బ్యాంకుల ద్వారా 2019 నుంచి ఇప్పటివరకు రూ.6.01లక్షల కోట్లు (కౌలు రైతుల రుణాలతో సహా) వ్యవసాయ రుణాలు మంజూరు చేసింది.

అంతేకాకుండా మన ప్రభుత్వం కౌలు సాగుదారులకు ప్రాధాన్యతనిచ్చి ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కు 2019చట్టం అమలుచేస్తూ ఇప్పటివరకు 9.28లక్షల మంది కౌలు రైతులకు రూ.6229.28కోట్ల పంట రుణాలు మంజూరు చేసింది. సి.సి.ఆర్.సికార్డును పొందిన కౌలు రైతులందరికీ ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు భరోసా, సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా పథకం, సబ్సిడీపై విత్తనాలు, పంట కొనుగోళ్లు వంటి పథకాల ద్వారా లబ్ధిని అందిస్తున్నాం.

డా.వై.ఎస్.ఆర్. పొలంబడి:

వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి, మేలైన వ్యవసాయ పద్ధతుల ద్వారా పంట దిగుబడులను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా డా.వై.ఎస్.ఆర్ పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. పంట సాగులో ఖర్చులను తగ్గించేందుకు అవసరమైన నిర్ణయాలను తీసుకునే సాధికారతను రైతులకు డా.వై.ఎస్.ఆర్. పొలంబడి కల్పిస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తోంది.

రైతులు పండించిన నాణ్యమైన ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్‌లో మంచి ధర కల్పించడంతోపాటు, ఎగుమతి అవకాశాలను మెరుగుపరిచే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 2022-23 రబీ సీజనులో మేలైన వ్యవసాయ పద్ధతులు, సర్టిఫికేషన్ అంశాలను డా.వై.ఎస్.ఆర్. పొలంబడి కార్యక్రమంతో సమీకృతం చేయడం జరిగింది. ఈ ప్రక్రియను అమలుచేయటానికి, ప్రతి జిల్లాలో 100హెక్టార్ల విస్తీర్ణంలో ఒక క్లస్టర్ చొప్పున మొత్తం 26 జిల్లాల్లో ఏర్పాటుచేసి ఈ క్లస్టర్‌లో మేలైన యాజమాన్య పద్ధతులు, సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది.

2022–23సంవత్సరంలో రాష్ట్రంలో 29.54కోట్ల రూపాయల వ్యయంతో 14,402 పొలంబడి కార్యక్రమాలను నిర్వహించి, 4.32లక్షల మంది రైతులకు శిక్షణ ఇచ్చింది. అదే విధంగా 2023–24 సంవత్సరంలో రూ.13.33కోట్ల వ్యయంతో 1.95లక్షల మంది రైతులకు శిక్షణ ఇచ్చేందుకు 6,500 పొలంబడి కార్యక్రమాలను నిర్వహించుటకు ప్రణాళిక చేశాం.

డా.వై.ఎస్.ఆర్. సమగ్ర వ్యవసాయ పరీక్షా కేంద్రాలు (ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్స్)ః

రైతులు వినియోగించే ఉత్పాదకాల నాణ్యతా ప్రమాణాలు ధృవీకరించి, వారికి అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో ఏర్పడినవే డా.వై.ఎస్.ఆర్. ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్స్. నియోజకవర్గ స్థాయిలో 147, జిల్లా స్థాయిలో మరో 9 ల్యాబ్స్ మరియు 4 రీజనల్ కోడింగ్ సెంటర్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోంది. ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో 70 ప్రయోగశాలలు సేవలు అందిస్తుండగా మిగిలినవి వచ్చే ఖరీఫ్ పంటకాలానికి అందుబాటులోకి రానున్నాయి.

ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్స్ కోసం 2023–24 బడ్జెట్‌లో రూ.37.39కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

రైతులకు ఎక్స్‌గ్రేషియాః

అన్నదాతకు ఎంతటి కష్టమొచ్చినా ఆత్మహత్యకు పాల్పడకూడదు. దురదృష్టవశాత్తు అలాంటి విషాధం సంభవిస్తే, ఆ బాధిత కుటుంబానికి తక్షణం అండగా నిలవాలన్నదే ముఖ్యమంత్రి నిర్దేశం. అందుకు 7లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నది. నిత్యం రైతు సంక్షేమం గురించి ఆలోచించే మా ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మా ఆకాంక్ష.

రైతుల ఎక్స్‌గ్రేషియా కోసం 2023–24 బడ్జెట్‌లో రూ.20కోట్లు ప్రతిపాదిస్తున్నాం. రాయితీపై వ్యక్తిగతంగా వ్యవసాయ యంత్ర పరికరాలుః

వ్యవసాయానికి యాంత్రీకరణ చాలా అవసరం. కూలీల లభ్యత తగ్గడం, వ్యయం పెరగడం వంటి విషయాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రభుత్వం మొదటి నుంచి యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే కమ్యూనిటీ హైరింగ్ కేంద్రాలు ఆర్.బి.కేలకు అనుసంధానం చేసి అద్దె ప్రాతిపదికన గ్రామంలోని రైతులకు వ్యవసాయ యంత్ర సేవలు అందిస్తూ ఉండగా రైతుల కోరిక మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలో 3.5లక్షల మంది సన్నకారు రైతులకు స్ప్రేయర్లు, 3.5లక్షల మంది సన్న, చిన్నకారు రైతులకు టార్పాలిన్లు 50శాతం రాయితీపై అందించాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారు నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం రూ.455కోట్లు ఖర్చు చేయనున్నాం.

వ్యవసాయంలో నవశకానికి నాంది... కిసాన్ డ్రోన్లు....

వ్యవసాయంలో ఆధునికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఎప్పటికప్పుడు రైతులకు చేరువ చేయాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు సూచించారు. అందుకు అనుగుణంగా ఈ ఏడాది వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ప్రవేశపెడుతున్నాం. పురుగుమందులు, కలుపు మందుల

పిచికారీ డ్రోన్లతో చేయడం వల్ల మందుల వినియోగ పరిమాణం 25శాతం తగ్గుతుంది. దీనివల్ల రైతులకు ఖర్చు తగ్గి నికరాదాయం పెరుగుతుంది. డ్రోన్ల సాయంతో పంటల సస్యరక్షణ తక్కువ కాలంలో ఎక్కువ విస్తీర్ణంలో చేపట్టవచ్చు. విత్తనాలు ఎరువుల వాడకానికి కూడా డ్రోన్లు ఉపయోగపడతాయి. రాష్ట్రంలోని అన్ని ఆర్.బి.కేల్లో 10వేల డ్రోన్‌లను దశల వారీగా రాయితీపై సరఫరా చేసి, వీటి నిర్వహణ కోసం సి.హెచ్.సి. రైతులకు మరియు గ్రామీణ యువతకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇస్తాం.

తొలిదశలో 2023-24సంవత్సరంలో రూ.200కోట్ల విలువ గల డ్రోన్లతో కూడిన 2000 వై.ఎస్.ఆర్. యంత్ర సేవా కేంద్రాలను 40శాతం రాయితీపై ఏర్పాటు చేయనున్నాం. దీనితో గ్రామాల్లోని యువతకు ఉపాధి లభిస్తుంది. రైతులకు డ్రోన్ పైలెట్ శిక్షణను ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్నాం. 2023-24సంవత్సరంలో బడ్జెట్‌లో డ్రోన్ల సాంకేతికత ప్రోత్సాహానికి రూ.80కోట్ల రాయితీ నిధులతో ప్రణాళిక చేశాం.

ఆంధ్రప్రదేశ్ చిరు (సిరి) ధాన్యాల విధానంః

మారుతున్న ప్రజల జీవనశైలి, ఆరోగ్య అలవాట్లు, చిరుధాన్యాల అవసరాన్ని పెంచుతున్నాయి. మన రాష్ట్రం చిరుధాన్యాలకు అత్యంత అనుకూలమైనది. జొన్న, సజ్జ, రాగి, కొర్రలు, సాములు, వరిగలు వంటివి ప్రధానంగా సాగవుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని రానున్న ఐదేళ్లలో 5లక్షల ఎకరాలలో సాగును ప్రోత్సహించాలని నిర్ణయించాం. ఇందుకోసం **"చిరుధాన్యాల సమగ్ర సాగు విధానాన్ని"** తీసుకొచ్చాం.

కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించిన జాబితాలో మూడు (జొన్న, సజ్జ, రాగి) పంటలకు మాత్రమే ఉండటం, మిగతా చిరుధాన్యాలు లేకపోవటం గుర్తించి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారు చొరవ తీసుకుని క్వింటాకు రూ.2,500 చొప్పున కొర్ర, వరిగ, ఊద తదితర చిరుధాన్యాలకు కనీస మద్దతు ధరను ప్రకటించారు.

అలాగే ఒక ప్రాథమిక ప్రాసెసింగ్ యంత్ర సామాగ్రికి 1.25లక్షల రాయితీని రైతులకు అందజేస్తాం. ఆర్.కె.వి.వై. పథకం క్రింద చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడానికి క్షేత్ర సముదాయాల ద్వారా కీలక వనరుల కొనుగోలుకు హెక్టారుకు రూ.6,000 ప్రోత్సాహకాన్ని రైతులకు ప్రభుత్వం అందజేస్తోంది.

"అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023" లో భాగంగా, చిరుధాన్యాల వినియోగంపై శిక్షణ ఇస్తున్నాం. చిరుధాన్యాల సేకరణ, సేకరించిన వాటిని ప్రాసెసింగ్ చేసి రాష్ట్రంలో అంగన్‌వాడి

కేంద్రాలకు, విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమ మెనూలో వీటిని చేర్చినట్లయితే పోషకాహార లోపాలను సవరించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం.

రైతు సంక్షేమానికి, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కీలకంగా నిలుస్తున్న

వ్యవసాయ శాఖకు 2023-24 వార్షిక బడ్జెట్‌లో మొత్తం

రూ.12,369.59కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

2. ఉద్యాన శాఖః

అధ్యక్షా!

రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలనిచ్చే ఉద్యా పంటలైన ఆయిల్ పామ్, బొప్పాయి, నిమ్మ, కోకో, టమోటా, కొబ్బరి, మిరప ఉత్పాకతతో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది.

రాష్ట్రంలో ఉద్యాన పంటలు 44.875లక్షల ఎకరాలు సాగవుతూ 314.78లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదు చేయడం జరిగింది. దేశ పండ్ల ఉత్పత్తిలో 15.60శాతం రాష్ట్రం వాటా కలిగి ప్రథమ స్థానంలో నిలిచిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

2022లో డాక్టర్ వై.ఎస్.ఆర్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను ఐదు ఉద్యాన రైతు ఉత్పత్తిదారుల సంఘాలు అందుకున్నాయి.

ఉద్యాన శాఖ వ్యవసాయ రంగంలో గత సంవత్సరం కంటే 10.56శాతం వృద్ధిని నమోదు చేసింది, 2021-22లో రాష్ట్ర స్థూల విలువ జోడింపు (GVA) కి రూ.52,923కోట్లు అందించింది.

డ్రాగన్ పండు, తైవాన్ జామ, మారిషస్ అనాస, స్ట్రాబెర్రి, జాజికాయ, మిరియాలు వంటి నూతన పంటల నుండి అధిక ఆదాయం పొందడానికి రైతులను ప్రోత్సహించాం. పసుపు, అల్లం, పుదీనా వంటి పంటలలో నూతన వంగడాలను రైతులకు పరిచయం చేశాం. గడచిన 3 సంవత్సరాలలో 2.90లక్షల ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో మెట్ట ప్రాంతంలో వరి, పొగాకు, చెరకు, సరుగుడు, యూకలిప్టస్ మొదలైన తక్కువ లాభదాయకమైన పంటల స్థానంలో ఎక్కువ లాభదాయకమైన ఉద్యాన పంటల క్రిందకు తీసుకురాబడింది.

ఆయిల్ పామ్: రాష్ట్రం ఆయిల్ పామ్ విస్తీర్ణం, (4.80లక్షల ఎకరాలు), ఉత్పత్తి, (18లక్షల మెట్రిక్ టన్నులు/సంవత్సరానికి) మరియు ఉత్పాదకతలో (20 మెట్రిక్ టన్నులు/హెక్టారు) దేశంలోనే మొదటి స్థానంలో ఉంది.

సమర్థవంతమైన పర్యవేక్షణ, వినియోగం కోసం గ్రామ స్థాయి (RBK) వరకు సిబ్బంది నిర్మాణంతో సూక్ష్మ నీటిపారుదల పథకం (APMIP) రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని మొత్తం 26జిల్లాల్లో ఇప్పటివరకు 33.55లక్షల ఎకరాల విస్తీర్ణం సూక్ష్మసేద్యం కింద 11.91లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. 2022-23లో ఇప్పటివరకు 1.44లక్షల ఎకరాలలో అనుమతులు మంజూరవగా, 1.38లక్షల ఎకరాలలో గ్రౌండింగ్ చేయబడింది.

మొత్తం జిల్లాల్లోని వ్యాపారులను అన్ని రైతు ఉత్పత్తిదారుల (FPO) సంఘాలతో అనుసంధానం చేయడానికి రైతు భరోసా కేంద్రాల వద్ద క్లస్టర్ మోడ్‌లో 690కలెక్షన్ సెంటర్లు, 109కోల్డ్ రూమ్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతులు జారీ చేయబడ్డాయి.

1.13లక్షల మెట్రిక్ టన్నుల అరటిని వివిధ దేశాలకు ఎగుమతి చేసినందుకు గాను తిరుచురాపల్లి జాతీయ అరటి పరిశోధన స్థానం – రాష్ట్రానికి అత్యధిక అరటి ఎగుమతి చేసిన రాష్ట్రంగా అవార్డు ఇవ్వడం జరిగింది. 1888మెట్రిక్ టన్నుల మామిడి పంటను వివిధ దేశాలకు మన రాష్ట్రం నుండి ఎగుమతి చేయడం జరిగింది.

వివిధ ఉద్యాన పంటలలో ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత పెంపొందించడానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా 2060 వై.ఎస్.ఆర్. తోటబడి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటుచేసి 69,780మంది ఉద్యాన రైతులకు లబ్ధి చేకూర్చడం జరిగింది.

రైతులకు నాణ్యమైన మొక్కల సరఫరా చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం "ఆంధ్రప్రదేశ్ హార్టీకల్చర్ నర్సరీల (నియంత్రణ) చట్టం" 2010 సవరించింది. ఈ చట్టం కింద ఇప్పటికే దాదాపు 2932 నర్సరీలు నమోదయ్యాయి."

2023-24సంవత్సరంలో ఉద్యాన శాఖ ప్రతిపాదనలు:

సూక్ష్మసేద్యం కింద అదనంగా 3.75లక్షల ఎకరాలను తీసుకురావడం. ఉద్యాన ప్రభుత్వ నర్సరీలలో 8.95లక్షల నాణ్యమైన మొక్కల పదార్థాల ఉత్పత్తి మరియు సరఫరా. వృత్తిపరమైన ఏజెన్సీల

ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి బలోపేతం చేయడం మరియు ఉద్యాన ఉత్పత్తులను మార్కెట్‌లు & కార్పొరేట్‌లకు అనుసంధానం చేయడం.

సూక్ష్మసేద్యం అవసరమున్న ప్రతి రైతుకు డ్రిప్ మరియు స్ప్రింక్లర్ల పరికరాల సరఫరాకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. తద్వారా ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత పెంచడం జరుగుతుంది.

అధ్యక్షా, గత ప్రభుత్వం డ్రిప్ మరియు స్ప్రింకర్ల పరికరాలకు సంబంధించి రూ.969.40కోట్ల బకాయిలు పెడితే ఆ బకాయిలను తీర్చి మరలా రైతాంగానికి నేడు ఒక లక్ష్యాన్ని నిర్దేశించి సూక్ష్మసేద్యం పథకం క్రింద డ్రిప్ మరియు స్ప్రింకర్ల పరికరాలు అందిస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్‌పామ్ (NMEO-OP) క్రింద పామ్ ఆయిల్ మొక్కలను నాటడం కోసం రాయితీ హెక్టారుకు రూ.12,000నుండి రూ.29,000 గణనీయంగా పెంచబడింది. అదే విధంగా నిర్వహణ ఖర్చు మరియు అంతర పంటల ప్రోత్సాహం కోసం రాయితీ ఇవ్వడం జరుగుతుంది. పాత తోటల పునరుద్ధరణలో భాగంగా పాత తోటలలో మళ్లీ మొక్కలు నాటేందుకు ఒక్కో మొక్కకు రూ.250చొప్పున ప్రత్యేక సహాయం అందజేస్తున్నారు.

నేషనల్ బ్యాంబూ మిషన్ పథకం ద్వారా వెదురు పెంపకం, నర్సరీస్ మరియు వెదురుతో వస్తువులు తయారుచేసి తద్వారా ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించడం జరుగుతుంది. ఈ పథకం క్రింద రూ.10కోట్లు వార్షిక ప్రణాళికలో ప్రతిపాదించబడింది.

పర్ డ్రాప్ మోర్ క్రాప్ పథకం క్రింద సూక్ష్మసేద్య పరికరాలను రాయితీపై అందించడానికి రూ.472.50కోట్లు, సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకం క్రింద రూ.83.33కోట్లు, మరియు ఆయిల్‌పామ్ తోటల పెంపకానికి రూ.50కోట్లు 2023-24 వార్షిక ప్రణాళికలో ప్రతిపాదించడమైనది.

ఉద్యాన రైతుల అభ్యున్నతి కోసం 2023-24 సంవత్సరానికి గాను ఉద్యానశాఖకు మొత్తం రూ.656.64కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నాం.

3. పట్టు పరిశ్రమః

రాష్ట్రంలో పట్టుపరిశ్రమ ప్రగతిపథంలో ఉన్నది. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఈ-మార్కెటింగ్ విధానం ద్వారా గత సంవత్సరాలతో పోలిస్తే, బైవోల్టిన్ పట్టు గూళ్ల సరాసరి ధరలు కేజీకి 487రూపాయల నుండి 589రూపాయల వరకు పెరిగి పట్టు రైతులకు అధిక లాభాల చేకూరాయి.

మన రాష్ట్రం దేశంలోనే బైవోల్టైన్ ప్రాక్టీసింగ్ స్టేట్‌గా జాతీయ అవార్డును కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుకుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మల్బరీని 1.37లక్షల ఎకరాల్లో 76,190మంది రైతులు సాగు చేస్తూ రూ.3,165.15కోట్ల విలువైన 61,929మెట్రిక్ టన్నుల పట్టు గూళ్లు ఉత్పత్తి చేశారు. ఈ పట్టుగూళ్ల నుండి పట్టు రీలర్లు రూ.3,350.23కోట్ల విలువైన 8,492మెట్రిక్ టన్నుల ముడి పట్టుదారం ఉత్పత్తి చేశారు.

పట్టుపరిశ్రమ కరువు పీడిత ప్రాంతాల్లో ఉపాధి కల్పిస్తూ 8.22లక్షల మరి రైతు కుటుంబాల స్వావలంబనకు చేయూతనిస్తోంది.

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కుటుంబాల సాధికారత కోసం మనం అన్ని పథకాలు 90శాతం రాయితీతో అమలుచేస్తున్నాం.

2023-24 ఆర్థిక సంవత్సరానికి, రాష్ట్రంలోని పట్టు పరిశ్రమ విభాగానికి మొత్తం రూ.99.72కోట్ల బడ్జెట్ ప్రతిపాదిస్తున్నాం.

4. మార్కెటింగ్ శాఖః

అధ్యక్షా!

రైతులు పండించిన పంట ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్‌లో కనీస మద్దతు ధర కన్నా తక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలిస్తే ప్రభుత్వం జోక్యం కల్పించుకొని రూ.3,000కోట్లతో ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ నిధి నుండి రైతులను ఆదుకుంటుంది.

మన రాష్ట్రంలోని 218 మార్కెట్ కమిటీల ద్వారా ఈ ప్రయోజనాలను రైతులకు అందిస్తున్నాం. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఆ నియోజకవర్గ శాసనసభ్యుడిని గౌరవ అధ్యక్షులుగా నియమించాం.

మద్దతు ధర లేని ఆరు పంటలకు మన ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. మిరప క్వింటాకు రూ.7,000లు, పసుపు క్వింటాకు రూ.6,850లు, ఉల్లి క్వింటాకు రూ.770లు, చిరుధాన్యాలు క్వింటాకు రూ.2,500లు, అరటి క్వింటాకు రూ.800లు, బత్తాయి (చీని) క్వింటాకు రూ.1400 మద్దతు ధర ప్రకటించాం.

సి.ఎమ్. యాప్ అనే యాప్ ద్వారా రోజూ ప్రతీ గ్రామం నుంచి వ్యవసాయ ధరలను నమోదు చేయు ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్. ఇందులో వ్యవసాయ ధరలు, సేకరణపై నిరంతర పర్యవేక్షణ చేసి అవసరమైన చోట కొనుగోలు చేస్తుంది.

జూన్ 2021 నుండి మార్చి 2023వరకు ఎ.పి. మార్క్‌ఫెడ్ ద్వారా రూ.2083.40కోట్ల విలువైన 7.49లక్షల మెట్రిక్ టన్నుల సజ్జలు, పెసలు, మొక్కజొన్న, వేరుశనగ, కందులు, శనగలు, కొర్రలు, రాగులు పంటలను సేకరించాం. దీనివల్ల 1.61లక్షల మంది రైతులు లబ్ధి పొందారు.

పౌర సరఫరాల శాఖ ద్వారా జూన్ 2021నుండి మార్చి 2023వరకూ రూ.35,656.45కోట్లతో 184.54లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగింది. దీనివల్ల 22.22 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు.

రైతు బజార్లు: ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం 102 రైతు బజార్లు ఏర్పాటు చేయబడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా 54కొత్త రైతు బజార్లను రూ.50.25కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది.

ఇ-ఫామ్ మార్కెట్: ఆంధ్రప్రదేశ్ రైతులను దేశంలోని వ్యాపారులతో అనుసంధానించడానికి "ఇ-ఫామ్ మార్కెటింగ్" అనే మార్కెటింగ్ ప్లాట్‌ఫాంను ఏర్పాటుచేసిన సంగతి తెలిసినదే. ఇ-ఫామ్ మార్కెట్ ద్వారా ఇప్పటివరకు రూ.53.51కోట్ల విలువైన 5125 లావాదేవీలు జరపబడ్డాయి. ఫలితంగా 1778 మంది వ్యాపారులు, 2673 మంది రైతులు లబ్ధి పొందారు.

నాడు-నేడు: వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో నాడు-నేడు కార్యక్రమం కింద రూ.212.34కోట్ల వ్యయంతో 532 అభివృద్ధి పనులను మన ప్రభుత్వం వేగవంతం చేసింది.

2023-24 సంవత్సరానికి గాను మార్కెటింగ్ శాఖ అభివృద్ధికి మొత్తం 513.74కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాను.

5. సహకార వ్యవస్థ (సహకార శాఖ):

"వ్యక్తిగా చేయలేనిది సమిష్టిగా సాధించగలమని అదే సహకార స్ఫూర్తి" అని మహాత్మాగాంధీ ఏనాడో చెప్పారు. ఆ స్ఫూర్తితోనే నేటి సహకార వ్యవస్థకు పునాది పడింది.

వ్యవసాయం మరియు అనుబంధ రంగాల అభివృద్ధికి సహకార రంగం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం 70.29లక్షల మంది సభ్యత్వంతో రాష్ట్రంలో 2046 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (PACSs) రైతులకు సేవలందిస్తున్నాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు రైతులు / సభ్యులకు అవసరమైన పంట రుణాన్ని అందించడం, వ్యవసాయ ఉత్పాదకాల సరఫరా, పంటలకు నిల్వ సౌకర్యం ఏర్పాటు, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, శీతలీకరణ కేంద్రాల ద్వారా పాల సేకరణ మొదలైన సేవలు అందిస్తున్నాయి.

2022-23 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు (APCOB) స్వల్పకాలిక ఋణంగా రూ.8278.42 కోట్లను, దీర్ఘకాలిక వ్యవసాయ ఋణంగా రూ.2115.56 కోట్లను రైతులకు అందించింది. అంతేకాక, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా 18,626 మంది కౌలు రైతులకు రూ.142.68 కోట్ల స్వల్పకాలిక ఋణాలను పంపిణీ చేశాయి.

వ్యవసాయ మౌలిక సదుపాయాలనిధి (AIF) :

రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా కేంద్రం (RBK) స్థాయిలో వ్యవసాయ క్షేత్ర మౌలిక సదుపాయాలను మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (PACS)ను బహుళార్థ సాధక ప్రయోజన సౌకర్య కేంద్రాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో, నాబార్డ్ నుండి తిరిగి పెట్టుబడి మద్దతుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ పథకం క్రింద ఇవ్వబడి సకాలంలో చెల్లించిన ఋణాలకు సంవత్సరానికి 3 శాతం వడ్డీ రాయితీ ఉంటుంది. ఈ పథకం క్రింద రైతు భరోసా కేంద్రాల స్థాయిలో PACS ద్వారా గోదాముల నిర్మాణం, వ్యవసాయ మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయబడుతున్నాయి.

ఈ పథకం క్రింద నాబార్డ్ మొత్తం రూ.1844.95 కోట్ల ఆర్థిక వ్యయాన్ని ఆమోదించింది. దానిలో రూ.736.03 కోట్లు మొదటి దశ కోసం మరియు రూ.1108.92 కోట్లు రెండవ దశ కోసం మంజూరయ్యాయి. AIF ప్రాజెక్టులు 90 శాతం ఋణం మరియు 10 శాతంగా మార్జిన్ మనీతో అమలు చేయబడుతాయి. ఈ 10 శాతం మార్జిన్ మనీ కూడా ఋణంగా అందించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం PACSలకు మద్దతునిచ్చింది. తదనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 2022-23 సంవత్సరములో రూ.10 కోట్ల ఋణాన్ని మంజూరు చేసింది. అంతేకాక, గోదాముల నిర్మాణానికి నామమాత్రపు అద్దె చొప్పున 33 సంవత్సరాలపాటు దీర్ఘకాలిక కౌలుపై PACSలకు ప్రభుత్వ భూమిని కేటాయించింది. కౌలు ఒప్పందాల కోసం రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు సుంకం చెల్లింపును మినహాయించింది.

మొదటి దశ కింద 1166 గోదాములు మంజూరు చేయబడ్డాయి. 1000 ఆర్.బి.కె గోదాములు ప్రారంభించబడ్డాయి మరియు 41 గోదాములు పూర్తి అయ్యాయి. రెండవ దశ క్రింద మంజూరు చేయబడిన 1238 గోదాములలో, 943 స్థలాలో భూమిని కేటాయించడం జరిగింది. ఈ పథకం అమలుకు 2023-24 సంవత్సరములో రూ.53.60 కోట్లు కేటాయించడమైంది.

సమగ్ర సహకార అభివృద్ధి పథకం-II (ICDP-II) :

రాష్ట్రంలో PACS ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ఆర్థిక సహాయంతో సమగ్ర సహకార అభివృద్ధి ప్రాజెక్టు (ICDP) పథకం అమలు చేస్తున్నారు. ఈ పథకం క్రింద తూర్పుగోదావరి, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు రూ.609.39 కోట్ల ఆర్థిక సాయం NCDC మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు కాలవ్యవధి ఐదు సంవత్సరాలు.

NCDC ఈ పథకం అమలు కోసం మొదటి సంవత్సరం వాయిదా నిమిత్తం రూ.141.65 కోట్ల మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ 3 ప్రాజెక్టులకు రూ.2.96 కోట్ల రాష్ట్ర వాటాతో కలుపుకుని రూ.144.61 కోట్ల మొత్తాన్ని విడుదల చేసింది.

ప్రాజెక్ట్ పురోగతి: PACSలలో 67 గోదాముల నిర్మాణం, 44 పాత గోదాముల మరమ్మత్తుల వంటి కార్యకలాపాలు ఈ మూడు జిల్లాల్లో ఈ-టెండరు ప్రక్రియ ద్వారా చేపట్టబడుతుంది.

తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని కొప్పవరం, ఐనవిల్లి, శ్రీరంగపట్నం, కానవరం, సీతానగరం, పులగుర్త PACSలలో 6 గోదాములు / కార్యాలయ భవనాల నిర్మాణం పూర్తయినవి. వాటిని ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ప్రస్తుతం ఉపయోగించుకుంటున్నాయి.

రెండవ సంవత్సరం వాయిదాకు గాను జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (NCDC) రూ.137.61 కోట్లను విడుదల చేసింది.

రాష్ట్రంలో పాడి సహకార సంఘాల పునరుద్ధరణ :

మహిళా పాడి సహకార సంఘాలు (MDSS) :

"రైతుకు పూర్తి వెన్నుదన్నుగా నిలిచి నేనున్నానని అతన్ని ముందుకు నడిపించగల్గితే ఎంతటి బహుళజాతి సంస్థలైనా అతని ముందు తలవంచాల్సిందే" అని పాలవెల్లువ విప్లవానికి శ్రీకారం చుట్టి,

అమూల్ సంస్థకు జీవం పోసిన డా.వర్గీస్ కురియన్ అన్నారు. ఆ స్ఫూర్తితోనే రాష్ట్రంలో మా ముఖ్యమంత్రి అమూల్ సహకారంతో పాడి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారు.

పాడి రైతులకు సాధ్యమైనంత ఉత్తమమైన ధరను అందించడానికి రాష్ట్రంలోని పాడి సహకార సంఘాల పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి, మహిళా పాడి రైతులను సంఘటితం చేయడానికి, మహిళా పాడి సహకార సంఘాలను (MDSS) ప్రోత్సహించడానికి, డిసెంబర్ 2020 నుంచి "జగనన్న పాల వెల్లువ" ప్రాజెక్టు అమలు చేస్తున్నాం. మహిళా పాడి సహకార సంఘాలు ఆర్.బి.కెల అనుసంధానంతో సేవలు అందిస్తున్నాయి.

పాల సేకరణ, చెల్లింపు కార్యకలాపాలలో పారదర్శకత వ్యవస్థను అనుసరించడం కోసం మరియు నాణ్యమైన పాల సేకరణ పెంచే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మొదట పాల ఉత్పత్తికి అనువైన 3156 గ్రామాలను గుర్తించి సదరు గ్రామాలలో MGNREG పథకం క్రింద AMCU, BMCUల ఏర్పాటుకు, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్స్ భవనాల నిర్మాణానికి రూ.680 కోట్లు వెచ్చించుటకు ప్రణాళికను సిద్ధం చేసింది. మహిళా డెయిరీ సహకార సంఘాల పునరుద్ధరణకు, పాడి రైతులలో సహకార స్ఫూర్తిని పెంపొందించుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోంది. AMCUలు, BMCUల నిర్వహణ బాధ్యతను మహిళా డెయిరీ సహకార సంఘానికి అప్పగించటానికి కార్యాచరణ ప్రణాళికను తయారు చేశాం.

మన రాష్ట్రంలో ఇప్పటికీ "జగనన్న పాల వెల్లువ" పథకం మొదటి దశలో భాగంగా 17 జిల్లాల్లో ప్రారంభించబడి 3145 గ్రామాలలోని 2.63 లక్షల మహిళా పాడి రైతుల నుండి 701 లక్షల లీటర్ల మేరకు పాలు సేకరించి, సదరు సేకరించిన పాలకు రూ.307.60 కోట్లు పాల బిల్లులను పాడి రైతులకు నేరుగా వారి ఖాతాలకు చెల్లించుట జరిగింది.

రాష్ట్రంలో సహకార డెయిరీ రంగం పునరుద్ధరణతో పాటు రాష్ట్ర ప్రభుత్వ జోక్యంతో గత రెండేళ్ళలో అమూల్ వారు పాల ఉత్పత్తి ధరను ఏడు సార్లు పెంచింది. ఈ పెంపుదల వలన ప్రస్తుతం పాల ఉత్పత్తి ధర గేదె పాలకు లీటరు ఒక్కింటికి రూ.16 ఆవుపాలకు లీటరుకు రూ.8.36పైసల పెరుగుదల చేకూరినది. దీని వలన ప్రైవేట్ డెయిరీలు కూడా పాల మద్దతు ధరను పెంచక తప్పలేదు. తద్వారా పాడి రైతులకు,రూ.2897.26 కోట్ల అదనపు ప్రయోజనం చేకూరింది.

సహకార బ్యాంకులకు చేయూత :

CRAR (రిస్క్ వెయిటెడ్ ఆస్తుల నిష్పత్తి మూలధనం) అవసరాలను మెరుగుపరచడానికి, ప్రభుత్వ వాటా మూలధనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు (APCOB)కు రూ.100 కోట్లు, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌లకు (DCCBs) రూ.195 కోట్లను అందించింది. దీని ద్వారా ఈ సంస్థలో నాబార్డ్ నుంచి మరిన్ని ఋణాలు తీసుకోడానికి వీలు కల్పించబడింది.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ :

మారుతున్న కాలానుగుణంగా మరింత సమర్థవంతంగా పనిచేయడానికి రూ.25.18 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 2037 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ చేపట్టబడింది. 2023-24 సంవత్సరంలో రాష్ట్రవాటా క్రింద రూ.10 కోట్లు కేటాయించడమైంది.

సహకారశాఖకు సంబంధించి 2023-24 సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.233.71 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

6. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి:

అధ్యక్షా !

ఫుడ్ ప్రాసెసింగ్‌కు అనుకూలమైన పంటలు అనగా పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, డైరీ, పౌల్ట్రీ, ఆక్వా ఉత్పత్తులు పండించడంలో మన రాష్ట్రం ముందంజలో ఉంది. అందుకే మన రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించడానికి ఎ.పి.ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 2020-25ను ప్రభుత్వం విడుదల చేసింది. తద్వారా రైతులు తమ పంటలను అదనపు విలువ జోడించడం వలన అధిక లాభాలను పొందగలరు. ఆహారశుద్ధి రంగంలో రాష్ట్రాన్ని అత్యంత ప్రాధాన్యత గమ్యంగా చేయగలగడం, రైతుల ఆదాయాలను పెంచడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశం.

సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అభివృద్ధి చేయడం :

ఆర్.బి.కె, మార్క్‌ఫెడ్ మరియు రైతుల నుండి మిగులు ఉత్పత్తులను ప్రాసెస్ చేయడానికి సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పార్లమెంట్ నియోజక వర్గానికి ఒకటి వంతున 26యూనిట్లు సుమారు రూ.3600 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ యూనిట్లు 20 శాతం రాష్ట్ర బడ్జెట్ మరియు 80 శాతం బ్యాంక్ లోన్‌తో ఏర్పాటవుతాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా,

ఫేజ్-1లో 9 యూనిట్లతో సహా 13 సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఫేజ్-2లో 16 యూనిట్లను ప్రారంభిస్తాం.

ప్రతిపాదిత ప్రాజెక్టులకు కావలసిన మౌలిక సదుపాయాలను APFPS ద్వారా 100 శాతం మూలధన పెట్టుబడితో కల్పిస్తుంది. ఈ సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను నడపడం కోసం నమ్మదగిన, అర్హత గల పెద్ద కంపెనీలకు లీజు పద్ధతిలో ఇవ్వనున్నాం. ఈ యూనిట్లు ముఖ్యంగా అరటి, టమాటా, ఉల్లి, బత్తాయి, మామిడి, మిరప, పసుపు, చిరుధాన్యాలు, మొక్కజొన్న, కందులకు ఏర్పాటు చేయబడను. సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధికి 2023-24లో రూ.100 కోట్లు ప్రతిపాదించడం జరిగింది.

సూక్ష్మ ఆహారశుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం :

ఆత్మనిర్భర్ అభియాన్‌లో భాగంగా సూక్ష్మ ఆహారశుద్ధి పరిశ్రమల అభివృద్ధే లక్ష్యంగా, కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి - సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (PM-FME)ని ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 10035 సంస్థలు లక్ష్యంగా కేటాయించి, దానికి 5 ఏళ్ళ కాలపరిమితిగా నిర్ణయించి, రూ.460 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

మార్చి 2021 నుంచి డిసెంబర్ 2022 వరకు ఈ పథకం ద్వారా 1097 మంది సూక్ష్మ ఆహారశుద్ధి పరిశ్రమలకు ఋణ సదుపాయం కల్పించడం జరిగింది. ఈ పథకం కింద 2023-24లో రూ.40 కోట్లు ప్రతిపాదించడం జరిగింది.

ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సాహకాల పథకం కింద 2023-24లో రూ.146.41 కోట్లు ప్రతిపాదించడం జరిగింది.

2023-24 సంవత్సరానికి బడ్జెట్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ కోసం రూ.286.41 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

7. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం :

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ANGRAU) రాష్ట్ర రైతుల ఉత్పత్తి, పోషణ, ఆర్థిక స్థితిని మెరుగుపరిచే అంతిమ లక్ష్యంతో వ్యవసాయ ఇంజనీరింగ్ & సాంకేతికత,

సామాజిక శాస్త్ర విభాగాలలో విద్యా, పరిశోధన, విస్తరణ కార్యకలాపాల ద్వారా రాష్ట్రానికి సేవలు అందిస్తోంది. విశ్వవిద్యాలయం AIEEA-2021లో వ్యవసాయ శాస్త్రం, ఇంజనీరింగ్ & సాంకేతికత విభాగం క్రింద అత్యధిక సంఖ్యలో పి.జి. స్కాలర్‌షిప్‌ల విషయమై జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి అవార్డును దక్కించుకుంది.

2022-23 సంవత్సరంలో నెల్లూరు జిల్లా ఉదయగిరిలో మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల కొత్తగా ప్రారంభించబడింది.

విశ్వవిద్యాలయం 2021 నుండి 2023 సంవత్సరాలలో జాతీయ స్థాయిలో సాగుకు అనువైన అధిక దిగుబడినిచ్చే 8 పంట రకాలను విడుదల చేయడం జరిగింది. వీటిలో 3 వరి, 3 ప్రత్తి రకాలు, ఒక శనగ, ఒక ఉలవ రకం ఉన్నాయి. వీటితో పాటు వివిధ వ్యవసాయ పంటలలో 17 అభివృద్ధి చెందిన రకాలు (రాష్ట్ర స్థాయిలో 10 రకాలు, జాతీయ స్థాయిలో 7 రకాలు)ను విశ్వవిద్యాలయం విడుదల చేసి ఆమోదించడం జరిగింది.

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ డ్రోన్లతో 10 ప్రధాన పంటల్లో పిచికారీకి ప్రామాణిక నిర్దేశకాలు రూపొందించింది. డి.జి.సి.ఎ అనుమతితో ఏర్పాటు చేసిన డ్రోన్ రిమోట్ పైలట్ శిక్షణ కేంద్రం ద్వారా రైతులకు, గ్రామీణ యువతకు శిక్షణనిస్తోంది.

2023-24 సంవత్సరానికి ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.472.57 కోట్లు బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నాను.

8. డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం (Dr. YSR HU):

డా.వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్-నేషనల్ అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్ అక్రిడిటేషన్ బోర్డ్, న్యూఢిల్లీ ద్వారా గ్రేడ్-Aతో గుర్తింపు పొందింది. వరుసగా మూడు సంవత్సరాలు (2020, 2021, 2022), అత్యధిక సంఖ్యలో పరీక్షలలో ఉత్తీర్ణత పొందినందుకు రెండవ ర్యాంక్‌ను పొందింది.

డా.వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం విడుదల చేసిన పద్దెనిమిది రకాలు/హైబ్రిడ్‌లను జాతీయ స్థాయిలో సెంట్రల్ వెరైటీ రిలీజ్ కమిటీ నోటిఫై చేసింది. రాష్ట్ర వెరైటీ విడుదల కమిటీ ద్వారా పది రకాలను విడుదల చేసింది.

రైతులకు పంపిణీ చేయడానికి 8,59,173 సంఖ్యలో మామిడి, తీయ నారింజ, పులుసు నిమ్మ, కొబ్బరి, జీడిపప్పు, అరటి మొదలైన నాణ్యమైన మొక్కలను ఉత్పత్తి చేయడం జరిగినది.

ప్రశంసలు, అవార్డులు :

పెట్లూరు చీని, నిమ్మ పరిశోధన కేంద్రం, తిరుపతి చీని, నిమ్మ పరిశోధన కేంద్రాలకు చీని, నిమ్మ మొక్కల ఉత్పత్తికిగాను పండ్ల నర్సరీకి 2 స్టార్ రేటింగ్ గుర్తింపు లభించాయి. సిట్రస్ రీసెర్చ్ స్టేషన్, తిరుపతి వాణిజ్య నర్సరీకి 3 స్టార్ రేటింగ్ లభించింది.

వెంకటరామన్న గూడెం, అనంతరాజుపేట, మహానంది ఉద్యాన పరిశోధన స్థానాలు, నర్సరీలకు జులై 2022లో నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ ఉద్యాన పరిశోధన స్థానం స్టార్ రేటింగ్‌ను ఇచ్చింది. **అంబాజీపేట్ ఉద్యాన పరిశోధన కేంద్రం, బయోలాజికల్ కంట్రోల్ పైన ఉత్తమ** AICRP సెంటరు అవార్డు అందుకుంది.

2023-24 సంవత్సరానికి గాను డా.వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయానికి రూ.102.04 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

9. శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (SVVU):

పశుగణాభివృద్ధి, పాల సాంకేతిక రంగ అభివృద్ధి, మత్స్య సంపద పెరుగుదలకు, తద్వారా రైతుల అభ్యున్నతికి శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం కృషి చేస్తోంది. ఈ విశ్వవిద్యాలయం పరిధిలో 4 పశు వైద్య కళాశాలలు, ఒక డెయిరీ టెక్నాలజీ కళాశాల, 9 పశు పరిశోధన స్థానాలు, 10 పశు సంవర్ధక పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. బి.వి.ఎస్.సి చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది రైతు భరోసా కేంద్రాల ద్వారా పాడి రైతులకు సేవలు అందిస్తున్నారు.

ఈ విశ్వవిద్యాలయంలో దేశవాళీ పశువుల (ఒంగోలు, పుంగనూరు, సాహివాల్) వీర్యాన్ని పరిరక్షించే అంశంపై పరిశోధనలు జరుగుతున్నాయి.

2022-2023 సంవత్సరంలో సుమారు 5.63 లక్షల ఒంగోలు జాతి, 1.0 లక్షల పుంగనూరు జాతి వీర్యనాళికలు, 4 సుపీరియర్ బ్రీడింగ్ ర్యామ్స్, 65 వేలు పశుగ్రాస పిలకలను, 700 వనరాజా కోళ్ళను రైతులకు అందజేయడం జరిగింది.

3 పశువైద్య అత్యవసర వైద్య వాహనాలు, 2 పశువిజ్ఞాన ప్రచార వాహనాలతో రైతులకు సేవలు అందజేస్తున్నాం.

2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంకి రూ.138.50 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

10. ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం (APFU) :

రాష్ట్రంలో ఆక్వా రంగ నిపుణుల కొరత తీర్చేందుకు, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నర్సాపురంలో రూ.332 కోట్ల అంచనా వ్యయంతో ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం ఫిబ్రవరి 2022 నుంచి ప్రారంభమైంది. ఈ విశ్వవిద్యాలయం నిర్మాణ పనులను నవంబర్ 2022న శంఖుస్థాపన జరిగింది. ఈ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా నెల్లూరు జిల్లా ముత్తుకూరులో ఫిషరీ సైన్స్, కృష్ణా జిల్లా భావదేవరపల్లిలో ఫిషరీస్ పాలిటెక్నిక్, కాకినాడ, ఉండి, బలభద్రపురంలో 3 మత్స్య పరిశోధన స్థానాలు పనిచేస్తున్నాయి. ఈ విశ్వవిద్యాలయానికి రూ.100 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

2023-23 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయంకి రూ.27.45 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

11. పశు సంవర్ధక శాఖ :

పాడి మన రైతుకు జీవనాడి. పశువుల ఆరోగ్య పరిరక్షణకు రైతు భరోసా కేంద్రాలలో "రాజన్న పశువైద్యం" ద్వారా పాడి రైతులకు పశువైద్య సేవలను అందిస్తున్నాం.

కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక, పాడిపరిశ్రమ విభాగం నుండి 2022 సంవత్సరంలో జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు సాధించినందుకు ఉత్తమ రాష్ట్ర విభాగంలో పశు సంవర్ధక శాఖ ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డును అందుకుంది.

పశు సంవర్ధక శాఖ చేపట్టిన కార్యక్రమాల్లో నాలుగు విభాగాలు అనగా (1) డాక్టర్ వై.ఎస్.ఆర్. సంచార పశు ఆరోగ్య సేవ, (2) వెటర్నరీ టెలి మెడిసిన్ కాల్ సెంటర్, (3) వికేంద్రీకృత జంతు వ్యాధి నిర్ధారణ, (4) ఆంధ్ర పుష్టి విభాగాలు స్కోచ్ అవార్డు-2023ని అందుకున్నాయి.

ఇప్పటివరకు రైతు భరోసా కేంద్రాల్లో 75 శాతం సబ్సిడీపై 4,724.30 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలు, 60 శాతం సబ్సిడీపై 63,068.60 మెట్రిక్ టన్నుల దాణామృతం, 40 శాతం సబ్సిడీపై 3,909 పశుగ్రాసం కత్తిరించు యంత్రాలు 4.46 లక్షల మంది రైతులకు ఆర్.బి.కెల ద్వారా అందజేశాం.

పశువైద్యశాలలకు మందుల సరఫరా నిమిత్తం ప్రతీ రైతు భరోసా కేంద్రానికి నెలకు రూ.2000 చొప్పున, రూ.65 కోట్లు 2023-24 సంవత్సరంలో ప్రతిపాదించడమైనది.

2023-24 సంవత్సరంలో డా. వై.ఎస్.ఆర్. పశునష్ట పరిహారం పథకం కోసం రూ.150 కోట్లను ప్రతిపాదించడమైనది.

దేశంలోనే ప్రథమంగా మన రాష్ట్రంలో 340 సంచార పశువైద్యశాలలను ఏర్పరచి రైతు ముంగిటకే మెరుగైన పశువైద్య సేవలను అందించుటకు రూ.240.69 కోట్లు విడుదల చేశాం.

మన ప్రభుత్వం ఇప్పటివరకు 33.13 లక్షల పశు ఆరోగ్యకార్డులను పాడి రైతులకు అందచేయడమైనది.

"వై.ఎస్.ఆర్.పశు బీమా పథకం" మెరుగైన ప్రణాళికతో అమలు చేయడానికి 2023-24 బడ్జెట్‌లో రూ.25 కోట్లను కేటాయించడమైనది. ప్రీమియంలో 80 శాతం వాటాను ప్రభుత్వమే సబ్సిడీగా పాడి రైతులకు అందచేస్తున్నది.

పేద వర్గాల మహిళల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు అర్హులైన ప్రతి మహిళకు వై.ఎస్.ఆర్.చేయూత పథకం క్రింద వారికి నచ్చిన పాడి పశువులు / గొర్రెలు, మేకలు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించింది. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 2.56 లక్షల పాడి పశువులను, 1.13 లక్షల గొర్రెలు, మేకలను లబ్దిదారులకు అందజేయడమైనది. 2023-24 సంవత్సరమునకు 2 లక్షల పాడిపశువులను అందజేయుటకు ప్రణాళికలను తయారు చేయడమైనది.

2023-24 సంవత్సరమునకు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, అంతర, పరాన్న జీవుల నివారణకు రూ.42.28 కోట్లను బడ్జెట్‌లో కేటాయించడమైంది.

రాష్ట్రంలో వేసవిలో పశువులకు నిరంతర పశుగ్రాసం అందుబాటులో ఉంచేందుకు రూ.250 కోట్లతో "పశుగ్రాస పథకం (2021-2026)"ను మన ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది.

మన ప్రభుత్వం పశువైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ ఇప్పటివరకు 154 పశువ్యాధి నిర్ధారణ కేంద్రాలను అగ్రిల్యాబ్స్‌తో అనుసంధానం చేసి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో అందుబాటులో ఉంచాం.

అధిక ఉత్పత్తి సామర్థ్యం గల గేదె జాతులను పరిరక్షించడానికి పులివెందులలో ముర్రా జాతి గేదెల పునరుత్పత్తి కేంద్రాన్ని రూ.40.63 కోట్లతో ఐదేళ్ళలో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయబోతున్నాం.

దేశంలోనే ప్రప్రథమంగా టెలిమెడిసిన్ ద్వారా పశువైద్య సేవలను పాడి రైతులకు అందించేందుకు విజయవాడలో ఒక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం.

రాష్ట్రంలో తొలి విడతగా 33 కస్టమ్ హైరింగ్ సెంట్లను ఏర్పాటు చేసి జాయింట్ లయబిలిటి గ్రూపుల ద్వారా అతి తక్కువ ఖర్చుతో సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉంచాం. ప్రతి కేంద్రంలో రూ.14.70 లక్షల విలువైన అధునాతన పరికరాలు రైతు సేవకు అందుబాటులో ఉంచాం.

మన ప్రభుత్వం "ఆంధ్రప్రదేశ్ ఫీడ్ యాక్ట్-2020" క్రింద పశుదాణా తయారీ, నాణ్యత, అమ్మకం, సరఫరాలో లోపాలను సరిచేసి సరసమైన ధరకు నాణ్యమైన దాణాను, పశుపోషకులకు, పౌల్ట్రీ రైతులకు అందచేస్తున్నాం.

పశుసంవర్థక శాఖకు మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం రూ.27.25 కోట్లను 2023-24వ ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించడమైనది.

2023-24 ఆర్థిక సంవత్సరానికి పశుసంవర్థక శాఖకు రూ.1114.23 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నాం.

12. మత్స్యశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు:

చేపలు, రొయ్యల ఉత్పత్తిలో దేశంలో ఆంధ్రప్రదేశ్ 30 శాతం వాటాతో అగ్రగామిగా ఉంది. ఈ రంగం రాష్ట్ర స్థూల విలువ జోడింపునకు 9 శాతం, వ్యవసాయ స్థూల విలువ జోడింపునకు 25.6 శాతం అందిస్తోంది. దేశ సముద్ర మత్స్య ఉత్పత్తుల ఎగుమతుల విలువలో రూ.20,020 కోట్లతో రాష్ట్రానిదే సింహభాగం.

వై.ఎస్.ఆర్.మత్స్యకార భరోసా:

సముద్ర చేపల వేట నిషేధ కాలంలో, మత్స్యకార కుటుంబాలకు ఇచ్చే భృతిని రూ.4000లు నుంచి రూ.10000లకు పెంచి 2019-20 నుండి ప్రభుత్వం ఈ భృతిని సాంప్రదాయ బోట్ల

మత్స్యకారులకు కూడా లీవ్ పీరియడ్ భృతిగా అందిస్తున్నది. 2022-23 సంవత్సరంలో 1.05 లక్షల కుటుంబాలకు రూ.105.161 కోట్లను పంపిణీ చేయడం జరిగింది.

అంతేకాక రూ.50 కోట్లను యాంత్రిక, మర బోట్‌లెట్‌లకు సబ్సిడీని ఖర్చు చేయబడినది. మత్స్యకారులు చేపల వేట చేయుచూ ప్రమాదవశాత్తు మరణించిన / శాశ్వత వైకల్యం సంభవించిన, బాధిత మత్స్యకార కుటుంబాలకు ఇచ్చు నష్టపరిహారాన్ని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పెంచడమైనది.

ఆక్వా రైతుల కోసం తీసుకున్న సంస్థాగత / సంక్షేమ చర్యలు: ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ధర రూ.1.50కే (10 ఎకరాల వరకు ఉన్న ఆక్వా చెరువులకు) సరఫరా చేయబడుతోంది.

రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆక్వా రైతులకు ధృవీకరించబడిన, నాణ్యమైన ఆక్వాకల్చర్ ఫీడ్‌ను సరఫరా చేస్తున్నాం. కోస్తా జిల్లాల్లో గ్రామ స్థాయిలో రైతులకు ఇన్‌పుట్‌లను పరీక్షించే ల్యాబ్ సౌకర్యాలను అందించడానికి రూ.50.30 కోట్లతో 27 సమీకృత ఆక్వా ల్యాబ్‌లను నూతనంగా ఏర్పాటు చేయడం, ఇప్పటికే ఉన్న 8 ప్రభుత్వ ఆక్వాల్యాబ్‌లను అప్-గ్రేడింగ్ చేపట్టబడినది. మొత్తం 35 ప్రభుత్వ ఆక్వా ల్యాబ్‌లలో, 17 ల్యాబ్‌ల నిర్మాణ పనులు పూర్తి అయినవి, ఈ ల్యాబ్‌లు ఆక్వాకల్చర్ రైతులకు సేవలను అందించడానికి పని చేస్తున్నాయి.

ఎ.పి.ఎస్.ఎ. (APSADA) చట్టం, 2020లోని నిబంధనలను అనుసరించి రైతులు, ప్రాసెసర్లు & ఎగుమతిదారులతో సమావేశాన్ని నిర్వహించి, ఒక సాధికారత కమిటీని (ఇ.సి) ఏర్పాటు చేసి రొయ్యల ఎగుమతుల కనీస ధరలను నిర్ణయించింది. మత్స్యశాఖ రోజువారీ ప్రాతిపదికన ధరలను పర్యవేక్షిస్తున్నది. ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకోవడం వల్ల రొయ్యల రైతులు తమ ఉత్పత్తులకు లాభసాటి ధరలను పొందుతున్నారు.

ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం:

మత్స్యకారుల వలసలను నివారించేందుకు 9 ఫిషింగ్ హార్బర్‌లు, 4 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలను నిర్మించాలని ఉద్దేశించి రూ.3,605.89 కోట్లు కేటాయించింది. 4 ఫిషింగ్ హార్బర్‌లు అనగా 1.ఉప్పాడ (కాకినాడ జిల్లా), 2. నిజాంపట్నం (బాపట్ల జిల్లా), 3. మచిలీపట్నం (కృష్ణాజిల్లా), 4.జువ్వలదిన్నె (నెల్లూరు జిల్లా) నిర్మాణంలో ఉన్నవి. మిగిలిన ఐదు ఫిషింగ్ హార్బర్‌లు 1.బుడగట్ల పాలెం (శ్రీకాకుళం

జిల్లా), 2.పూడిమడక (అనకాపల్లి జిల్లా), 3. బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి జిల్లా), 4. కొత్తపట్నం (ప్రకాశం జిల్లా) 5. ఓడరేవు (బాపట్ల జిల్లా)ల కాంట్రాక్ట్‌ను ఖరారు చేయడమైనది.

శ్రీకాకుళం జిల్లా, మంచినీళ్ళపేటలో చేపల లాండింగ్ సెంటర్ పూర్తికావస్తోన్నది. మిగిలిన 3.ఎఫ్.ఎల్.సిలు చింతపల్లి (విజయనగరం), భీమిలి (విశాఖపట్నం), రాజయ్యపేట (అనకాపల్లి) PMSSY 2021-22లో మంజూరు చేయబడ్డాయి. వీటితో పాటు విశాఖపట్నం, కాకినాడలో ఫిషింగ్ హార్బర్ల ఆధునీకరణ పనుల ప్రతిపాదన మంజూరు చేయబడింది.

దేశీయ చేపల మార్కెటింగ్:

ఆక్వా హబ్ & స్పోక్ మోడల్ ద్వారా ప్రస్తుత తలసరి చేపల వినియోగాన్ని 8 కిలోల నుంచి 24 కిలోల వరకు పెంచడం కోసం దేశీయ చేపల మార్కెట్‌ను ప్రోత్సహించడానికి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. రాష్ట్ర నలుమూలలా దేశీయ మార్కెటింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తూ 70 ఆక్వా హబ్స్‌ను, దాదాపు 14 వేల వివిధ రకములైన రిటైల్ అవుట్‌లెట్లు ఏర్పాటు చేయుటకు సంకల్పించడం జరిగినది.

ప్రాసెసింగ్, ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు:

రాష్ట్రంలో ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి కల్పించుటకు, తలసరి చేపల వినియోగం పెంచుటకు, దేశీయ మార్కెటింగ్ విధానాన్ని ప్రోత్సహించుటకు రాష్ట్రంలో 10 ప్రాసెసింగ్ యూనిట్లు, 23 ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు ఆక్వా ఫార్మర్స్ సొసైటీస్ ద్వారా రూ.546.91 కోట్ల విలువతో స్థాపించుటకు, అందులో రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా 20 శాతం వరకు రాయితీ కల్పించాలని సంకల్పించడం జరిగింది.

2022-23లో (జనవరి నాటికి) చేపలు, రొయ్యల ఉత్పత్తి లక్ష్యం 52.53 లక్షల మెట్రిక్ టన్నులకి 40.79 లక్షల మెట్రిక్ టన్నులు సాధించబడింది.

2023-24 సంవత్సరంలో మత్స్యశాఖ అభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.500.83 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

13. పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్: రైతులకు రాత్రిపూట జాగారం వద్దు.. పొలాల్లో కాపలాలు వద్దు... పగటి పూట నాణ్యమైన 9 గంటల విద్యుత్తే ముద్దు... ఇది మా ప్రభుత్వ లక్ష్యం. అధికారంలోకి

వచ్చిన నాటి నుంచి రైతులకు ఎదురు చూపులు, వ్యయప్రయాసలు తప్పించి.. క్రమం తప్పకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం.

ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 96,300 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశాం. ప్రస్తుతం రాష్ట్రంలో 19.21 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల ద్వారా రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఆక్వా కల్చర్ రైతులకు కూడా మన ప్రభుత్వం యూనిట్‌కు రూ.3.50 రాయితీ ఇచ్చి చేయూతనందిస్తున్నాం. ఆక్వా రైతుల నుంచి యూనిట్‌కు రూ.1.50 మాత్రమే వసూలు చేస్తున్నాం.

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6,663 ఫీడర్ల ద్వారా వ్యవసాయ విద్యుత్ సరఫరా చేస్తుండగా, ఇందులో 3,854 ఫీడర్లు మాత్రమే అప్పటికి ఉన్న మౌలిక సదుపాయాలతో 9 గంటల పగటిపూట సరఫరా చేయగల సామర్థ్యం కలిగి ఉన్నాయి. మిగిలిన 2809 ఫీడర్లకు మన ప్రభుత్వం అదనపు సామర్థ్యం కల్పించి పగటిపూట విద్యుత్ సరఫరా చేస్తోంది.

గత మూడేళ్ళలో కల్పించిన మౌలిక సదుపాయాలతో, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 6,770 వ్యవసాయ ఫీడర్లలో 6,650 ఫీడర్లు 9 గంటల పగటిపూట నిరంతర విద్యుత్ సరఫరా చేయగల్గుతున్నాయి. మిగిలిన 130 ఫీడర్లు కూడా రైతులకు రెండు విడతలుగా పగటిపూట 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నాయి. మిగిలిన రైతులకు కూడా పగటిపూటే 9 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు పనులు పురోగతిలో ఉన్నాయి.

డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్సఫర్ స్కీమ్:

రైతులకు ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించిన నగదు బదిలీ కోసం వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం మీటర్లు బిగించనుంది. ఇందుకయ్యే ఖర్చు మొత్తం 5692 కోట్లు ప్రభుత్వమే భరిస్తుంది.

రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్డీఎస్ఎస్) :

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఈ పథకానికి రూ.13500 కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరిస్తుంది. వ్యవసాయరంగానికి వచ్చే 30 ఏళ్ల పాటు ఉచిత విద్యుత్ అందించాలనే కృతనిశ్చయంతో మా ప్రభుత్వం ఉంది. ఇందుకోసమే 7000 మెగావాట్ల విద్యుత్‌ను "సెకీ" (SECI) ద్వారా కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నాం.

2023-24 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కోసం మొత్తం రూ.5500 కోట్లను ప్రతిపాదిస్తున్నాం.

14. వ్యవసాయానికి ఉపాధి హామీ అనుసంధానం: (MGNREGS)

అధ్యక్షా...

ఉపాధి హామీ పథకం క్రింద గ్రామీణ ప్రజలకు జీవనోపాధి కల్పిస్తూ, వ్యవసాయ రంగానికి దీర్ఘకాలిక ప్రయోజనాలు ఇచ్చే కార్యక్రమాలు చేపడుతున్నాం. అందులో భాగంగా బంజరు భూములను వ్యవసాయ యోగ్యంగా మారుస్తున్నాం, పండ్ల తోటలు, మొక్కల పెంపకం, పొలంగట్లపై మొక్కలు నాటడం, గడ్డి పెంపకం వంటి పనులు చేపడుతున్నాం.

నీటి సంరక్షణ, భూసార పరిరక్షణ పనులు చేపట్టి భూగర్భ జలాల పెంపు, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, చిన్న నీటి చెరువుల పునరుద్ధరణ చేస్తున్నాం. సప్లై ఛానళ్ళు, ఫీల్డ్ ఛానళ్ళు, ఫీడర్ ఛానళ్ళు అభివృద్ధి చేయడం వల్ల తిరిగి చెరువులు వాస్తవ సామర్థ్య నిల్వలకు చేరుకుంటున్నాయి.

సేద్యపు నీటికుంటలు తవ్వి వర్షాకాలంలో వృధాగా పోయే నీటిని నిల్వ చేసుకోవడం, తద్వారా భూగర్భ జలాలను పెంచుకునేలా చేయడం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి నీటి నిల్వ పనులను ప్రోత్సహించడం వంటి పనులు చేపడుతున్నాం. ఇప్పటివరకు రాష్ట్రంలో 13,299 పంటకుంటల తవ్వకం పూర్తి కాగా, ఇంకా 2478 పనులు ప్రగతిలో ఉన్నాయి. ఇంకా ఆర్.బి.కెలకు అనుసంధానంగా 10,216 వ్యవసాయ ఉత్పత్తుల నిల్వల కేంద్రాలు మరియు 3734 పాల శీతలీకరణ కేంద్రాలు ఏర్పాటు పురోగతిలో ఉన్నవి.

ఈ పథకం క్రింద 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.2833 కోట్లు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ పనులకు ఖర్చు చేశాం.

WDC- ప్రధాన్ మంత్రి కృషి సంచాయి యోజన (PMKSY2.0):

ఈ పథకం క్రింద ఉత్పాదక వ్యవస్థ మెరుగుదలలు, జీవనోపాధి సమన్వయ లక్ష్యాలను తయారు చేసి రూ.58.14 కోట్లతో సంబంధిత పనులను పూర్తి చేశాం.

2023-24 సంవత్సరంలో రూ.220 కోట్లతో 0.97 లక్షల హెక్టార్లలో ప్రణాళికతో వాటర్ షెడ్ ప్రాజెక్ట్ పనులను చేపడతాం.

2023-24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం వ్యవసాయ అనుసంధానంతో మొత్తం బడ్జెట్ రూ.5100 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

15. వై.ఎస్.ఆర్.జలకళ :

అధ్యక్షా..

'నవరత్నాలు' కింద ప్రతి ఎకరా సాగు భూమికి నీరందించేందుకు అర్హులైన రైతులకు ఉచితంగా బోరు బావులు వేయించే లక్ష్యంతో గౌరవనీయులైన ముఖ్యమంత్రి సెప్టెంబర్ 28, 2020న "వైఎస్ఆర్ జలకళ" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం కింద ఇప్పటివరకు 17,047 బోరు బావులు తవ్వడం జరిగింది.

2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.64.93 కోట్ల వ్యయంతో 20,000 బోరు బావులను తవ్వడం ద్వారా 30,000 మంది రైతులకు ప్రయోజనం చేకూర్చేలా 1.00 లక్ష ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడింది. మరియు రూ.375 కోట్ల అంచనా వ్యయంతో విజయవంతమైన బోరు బావులకు 25,000 పంపుసెట్లను చిన్న మరియు సన్నకారు రైతులకు అందించాలని ప్రణాళిక రచించడం జరిగింది.

వై.ఎస్.ఆర్.జలకళ అమలుకు బోర్ వెల్స్ డ్రిల్లింగ్ & పంపుసెట్ల ఏర్పాటు కోసం **ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.252 కోట్లను ప్రతిపాదిస్తున్నాం.**

16. నీటి వనరుల శాఖ:

బీడు భూములన్నీ జలసిరితో కళకళలాడి పచ్చదనం సంతరించుకోవాలని ఆనాడు దివంగత వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు తపించారు.. దాన్ని సుసాధ్యం చేయడానికి నేడు జగనన్న నడుం కట్టారు.

గత మూడేళ్ళుగా మన ప్రభుత్వ పాలనలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో అన్ని జలాశయాలు నిండు కుండలను తలపిస్తున్నాయి. ప్రభుత్వం దూరదృష్టితో వ్యవహరించి అత్యధిక ఆయకట్టును సాగులోకి తీసుకొచ్చి, పంటల్లో రికార్డు స్థాయిలో దిగుబడులను సాధించింది.

ముందస్తు ఖరీఫ్ వేడుక.. వినూత్న రీతిలో ప్రప్రథమంగా ఖరీఫ్ పంట కాలాన్ని ముందుకు జరిపి, 15 రోజుల నుంచి ఒక నెల ముందస్తుగా నీటిని గోదావరి, కృష్ణా, పెన్నా, డెల్టా, ఇతర జలాశయాల

క్రింద ఉన్న ఆయకట్టుకు ఇవ్వడం ద్వారా పంటల కోత సమయంలో ప్రకృతి వైపరీత్యాలు నుంచి రక్షించడం జరిగినది.

నీరు పుష్కలంగా ఉండడంతో సమీకృత నీటి యాజమాన్యం ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంత అవసరాలకు 8.53 టి.ఎమ్.సిలు, కోస్తాంధ్ర డెల్టా ప్రాంత అవసరాలకు 567.43 టి.ఎమ్.సిలు, రాయలసీమ ప్రాంత అవసరాలకు 109.23 టి.ఎమ్.సిలు రికార్డు స్థాయిలో వినియోగించడం సాధ్యపడింది. ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల నిర్ణయాలు, సమగ్ర నీటి యాజమాన్య పద్ధతుల ద్వారా ఖరీఫ్, రబీ పంటలకు భారీ నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద 69.24 లక్షల ఎకరాలకు, మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద 3.86 లక్షల ఎకరాలు, చిన్న నీటి పారుదల ప్రాజెక్టులు క్రింద 15.26 లక్షల ఎకరాలకు, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఎత్తిపోతల పథకాల క్రింద 6.49 లక్షల ఎకరాలు, భూగర్భ జలాల ద్వారా 29.40 లక్షల ఎకరాలకు మునుపెన్నడూ లేని విధంగా మొత్తం 124.25 లక్షల ఎకరాలను సాగు చేయడం జరిగింది. మొత్తంగా 685.19 టి.ఎమ్.సిల నీరు రికార్డు స్థాయిలో ఇవ్వడం సాధ్యపడింది.

నెల్లూరు జిల్లాలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సంగం, నెల్లూరు బ్యారేజీలు విజయవంతంగా పూర్తి చేసి, సెప్టెంబర్ 2022న గౌ.శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేసి పెన్నా డెల్టా వ్యవస్థ క్రింద 3,85,000 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడింది.

ఆంధ్ర రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను ప్రణాళికా బద్ధంగా చేయడం ద్వారా గోదావరి జలాలను మళ్లించడానికి అవసరమైన అప్రోచ్ ఛానల్, స్పిల్‌వే, స్పిల్ ఛానల్ మరియు పైలట్ ఛానల్ పనులను చేయడం ద్వారా వరద నీటిని చరిత్రలో మొదటిసారిగా స్పిల్‌వే ద్వారా ఎటువంటి అవాంతరాలు లేకుండా మళ్లించడం జరిగినది. ఎగువ దిగువ కాఫర్ డ్యామ్‌లను, గ్యాప్ 3 కాంక్రీట్ డ్యామ్‌ను పూర్తి చేయడం జరిగింది.

గత ప్రభుత్వ తప్పిదాల వలన నదీ గర్భంలో ఏర్పడిన గోతులను పూడ్చుటకు ఈ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్ళడానికి అవసరమైన అనుమతులు పొంది పనులు కూడా ప్రారంభించడం జరిగింది.

2023–24 సంవత్సరంలో నీటి వనరుల శాఖకు బడ్జెట్ రూ.11,908.10 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయ మరియు అనుబంధ శాఖల బడ్జెట్ 2023-24 సంవత్సరానికి గాను మొత్తం రూ.41436.29 కోట్లను ప్రతిపాదిస్తున్నాను.

రైతు మట్టిని ఒక సంపదగానే చూస్తాడు.. అందులోనే తన జీవితాన్ని చూసుకుంటాడు. అలాంటి మట్టి మనిషికి ఎంత సాయం చేసినా... తక్కువేనని మా ముఖ్యమంత్రి అంటుంటారు.

ఆ స్ఫూర్తితోనే మేము రైతులకు ఎప్పుడూ అండగా నిలవడానికి కృషి చేస్తున్నాం.

నా ప్రసంగాన్ని ముగించే ముందు, రైతు కుటుంబం నుంచి వచ్చిన నాకు వ్యవసాయ శాఖ మంత్రిగా చోటు కల్పించి తొలిసారి వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశాన్నిచ్చిన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

రైతు అంటే మమకారం.. వ్యవసాయం అంటే ఎనలేని ప్రేమ అని చెప్పడమే కాక, ఆచరించి చూపిస్తున్న రైతు పక్షపాతి మా ముఖ్యమంత్రి గారికి రైతులందరి దీవెనలు ఉండాలని కోరుకుంటూ...

2023-24 బడ్జెట్‌ను సభ ఆమోదం కోసం సమర్పించడమైంది.

(హర్షధ్వానాలు)

MR. SPEAKER: Now, the House is adjourned to meet again at 9.00 a.m. on Friday.

(The House then adjourned at 01.13 p.m. to meet again at 9.00 a.m. on Friday, the 17th March, 2023)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati."